21-11Pg1exHMNWJQEB.qxd:21-11Pg1exHMNWJQEB.qxd 1/1/02 7:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 293 పేజీలు: 14 వెల: 6.50

**కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు** 5లో

**ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోం'**




బుధవారం ముంబయిలో ఓటు వేసిన మహారాష్ట్ర సిఎం షిండె, డిప్యూటీ సిఎం ఫడ్నవిస్ కుటుంబ సభ్యులు

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయె హవా

## పోటాపోటీగా నడిచినా బిజెపి కూటమికే అధికారమంటున్న ఎగ్జిట్ పోల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. అత్యధికంగా మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికే అధికస్థానాలు వస్తున్నాయి. జార్ఖండ్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ ఈసారి ఎన్డీయేకే ప్రజలు మొగ్గుచూపించినట్లు ముందస్తు అంచనాలు తేటతెల్లంచేస్తున్నాయి. బిజెపి షిండేశివసేన అజిత్‌ఎన్సీపీ మహాయుతి కూటమి 150 నుంచి 195వరకూ అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటుందని, ఏకైక అతిపెద్ద పార్టీగా వస్తుందని అంచనావేసాయి. అయితే కేవలం ఒకే ఒక్క సంస్థ పిమార్క్ మాత్రం మహాయుతి స్వల్ప మెజార్టీతోనే ఉంటుందని, మొత్తం 147 స్థానాలకు మించి ఉండకపోవచ్చని అంచనావేసింది. అదే సమయంలో విపక్ష కూటమి ఎంవిఎ కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ, థాకరే శివసేనల కూటమి కూడా గట్టిపోటీ ఇస్తోందని, గరిష్టంగా 130వరకూ స్థానాలు గెలుచుకోవచ్చని సర్వేలు తెలుపుతున్నాయి. అయితే ఈ పిమార్క్ మాత్రం ఎంవిఎకు 126 నుంచి 146 స్థానాల వరకూ లభించే అవకాశం ఉందని ప్రకటించింది. మహారాష్ట్రలోమెజార్టీ మార్కు 145 మాత్రమే. ఇక గిరిజన రాష్ట్రం జార్ఖండ్‌లో ఈసారి హేమంత్ సోరెన్ విజయానికి ఎదురీదుతున్నారు. మొత్తం 81 స్థానాల్లో బిజెపి 68 స్థానాలకు పోటీచేస్తే అజ్‌సూ మిత్రపార్టీ 10స్థానాలు, జెడియు రెండు, ఎల్జేపి ఒక స్థానానికి పోటీచేసాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే 42నుంచి 47స్థానాలు గెలుస్తుందని అంచనావేస్తే మహాఘట్‌బంధన్ 25నుంచి 30 స్థానాలు గెలుచుకుంటుందని మ్యాట్రిజ్‌సంస్థ అంచనావేసింది.

జార్ఖండ్‌ముక్తిమోర్చా 41స్థానాలు, కాంగ్రెస్ 30 స్థానాలు, ఆర్జేడి ఆరుస్థానాల్లోను, సిపిఐఎంఎల్ నాలుగు సీట్లలోను పోటీచేసాయి. బిజెపి ఆధ్వర్యం లోని ఎన్డీయే, జెఎంఎం ఆధ్వర్యంలోని ఎంవిఎ కూటమిమధ్యనే గట్టిపోటీ నడుస్తోంది. నాలుగైదు సంస్థలు వెల్లడించిన ఈ ఎగ్జిట్‌పోల్స్‌లో ఎవరికివారి సర్వేలు కొన్ని ఎన్డీయే, మరి >>2

# అన్ని వాగ్దానాలు అమలు చేస్తున్నా

- మొన్న ఎన్నికలు ప్రజాతీర్పు కాదు.. అవినీతి, అక్రమాలపై తిరుగుబాటు
- ఒక్కో ఇటుక పేరుస్తూ ముందుకు వెళ్తున్నా..
- ఎన్ని వేధింపులకు గురి చేసినా రాష్ట్రం కోసం నిలబడ్డా..
- వైఎస్సార్సీ హయాంలో రాష్ట్రం నిర్వీర్యం: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేస్తామని, గతంలో ఎన్నడూ లేనివిధంగా 2024 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని సిఎం చంద్రబాబు అన్నారు. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై ఎంత తవ్వితే అంత భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. శాసనసభలో సిఎం మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు నన్ను ఆదరించారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రజల కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ నిత్య విద్యార్థిలా నేర్చుకున్నాను. ఎన్నో కష్టాలు చూశా. అవమానాలు ఎదుర్కొన్నా. 24 క్లైమోర్‌మైన్స్‌తో దాడిచేస్తే వేంకటేశ్వరస్వామి పునర్జన్మ ప్రసాదించి ప్రాణభిక్ష పెట్టారు. ఈ సభలోనే నా కుటుంబసభ్యులను అవనమానపరిచేలా మాట్లాడారు. ఆ సమయంలో తీవ్ర ఆవేదన కలిగింది. వేధింపులకు గురిచేసి చివరికి జైలుకు పంపించారు. నేను ఏ తప్పూ చేయలేదు. చేయను. అనుక్షణ ప్రజల కోసమే పనిచేస్తూ . అలాంటి ఇబ్బందులు పెట్టినప్పుడు ఇంకా మనోధైర్యంతో ముందుకెళ్లాను చాలా అరుదైన సంఘటనలు నా జీవితంలో చూశాను. 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు ప్రపంచదేశాల్లోనని తెలుగువారు రోడ్డు పైకి వచ్చి పోరాడారు. ప్రజలు ఇచ్చిన స్థానాన్ని ఎవరు చెరపాలన్నా చెరగదు. నాలుగోసారి సిఎంగా బాధ్యతలు చేపట్టాను. ఇది అరుదైన అనుభవం.

నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారు. అధికారం, సిఎం కుర్చీ, కేంద్ర రాజకీయాలు కూడా కొత్త కాదు. ప్రాంతీయ పార్టీగా టిడిపి కేంద్రంలో ఎన్నోసార్లు కీలకపాత్ర పోషించింది. విధ్వంసమైన వ్యవస్థలు, గాడితప్పిన యంత్రాంగం గత ప్రభుత్వ అప్పులు, తప్పులు ఈ ప్రభుత్వానికి సవాలుగా మారాయి. ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలమనే నమ్మకముందా? అని కొందరు అడిగారు. నేను పారిపోను. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పనిచేశా ఇప్పుడు కూడా అలాంటి సవాల్‌ను స్వీకరించి మళ్లీ ప్రజలను నిలబెడతాననిచెప్పాను. 21 మంది ఎంపీలతో ఢిల్లీలో మన పరపతి పెరిగింది. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నాం. రాత్రికే రాత్రే ఏదీ సాధ్యం కాదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రజలకు తెలియజేయాలి. అంకిత భావంతో పనిచేస్తూ రాజీ లేకుండా ముందుకెళ్తాం. వైకాపా ప్రభుత్వం శాంతిభద్రతలను గాలి కొదిలేసిందని సిఎం చంద్రబాబు విమర్శిం >>2

# విశాఖ డెయిరీ కుంభకోణంపై అసెంబ్లీలో రభస

## కార్పొరేట్ చట్టానికి మార్చడం వల్ల అవినీతి పెరిగిందని సభ్యుల విమర్శలు

## వేలకోట్లు దోచుకుంటున్నారని ఆరోపణలు



**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ డెయిరీ సహకార రంగం నుంచి కార్పొరేట్ రంగంగా మారడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'కార్పొరేట్ చట్టానికి మార్చడం వల్ల అవినీతికి దారితీసింది' అని పల్లా శ్రీనివాస రావు అన్నారు. 2,000 కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న డెయిరీ నష్టాల బారిన పడటానికి అవకతవకలే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. 'రెండున్నర లక్షల పాడి రైతుల జీవితాలను అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు' అని వ్యాఖ్యానించారు.

చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఒకే కుటుంబానికి చెందినవారేనని, వారే ట్రస్టు ఏర్పాటు చేసి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని పల్లా పేర్కొన్నారు. "తక్కువ ధరకు పాలను కొనుగోలుచేసి, మార్కెటింగ్‌చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. సహకార రంగం పేరుతో ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు పొందిన వారు, 2006లో కంపెనీ చట్టం కింద మార్పు చేసుకొని ఆస్తులను కాజేశారు" అని ఆరోపించారు.

'రైతుల సంక్షేమం కోసం వినియోగించాల్సిన నిధులను ఎన్నికల ఖర్చులకు డైవర్ట్ చేశారు. రూ. 300 చొప్పున పాడి రైతుల నుంచి వసూలు చేసి, చెన్నై, బెంగుళూరులలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు' అని వివరించారు. టిడిపి ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ డెయిరీ యాజమాన్యంపై కఠిన వ్యాఖ్యలు చేశారు. "డెయిరీని సహకార రంగం నుంచి కార్పొరేట్ చట్టంలోకి మార్చి వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను కాజేసి, నాలుగు రాష్ట్రాల్లో అక్రమ ఆస్తులు ఏర్పరుచుకున్నారు" అని పేర్కొన్నారు.

"విషయం ఎక్కడికి వెళ్లినా, పాల సేకరణ, మార్కెటింగ్, డైరక్టర్ల నియామకాల వరకు అన్నీ ఒకే కుటుంబం ఆధీనంలో ఉండి, పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని' ఆరోపించారు. "రైతుల సంక్షేమం కోసం కేటాయించిన భూములు, నిధులు అన్నీ అక్రమ మార్గాల్లో ఉపయోగించారు. విపరీతంగా బినామీ వ్యవస్థతో డెయిరీ ఆస్తులను మటుమాయం చేశారు' అని ఆరోపించారు.

"జగన్ మోహన్ రెడ్డి ఇసుక కుంభకోణం కన్నా విశాఖ డెయిరీ కుంభకోణం పెద్దదిగా' ఉందని అన్నారు. 'రైతుల నుంచి దోచుకున్న రూ. 400 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

**మంత్రి అచ్చెన్నాయుడు ప్రతిపాదనలు:**

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, '2004లో కో ఆపరేటివ్ ట్రిబ్యునల్ కంపెనీకి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం హైకోర్టులో >>2

# పర్యాటక పాలసీకి కేబినెట్ ఆమోదం

**విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని ప్రతిపాదించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల కి కుదిస్తూ చట్ట సవరణ చేశారు. 2024-25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్‌గా మారుస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం లభించింది.ఏపీ టవర్స్ లిమిటెడ్‌కు చెందిన మూలధనం, >>2

# గుంటూరు మేయర్‌పై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగర మొదటి పౌరుడు మాట్లాడేది అలాగేనా, బాధ్యత ఉండాలికదా? అని నిలదీసింది. అసభ్య పదజాలంతో కుటుంబసభ్యులు, తల్లులపై దాడి చేస్తారా? అని ప్రశ్నించింది. అసభ్య భాషను ఉపయోగిస్తే ఏ పార్టీ వారినైనా శిక్షించాల్సిందేనని స్పష్టం చేసింది. సేవ చేసి ప్రజలకు దగ్గరవ్వాలికాని, అసభ్యకర భాషతో కాదని హైకోర్టు హితవుపలికింది. బాధ్యతగా మెలిగేలా ఉండమని చెప్పాలని ఆయన తరఫు న్యాయవాదికి సూచించింది. మనోహర్ నాయుడికి నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. కాగా పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను అవమానించేలా మాట్లాడటంపై అరండల్‌పేట పోలీసు స్టేషన్‌లో మనోహర్ నాయుడిపై కేసు నమోదైంది.



# అప్పులపై చంద్రబాబు దుష్ప్రచారం

## రెండేళ్లు కొవిడ్ ఉన్నా ఆర్థిక వృద్ధి రేటు పెంచాం

## మా హయాంలో అప్పుల భారం తగ్గించాం

## టిడిపి హయాంలోనే పరిమితికి మించిన అప్పు

## అబద్ధాలు చెప్పడం ధర్మమా బాబూ!: మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పులపై సిఎం చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.తన తల్లి,చెల్లి అంశాలను తరచు ప్రస్తావిస్తూ తమ కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.తల్లిదండ్రులకు బతికి ఉండగా ఇంటికి తీసుకుని వెళ్లి,వారి అన్నంపెట్టిన పాపాన పోని చంద్రబాబు,తమ కుటుంబ విషయాలల్లో తలదూరుస్తున్నారన్నారు.బుధవారం ఆయన తాడేపల్లిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసెంబ్లీలోని వివిధ అంశాలపై ఆరోపణలు చేసారు.ముఖ్యంగా ఆర్థిక ప్రణాళికలలో తమపై చేసిన విమర్శలకు ఘాటుగా జవాబును ఇచ్చారు. బడ్జెట్ పేజీ నెం.14. 16 రెండు పేజీలు చూస్తే.. రాష్ట్ర అప్పులు 2018-19 నాటికి రూ.2.57 లక్షల కోట్లు అని చూపారు. దానికి గవర్నమెంట్ గ్యారెంటీ రూ.55 వేల కోట్లు కూడా కలిపితే అప్పటికి రాష్ట్ర అప్పు మొత్తం రూ.3.13 లక్షల కోట్లు. అలాగే 2024లో వైయస్సార్సీ దిగిపోయే నాటికి ఉన్న అప్పులను అదే పేజీలో చూపారు. అప్పులు రూ.4.91 లక్షల కోట్లకు ఎగబాయాయని, గవర్నమెంట్ గ్యారెంటీ అప్పులు మరో రూ.1.54 లక్షల కోట్లు, రెండూ కలిపితే మొత్తం అప్పు 6.46 లక్షల కోట్లు అని తేల్చారు.

అది బడ్జెట్‌లోనే కాకుండా, 2023-24లో కాగ్ రిపోర్ట్ (పేజీ నెం.18. 20)లో చూపారు. అందుకే మరోసారి చంద్రబాబును అడుగుతున్నాను. అయ్యా, అబద్ధాల చెప్పడం ధర్మమేనా? రూ.10 లక్షల కోట్లు, రూ.12 లక్షల కోట్లు.. చివరకు ఎన్నికల నాటికి రూ.14 లక్షల కోట్లు అని చెప్పడం ధర్మమేనా? చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా అదే దుష్ప్రచారం చేస్తూ. ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ (వ్యవస్థీకృత నేరం) చేశారు.అది తప్పైతే అసెంబ్లీలో ఎందుకు పెట్టారు? చంద్రబాబు తన గుండెల మీద చేయి వేసుకుని, ప్రజలకు చెప్పాలి. అధికారంలోకి వచ్చి 6 నెలలైంది. అధికార యంత్రాంగమంతా ఆయన చేతుల్లోనే ఉంది. తన చేతుల్లో ఉన్న అధికారులతోనే బడ్జెట్ తయారు చేయించి, సభలో ప్రవేశపెట్టారు. అందులోని అధికారిక లెక్కలను కాగ్ కూడా ధృవీకరించింది. ఆ తర్వాతకూడా నీ హయాంలో, నీ అధికారుల చేత నీవు ప్రవేశపెట్టిన నీ బడ్జెట్, >>2

# ఉద్యోగ భద్రత కల్పించండి

## ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్ల వేడుకోలు



బుధవారం ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. విజయవాడ ధర్నా చౌక్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు నిర్వహించిన కార్యక్రమంలో ఏపిటిడబ్ల్యుఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ నేత జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనను ఈ ధర్నా చౌక్ నుండి పలుమార్లు వ్యక్తం చేశామని తమకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్ >>2



మన్యంలో కురుస్తున్న పొగమంచుతో దారి కనిపించని పరిస్థితి

# వణికిస్తున్న చలి

## మన్యంలో మరింత తగ్గిన ఉష్ణోగ్రత

## జి.మాడుగుల: $9.4^{0}$, అరకు వ్యాలీ: $8.8^{0}$

**పాడేరు,నవంబరు 20, ప్రభాతవార్త:** అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువై మన్యంలో ఉన్న ప్రజలను చలి పులి గజగజలాడిస్తు ఉంది.మన్యంలో సాయంత్రం నాలుగు గంటల నుంచే చలి గాలులు వీస్తూ ప్రజలను చలి వణికిస్తోంది.దీంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు బయటకు రావడానికి ఇష్టపడటం లేదు.పనులు ఉంటే స్వెట్టర్లు,జర్కిన్‌లు,మంకీ టోపీలు, శాలువాలు కప్పుకొని బయటకు వచ్చి వారి పనులు ముగించుకుని వెళుతున్నారు.గత వారం రోజులుగా మన్యంలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది.ఐతే మన్యంలో పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలికి అలాగే కురుస్తున్న మంచు దృశ్యాలకు ఎంజాయ్ చేస్తున్నారు.ప్రతీ రోజూ ఉదయం మంచు ఎనిమిది గంటలు వరకూ కురుస్తూ ఉంది.దీంతో బస్సులు, లారీలు, వ్యాన్లు,ద్విచక్ర వాహనాలు,ప్రైవేటు జీప్‌లు నడుపుతున్న వాహన చోదకులు ఏల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు.

అల్లూరి జిల్లా ఏజెన్సీలో బుధవారం నమోదు అయిన ఈ ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు మండలం మినుములూరులో 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా,అనంతగిరి 11.0 ఉష్ణోగ్రత నమోదు కాగా,అరకు వ్యాలీ 8.8 ఉష్ణోగ్రత నమోదు కాగా,చింతపల్లి 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా డ్బ్రిగూడ 9.2 ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగుల 9.4 ఉష్ణోగ్రత నమోదు కాగా జి కె వీధి 10.6 ఉష్ణోగ్రత నమోదు కాగా హుకుంపేట 11.8 ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరు14.5 ఉష్ణోగ్రత నమోదు కాగా ముంచంగిపుట్టు 10.8ఉష్ణోగ్రత నమోదు కాగా పాడేరు 12.8 ఉష్ణోగ్రత నమోదు కాగా పెదబయలు 11.8ఉష్ణోగ్రత నమోదు అయింది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత క్రమేపీ తగ్గుతూ జీరో డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



# ప్రశ్నోత్తరాల్లో గందరగోళం.. అధికారులపై స్పీకర్ ఆగ్రహం

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో నిర్వహిస్తున్న ప్రశ్నోతరాల్లో గందరగోళం చోటు చేసుకుంది. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమంటూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని హితవుపలికారు. గోదావరి పుష్కరాల పనులపై జలవన >>2



బుధవారం గయానాలోని జార్జిటౌన్లో ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయే హవా

>> కొన్ని ఎంపికు విజయం వరిస్తుందని చెపుతూ వచ్చాయి. ఇక మహారాష్ట్రలోని 288 స్థానాల్లో మహాయుతిలోని బిజెపి 113, శివసేన 52, ఎన్సీపీ 17 స్థానాలు వస్తాయని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. అదే ఎంవిఏ కూటమిలో కాంగ్రెస్‌కు 35, శరద్‌పవార్ ఎన్సీపీకి 30, ఉద్ధవ్‌థాక్రేకు 28 సీట్లు వస్తాయని వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్ మహాయుతిలోని బిజెపికి 90 ప్లస్,షిండే సేనకు 48 ప్లస్, ఎన్సీపీ అజితకు 22 ప్లస్ వస్తాయి. ఎంవిఏకు కాంగ్రెస్ 63 ప్లస్, థాకరే శివసేన 35ప్లస్, శరద్‌పవార్‌ఎన్సీపీకి 40 ప్లస్ ఉంటాయని అంచనా. జార్ఖండ్‌లో అయితే ఎన్డీయే కూటమిలోని బిజెపికి 40 ప్లస్, ఎజెసూకు ఐదు ప్లస్, జెడియుకు ఒకటి,ఎల్జేపీ బోణీలేదని చాణక్య స్ట్రాటజీస్ ప్రకటించింది. అదే జెఎంఎం కూటమికి సొరెన్ కూటమికి 26ప్లస్, కాంగ్రెస్‌కు 10 ప్లస్, ఆర్జేడీ 3 ప్లస్ వస్తాయని అంచనా.

| మహారాష్ట్ర | | | |
|---|---|---|---|
| సర్వేసంస్థపేరు | ఎన్డీఏ | ఎంవిఏ | ఇతరులు |
| చాణక్య స్ట్రాటజీస్ | 152-160 | 130-138 | 6-8 |
| లోక్‌షాహీ మరాఠీ రుద్ర | 128-142 | 125-140 | 18-23 |
| మ్యాట్రిజ్ | 150-170 | 110-130 | 8-10 |
| పిమార్క్ | 137-157 | 126-146 | 2-8 |
| జార్ఖండ్ | | | |
| సర్వేసంస్థపేరు | ఎన్డీయే | అలయన్స్ | ఇతరులు |
| యాక్సిస్ మై ఇండియా | 25 | 53 | 3 |
| మ్యాట్రిజ్ | 42-47 | 25-30 | 1-4 |
| పీపుల్స్ పల్స్ | 44-53 | 25-37 | 5-9 |
| టైమ్స్ నౌ జెవిసి | 40-44 | 30-40 | 1-1 |

# కేబినెట్ ఆమోదం

>> ఆస్తులు , అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో 85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం.
నేరాలను నియంత్రించేందుకు పీడీ యాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
లోకాయుక్త నియామకంలో ప్రతిపక్ష నేత లేనప్పుడు ఏం చేయాలనేదానిపై చర్చ.
పార్లమెంట్‌లో అనుసరించిన విధానం ఇక్కడ కూడా కొనసాగించాలని నిర్ణయం.
దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్టసవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్‌లో వచ్చిన ప్రతిపాదనలకు నిర్ణయం.
ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ప్రత్యామ్నాయ విభాగం ఏర్పాటుకు నిర్ణయం.
స్వయంగా ఈగల్ పేరును సూచించిన సీఎం చంద్రబాబు.

# అన్ని వాగ్దానాలు అమలు చేస్తున్నా

>> వారు. శాసనసభ సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాజకీయ నాయకులను నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్ ఊరుకునేది లేదు. కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ర్యాలీ చేపడతాం. పిల్లలకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా భూకబ్జాలు చేస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబునాయుడు చెప్పారు. అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారు..

**సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం..**

కూటమి పాలన ప్రారంభమై 162 రోజులు అయింది. గాడి తప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాం. అప్పులు లేవని బయట ఇష్టానుసారంగా ప్రచారం చేశారు...స్కీమ్‌లతో రూ.10 లక్షల కోట్ల అప్పులున్నాయని చూపించాం. సంతృప్తి, సంతోషం, భద్రత కల్పించే విధానాలు తీసుకొచ్చాం. 2014లో రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాలన ప్రారంభించినా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఎస్సీ, ఎస్టీలకు 27 సంక్షేమ పథకాలు, ముస్లింలకు 10 పథకాలతో పాటు బీసీలకు ఆదరణ వంటి పథకాలతో ముందుకెళ్లాం. 127 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం. ఎన్టీఆర్ జేబీ కిట్, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో పాటు, మహాప్రస్థానం అంబులెన్సులను ప్రవేశపెట్టాం. గెలిచిన వెంటనే పింఛను రూ.4 వేలకు పెంచాం. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, అనారోగ్యంతో బాధపడేవారికి రూ.10 వేలు, రూ.15 వేలు అందిస్తున్నాం. సంపన్న రాష్ట్రాలు కూడా ఇంతలా పెన్షన్లు ఇవ్వడం లేదు. పేదల కోసం ఇప్పటికే 198 చోట్ల అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. పేదలకు, ఆకలేసేవారికి కడుపు నిండా తిండిపెట్టడం మన బాధ్యత. ఇప్పటికి 1.18 కోట్ల మంది అన్నక్యాంటీన్లలో భోజనం చేశారని సిఎం అన్నారు.

**ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీళ్లు..**

కేంద్రం ఇచ్చిన నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించింది. రూ.4,500 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి సెంట్రల్లీ స్పాన్సర్ పథకాలకు నిధులు తెచ్చాం. జల్ జీవన్ మిషన్ పథకం కింద కుళాయి ద్వారా మంచినీళ్లు అందిస్తాం. పంచాయతీలకు రూ.990 కోట్లు విడుదల చేశాం. నరేగాలో ఎక్కడ పని చేశారో గత ఐదేళ్ల చూస్తే.. ఏదేదో చేయలేదు..మంచి పథకాన్ని భ్రష్టు పట్టించారు. నరేగా నిధుల ఉపయోగించుకుని గతంలో 25 వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజున గ్రామ సభలు పెట్టి రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు ఆమోదం తెలిపాం. రాష్ట్రంలో ఏ రోడ్డు చూసినా భయంగా ఉంది. రోడ్ల మన నాగరికతకు చిహ్నం. గ్రామాల్లో రైతులు పండించే పంటలు మార్కెట్‌కు తీసుకెళ్లాలన్నా రోడ్లు కావాలి. ఉన్న రోడ్లను చూసి గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు విరక్తి కలిగింది. అందుకే గుంతలు పూడ్చేందుకు రూ.860 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. రూ.75 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి....మరో రూ.30 వేల కోట్ల పనులు కూడా రానున్నాయి. రూ.72 వేల కోట్ల విలువైన రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయి.

**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి దశదిశ..**

విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయింది...గత పాలకుల నిర్వాకంతో బ్రాండ్ పోయింది....సమస్యలు కూడా వచ్చి పడ్డాయి. ఆర్థిక వ్యవస్థ, అధికార యంత్రాంగం నిర్వీర్యం అయ్యాయి. కానీ ధృఢ సంకల్పంతో రాజీపడకుండా ముందుకెళ్తూ రాష్ట్రానికి దశదిశ చూపించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం రోజున రాష్ట్రంలో పెద్దఎత్తున నివాళులర్పిస్తాం. ఎంతోమంది అన్నార్థుల ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి పెట్టాం. సోషల్ మీడియా సైకోలను, గంజాయి ముఠాను అరికట్టడంలో రాజీపడం. ఏ ఆడబిడ్డను అవమానపరిచినా వారికి అదే చివరి రోజు అని సిఎం చంద్రబాబు హెచ్చరించారు.

## 23న బంగాళాఖాతంలో అల్పపీడనం

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో గురువారం నాటికి ఏర్పడనున్న ఉపరితల ఆవర్తనం 23 నాటికి అల్పపీడనంగా బలపడనుంది. అది క్రమంగా వాయుగుండంగా బలపడొచ్చని భారత వాతా వరణ విభాగం అంచనావేస్తోంద. ఇది తమిళనాడు, శ్రీలంకం తీరాలవైపుకదిలే అవకాశ ముంది. దీని ప్రభావంతో ఈ నెల 26 తర్వాత దక్షిణ కోస్తా రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. 27,28 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలకు కురుస్తాయని అంచనావేస్తున్నారు.

## లేని వాలంటీర్లకు వేతనాలు ఎలా?: మంత్రి డోలా

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లకు వ్యవస్థ మనుగడలో లేదని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. వాలంటీర్లను వైకాపా ప్రభుత్వం రెన్యువల్ చేయలేదు. గత ప్రభుత్వ చర్యల వల్లే ఆ వ్యవస్థ మనుగడలో లేకుండా పోయింది. వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయడా నికి మేం ప్రయత్నించాం కానీ లేని ఉద్యోగులకు వేతనాలు ఎలా చెల్లించాలి? వాళ్లు విధుల్లో ఉంటే కొనసాగించే వాళ్లం. 2023 ఆగస్టు నుంచి వాలంటీర్ల వ్యస్థ ఉనికిలో లేదు. వారికి సంబంధించి గత ప్రభుత్వం జీవోలు ఇవ్వలేదు. ఎన్నికల ముందు వారితో రాజీనామా చేయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు. 2023 ఆగస్టు వరకే కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో ఉంది.



బుధవారం ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు భూమి పూజ నిర్వహించిన దృశ్యం

# తిరుపతి భూదేవికాంప్లెక్స్‌లో 'సిబిఐ సిట్' కార్యాలయం

**తిరుమల,నవంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తుకు నియామకమైన సిబిఐ 'సిట్'బృందం రేపు తిరుమలకు వస్తున్నట్లు సమాచారం. ఈ బృందం తాత్కాలిక కార్యాల యాన్ని, అవసరమైన సిబ్బందిని, పరికరాలను పూర్తిస్థాయిలో టిటిడి సమకూరుస్తోంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో నియామకమైన ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖ పట్నంలోని సిబిఐనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖనుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యే నకుమార్ ఉన్న విషయం తెలిసిందే. ఇంకా 30మంది వరకు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది వీరికిసహాయకులుగా నియా మకంకాను న్నారు. ఈబృందం తిరుమలకు చేరు కోనున్నా రనేది సమాచారం. వారం, పది రోజుల పాటు ఈ బృందంలోని ప్రత్యేక అధికారులు తిరుమల, తిరుపతిలోనే ఉండి విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూలతయారీ, విక్రయాల వరకు చేపట్టను న్నారు. పవిత్రమైన లడ్డూలను అపవిత్రం చేశారని, కల్తీనెయ్యిలో జంతువులకొవ్వు, పంది కొవ్వు, ఇతరత్రా ఆహారపదార్థాల నూనెలతో కలిపారనేది ప్రధాన ఆరోపణ. తదనంతరం టిటిడిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన టిటిడి ఇఒ శ్యామలరావు ఈ ఘటనపై సమగ్ర విచారణ, కల్తీనెయ్యి తని ఖీలుచేయించారు. గుజరాత్‌లోని ల్యాబ్‌లో జరిపిన పరిశీలనలో కల్తీనెయ్యి వాడారనేది నిర్ధారణకు వచ్చారు. ఈ నివేదికల ఆధారంగా చర్యలకు రంగంసిద్ధంచేశారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో సిబిఐ నేతృత్వంలోని టీమ్ దర్యాప్తుకు స్దిదమైంది.

## అసెంబ్లీలో రభస

>> కేసు నడుస్తోంది' అని వివరించారు. 'పాల ధర తగ్గించడం, దాణా ధర పెంపు వంటి చర్యలు రైతులకు అన్యాయం చేస్తాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలి' అని అన్నారు. సభా కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన అచ్చెన్నా యుడు, అందరి సమ్మతితో స్పీకర్ ఆమోదం తెలిపారు. "విశాఖ డెయిరీ అవకతవకలపై హౌస్ కమిటీ విచారణ చేపట్టాలి' అని చెప్పారు. ఈ వివాదంపై సిఐడి జ్యూడీషియల్ విచారణలు జరుగుతాయా? లేదా హౌస్ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సి ఉంది. ఈ అంశంపై స్పీకరు అయ్యన్నపాత్రుడు తీవ్రంగానే స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలన్నారు.

## భద్రత కల్పించండి

>> సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షి యల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్‌నేతలు ఎన్ పరమేష్, ఎం విజయ్ కుమార్ నాయక్, జి బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహాదారులు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## స్పీకర్ ఆగ్రహం

>> రుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు శాసనసభలో ప్రశ్న ఎదురైంది.
ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న వచ్చింది. ఒకే మంత్రికి ఉభయ సభల్లో ప్రశ్న ఎలా వేస్తారని అధికారులను స్పీకర్ ప్రశ్నించారు. దీనిపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

# కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తాం

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రక్షిత మంచి నీరు ప్రతిఒక్కరి హక్కు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. జల జీవన్ మిషన్‌పై శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. ప్రతి ఇంటికి తాగు నీరందిస్తామని భరోసా ఇచ్చారు. జలజీవన్ మిషన్ అమలులో ఏపీ దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దు తామని వెల్లడించారు. కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తామని కిడ్నీ సమస్యలు తగ్గిస్తామని చెప్పారు. చాలా ఆర్వో ప్లాంట్లు పాడైపోయాయని సభ్యులు సభ దృష్టికి తీసుకు రాగా వాటిని పునరుద్దరిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.
ఫిల్టర్ బెడ్స్ నిర్దేశిత సమయంలో మార్చడం, ఇతర ప్రమాణాలను పాటించడంలో ఎక్కడా రాజీపడవద్దు. గత పాలకులు నిర్లక్ష్య పూరిత వ్యవహారాల మూలంగానే డయేరియా లాంటివి ప్రబలాయి. గ్రామీణ నీటి సరఫరా విభాగంవారు ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల వ్యవధిలో నిర్వహణ పనులు చేపట్టాలి. ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు సరఫరా అనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు నిర్మాణా త్మకంగా పనులు చేపడుతున్నాము. గత ప్రభుత్వంలో జగన్ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల పత్రాలపై బొమ్మలు పెట్టుకున్నారని పవన్ విమర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయమని తెలిపారు. సామాజిక మాధ్యమాల విషయంలో అసభ్యకరమైన పోస్టుల విషయంలోనూ కఠినంగా వ్యవహరించా రని అన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్
సీపీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలపైనా అసభ్యకరమైన పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులమని చెప్పుకునే గూండాలకు గట్టి హెచ్చరిక చేసిన సీఎం, హోం మంత్రికి పవన్ ధన్యవాదాలు తెలిపారు. ఇసుక, బెల్టు దుకాణాలు ఇతర అంశాలపై సీఎం ఆశయాలను నెరవేర్చేలా మంత్రులంతా పనిచేస్తామని హామీ ఇస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. నిర్దేశిత సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా రక్షితమంచి నీటిని అందించేలా కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. రక్షిత తాగునీటి సరఫరా కోసం గత ప్రభుత్వం కనీసం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదని అన్నారు.

# చంద్రబాబు దుష్ప్రచారం

>> నీ లెక్కలను కాగ్ ధృవీకరించిన తర్వాత, సభలో పెట్టిన తర్వాత కూడా.. ఈ అప్పుల గురించి, మీరు ఖరారు చేసిన వివరాల మీద మీరే ఒప్పుకోకపోతే.. ఇక అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టారు?. చెప్పే అబద్ధాలకు ఒకటే బొంకు. అందుకే బొంకుల బాబు అని చంద్రబాబును ఎందుకు అనకూడదు?మీరు రూ.42 వేల కోట్లు ఎగ్గొట్టి పోయారు స్పిల్ ఓవర్ అక్కౌంట్స్ మీద కూడా అదే దుష్ప్రచారం. అవి ఏటా ఉంటాయి. ప్రతి బడ్జెట్ నుంచి, మరో బడ్జెట్‌కు స్పిల్ ఓవర్ బిల్స్ ఉంటాయి. అలా 2019లో చంద్రబాబు దిగిపోతూ మాకు పెట్టిపోయిన బిల్లులు ఏకంగా రూ.42,183 కోట్లు. బహుశా ఏ ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో గిఫ్ట్‌లు ఇవ్వదు. అయినా మేము చిరునవ్వుతో చెల్లించాం.బాబు హయాంలో పరిమితికి మించి అప్పు 2014-19 మధ్య ఎఫ్ఆర్‌బిఎం పరిమితికి మించి రూ.28,457 కోట్లు ఎక్కువ అప్పు చేశారు. అది కాగ్ నివేదికలోనే ఉంది. కేంద్ర ఆర్థిక శాఖ నివేదికలో కూడా ఉంది. ఆ మేరకు మా ప్రభుత్వ హయాంలో అప్పులపై కోత పడింది. ఆ విధంగా చూస్తే.. మా హయాంలో చేసిన ఎక్కువ అప్పు కేవలం రూ.1647 కోట్లు మాత్రమే. మరి ఎవరు ఆర్థిక విధ్వంసకారుడు. ఎవరు క్రమశిక్షణతో నడిచారు అన్నది ఈ డేటా చూస్తే అర్థమవుతుంది.

**సూపర్‌సిక్స్ అమలు లేదు:**

సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం లేదు. దాంట్లో చాలా చిన్న అంశం గ్యాస్ సిలిండర్ పంపిణీ. అందులో పెద్దవి ఏమిటంటే.. చిన్నపిల్లలకు నీకు రూ.15 వేలు అని, వాళ్ల అమ్మ కనిపిస్తే నీకు రూ.18 వేలు అని, ఆ ఇంట్లో అత్త కనిపిస్తే నీకు రూ.48 వేలు.. సంతోషమా? ఇంట్లో పిల్లాడు కనిపిస్తే నీకు రూ.36 వేలు అని, రైతు కనబడితే నీకు రూ.20 వేలు అనేవారు. - అవన్నీ పెద్దవి. అందులో మోసం చేశారనుకుంటే.. చిన్నవైనా గ్యాస్ సిలిండర్లు. మహిళలకు ఉచిత బస్సు. సిలిండర్లపై ఒక్కో క్కరు ఒక్కోమాట. - రాష్ట్రంలో యాక్టివ్ సిలిండర్లు 1.55 కోట్లు. ఆయిల్ కంపెనీల డేటా ఇది. ఆ లెక్కన ఒక్కోటి రూ.895. ఏటా మూడు సిలిండర్లు. మొత్తం కలిపితే రూ.4200 కోట్లు. బడ్జెట్‌లో పెట్టింది రూ.895 కోట్లు. అంటే ఒక సిలిండర్ కూడా ఇవ్వరు. - ఒక సిలిండర్ ఇవ్వాలన్నా రూ.1400 కోట్లు కావాలి. కానీ ఆ కేటాయింపు లేదు. అది దారుణ మోసం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.5.04
పుష్యమి మ.3.34
వర్జ్యం : తె.5.13-6.55
దు.ఉ.10.08-10.53, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.7.50-8.30
సా.3.45-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాలలోని వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** మీ ప్రతిభకు గుర్తింపు లభి స్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. స్వల్ప ధన లాభం.

**కన్య :** స్థిరాస్తి విక్రయ యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఋణబాధలు తొలగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మకరం:** ప్రత్యర్థుల పై పట్టు సాధిస్తారు. బంధువుల తాకిడి పెరుగును. ప్రయాణా లలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా సాగుతాయి.

**మీనం :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. జీవిత భాగస్వామి నుండి ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 020675
2nd Prize Rs.7000/- 00539
3rd Prize Rs.3500/-
04929 26533 34111 64642 68881
71978 84117 84520 87357 93727
4th Prize Rs.200/-
1208 1742 1954 3095 4472
4720 5787 7124 8520 9507
5th Prize Rs.100/-
0088 1153 1923 2607 4488
4721 4992 5687 5783 6869
6th Prize Rs.50/-
0003 1447 3156 4665 6837 8285
0190 1539 3212 4935 7236 8349
0328 1664 3465 5170 7242 8396
0400 1752 3626 5405 7404 8693
0434 1919 3721 5562 7461 8809
0542 1990 3941 5643 7549 8916
0590 2051 3957 5712 7561 8992
0644 2133 3971 5761 7562 9029
0717 2182 4189 5868 7572 9076
0980 2283 4253 5880 7577 9151
1180 2486 4259 5960 7616 9232
1192 2617 4298 6012 7687 9387
1253 2746 4330 6373 7863 9665
1269 2820 4354 6374 7865 9742
1329 2852 4441 6408 8104 9973
1339 2876 4521 6787 8107
1382 3134 4636 6814 8201

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 483249
2nd Prize Rs.7000/- 32875
3rd Prize Rs.3500/-
02945 15865 26708 38746 41727
50989 52617 77601 81372 96590
4th Prize Rs.200/-
1249 2187 2548 2852 3782
4264 6315 9438 9820 9967
5th Prize Rs.100/-
0007 2630 4292 4394 4442
4553 4960 5593 7013 7639
6th Prize Rs.50/-
0152 1543 3232 4948 6601 8451
0183 1587 3277 5115 6638 8459
0251 1719 3428 5341 7000 8473
0301 1784 3506 5414 7134 8559
0340 1797 3575 5563 7156 8591
0344 1844 3648 5602 7171 8663
0614 1859 3652 5631 7367 8675
0691 1882 3655 5695 7411 8971
0869 1970 3832 5842 7414 9045
0893 1991 4149 5909 7837 9329
1037 2082 4164 5936 7848 9526
1219 2194 4348 6120 8145 9544
1263 2202 4362 6166 8216 9612
1344 2778 4397 6313 8242 9721
1396 2822 4479 6449 8262 9896
1401 3131 4568 6548 8332
1497 3189 4854 6562 8416

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 973447
2nd Prize Rs.7000/- 30286
3rd Prize Rs.3500/-
01355 20901 30226 34516 38937
42458 64885 91440 91453 94699
4th Prize Rs.200/-
0965 2072 3494 4261 5427
6923 7365 7507 7945 7984
5th Prize Rs.100/-
0339 0869 3050 3162 5300
5453 5949 6392 7045 7675
6th Prize Rs.50/-
0002 1835 2943 5039 6284 8300
0224 1866 2948 5206 6448 8658
0344 1879 2956 5457 6604 8722
0569 1938 3135 5478 6635 8883
0733 2023 3399 5480 6684 8996
0814 2092 3450 5566 6712 9121
0935 2111 3527 5595 6717 9177
0963 2155 3574 5622 6737 9196
1077 2399 3754 5670 6756 9372
1153 2503 3797 5728 7233 9405
1274 2529 3812 5779 7431 9433
1369 2540 4038 5816 7598 9565
1621 2553 4172 5870 7684 9682
1632 2628 4590 5876 7807 9793
1685 2629 4643 6074 7942 9838
1744 2811 4662 6081 7950
1818 2881 5004 6194 8008

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 185683
2nd Prize Rs.7000/- 64170
3rd Prize Rs.3500/-
12268 12738 13347 23553 24207
25805 71301 79668 87180 98320
4th Prize Rs.200/-
0371 3434 5460 5907 6127
6471 6964 8375 9397 9625
5th Prize Rs.100/-
0240 0565 0825 1146 1576
2238 4074 4956 6440 6538
6th Prize Rs.50/-
0183 2107 3216 5228 7003 8667
0297 2135 3335 5432 7107 8714
0742 2311 3500 5667 7234 8716
0836 2336 3546 5888 7332 8719
0915 2341 3586 5901 7501 8963
0919 2383 3701 5995 7641 8964
0970 2417 3931 6027 7717 9003
1157 2514 3959 6121 7734 9009
1182 2543 3968 6262 7764 9069
1353 2659 4408 6717 7947 9072
1360 2709 4577 6752 8142 9233
1418 2788 4584 6762 8227 9287
1474 2826 4627 6805 8364 9341
1509 2910 4696 6839 8405 9374
1522 2959 4907 6909 8528 9726
1647 2993 5052 6935 8586
1735 3065 5113 6971 8613

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 651066
2nd Prize Rs.7000/- 43250
3rd Prize Rs.3500/-
07678 08603 09694 35625 40349
41522 49409 67225 77896 82950
4th Prize Rs.200/-
0022 1590 2763 4458 5477
6236 6304 6308 7521 9633
5th Prize Rs.100/-
1462 1747 2310 3082 3196
4724 5179 5196 5832 8532
6th Prize Rs.50/-
0215 2035 3944 5409 6496 9019
0222 2347 3988 5482 6509 9047
0310 2398 4126 5540 6609 9178
0452 2427 4166 5705 6736 9331
0534 2459 4277 5711 6794 9403
0606 2477 4365 5776 7470 9461
0705 2488 4402 5795 7488 9617
0710 2575 4411 5870 7500 9632
0856 2711 4453 5916 7823 9689
0906 2958 4592 5918 7859 9703
0907 3050 4666 6009 8088 9739
0963 3061 4761 6075 8123 9741
0997 3085 4803 6114 8379 9789
1121 3164 4822 6148 8489 9854
1176 3325 4967 6359 8821 9970
1557 3380 5313 6368 8840
1931 3923 5396 6406 8878

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 574557
2nd Prize Rs.7000/- 95702
3rd Prize Rs.3500/-
20086 25298 31894 43260 46902
53707 55125 57188 64763 75200
4th Prize Rs.200/-
0501 1213 2892 3808 3986
7370 7389 9149 9348 9960
5th Prize Rs.100/-
0002 1117 1513 2545 3036
3371 4169 5945 8896 9654
6th Prize Rs.50/-
0065 2975 4460 5775 7265 8532
0428 3103 4497 5855 7280 8536
0900 3134 4510 5975 7330 8595
1125 3245 4611 6082 7376 8604
1191 3345 4620 6230 7491 8902
1379 3457 4774 6287 7508 8936
1621 3527 4822 6373 7672 8949
1624 3575 4842 6569 7711 9058
1634 3703 4867 6603 7979 9091
2028 3709 4949 6613 8075 9178
2208 3855 5158 6632 8105 9196
2392 3896 5229 6676 8130 9353
2394 3922 5287 6710 8199 9626
2414 4004 5301 6935 8291 9738
2432 4020 5330 7143 8317 9820
2492 4131 5403 7152 8346
2932 4441 5410 7178 8503

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 335309
2nd Prize Rs.7000/- 13337
3rd Prize Rs.3500/-
07167 15953 26207 35899 37415
45990 76837 78878 99049 99701
4th Prize Rs.200/-
0269 0994 1718 1850 2707
3709 4244 6250 8095 9309
5th Prize Rs.100/-
0638 1231 1652 1985 2386
3030 3579 5461 5900 9915
6th Prize Rs.50/-
0100 1566 2817 4625 6327 7745
0122 1620 3001 4687 6394 7748
0128 1693 3056 4744 6506 7957
0190 1705 3103 4830 6586 8075
0654 1747 3139 4954 6652 8167
0676 1882 3181 5155 6754 8186
0786 1903 3335 5242 6768 8249
0800 1921 3409 5399 6784 8402
0832 1986 3491 5573 6878 8598
0875 2040 3508 5955 7169 8747
0992 2443 3583 5977 7218 8756
1205 2456 3622 6125 7225 9044
1249 2486 3702 6163 7413 9460
1353 2509 3862 6187 7440 9688
1430 2588 4063 6205 7452 9894
1467 2656 4157 6246 7472
1477 2797 4274 6290 7643

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 256913
2nd Prize Rs.7000/- 42841
3rd Prize Rs.3500/-
10196 14419 18405 19420 47103
50733 50843 69487 75192 75581
4th Prize Rs.200/-
0485 2288 4056 5057 6152
7260 7319 8321 8514 9189
5th Prize Rs.100/-
0245 1241 3059 3683 4196
5900 6019 6762 7213 9567
6th Prize Rs.50/-
0052 1709 3040 5097 6485 8348
0162 1875 3067 5147 6617 8357
0340 1909 3088 5159 6660 8558
0369 1964 3329 5256 6737 8694
0522 2068 3391 5306 6740 8700
0682 2113 3401 5493 6746 8705
0763 2131 3472 5686 6836 8825
0871 2222 3743 5765 6860 8923
0884 2232 3798 5777 7015 9068
1247 2459 3954 5908 7226 9098
1339 2533 4129 5909 7347 9204
1348 2552 4250 6016 7890 9218
1373 2577 4581 6048 7917 9555
1560 2641 4755 6167 8021 9755
1643 2668 4827 6385 8050 9859
1662 2875 4926 6422 8091
1670 3016 5013 6470 8097

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 364849
2nd Prize Rs.7000/- 75370
3rd Prize Rs.3500/-
02448 03985 18272 21801 32563
52243 69564 81136 83463 99605
4th Prize Rs.200/-
2218 2798 3203 3953 5046
5146 5971 7512 7654 9069
5th Prize Rs.100/-
0801 0991 4210 4587 5680
6040 6304 7840 8172 8613
6th Prize Rs.50/-
0048 1601 3148 4675 6269 7978
0113 1611 3167 4696 6306 8048
0226 1641 3208 4776 6459 8084
0524 1669 3308 4788 6474 8294
0596 1784 3367 4789 6763 8436
0633 1823 3388 4986 6948 8515
0681 1968 3393 5172 7093 8955
0886 2140 3511 5316 7271 8993
0917 2156 3612 5328 7387 9026
0952 2173 3830 5343 7425 9066
1006 2226 4063 5454 7499 9101
1043 2349 4115 5474 7615 9251
1119 2392 4161 5496 7621 9285
1245 2640 4307 5497 7673 9380
1265 2704 4430 5614 7701 9957
1361 2763 4526 5781 7724
1480 3031 4531 5874 7922

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 626704
2nd Prize Rs.7000/- 74646
3rd Prize Rs.3500/-
27452 27475 42342 51742 63248
76843 76903 89981 98149 98184
4th Prize Rs.200/-
0274 1494 2600 2955 3353
4577 4752 5457 5474 9307
5th Prize Rs.100/-
3244 4126 4663 6224 7515
7797 8107 8561 9109 9612
6th Prize Rs.50/-
0096 0968 3028 5137 7025 8583
0208 0980 3043 5157 7286 8724
0263 1027 3158 5223 7343 8874
0308 1072 3250 5347 7384 8993
0345 1096 3313 5387 7479 9471
0353 1244 3522 5577 7550 9492
0474 1268 3701 5693 7564 9499
0486 1423 3821 5716 7630 9506
0502 1512 3870 5767 7707 9541
0576 1618 4087 5883 7822 9557
0650 1703 4090 5900 7830 9598
0667 1765 4252 6151 7877 9611
0725 2147 4339 6298 8012 9663
0775 2264 4681 6422 8022 9699
0800 2467 4749 6674 8025 9803
0808 2542 5103 6690 8072
0838 2834 5104 6710 8324

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 761178
2nd Prize Rs.7000/- 83849
3rd Prize Rs.3500/-
15363 26871 37827 48268 48826
59527 61736 72142 83231 94607
4th Prize Rs.200/-
0985 2089 2649 4611 6316
7798 8813 9000 9039 9946
5th Prize Rs.100/-
2296 2913 3449 3662 4389
4939 5362 7020 7491 9192
6th Prize Rs.50/-
0040 1896 2832 4387 6804 8550
0268 2062 2837 4604 6873 8887
0309 2109 3205 4665 6966 9115
0317 2151 3303 4738 7265 9132
0614 2157 3312 4751 7274 9173
0657 2166 3354 4781 7421 9181
0826 2198 3444 4984 7429 9189
0910 2237 3507 5406 7436 9317
0950 2243 3577 5422 7678 9359
1015 2382 3669 5470 7933 9533
1067 2383 3880 5768 7975 9569
1153 2479 4007 5829 8016 9647
1162 2496 4048 6141 8061 9790
1164 2497 4110 6262 8111 9897
1327 2748 4209 6591 8237 9921
1520 2769 4327 6682 8326
1544 2820 4363 6746 8490

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 469187
2nd Prize Rs.7000/- 82271
3rd Prize Rs.3500/-
14227 14640 25514 36368 47215
47937 58111 69495 71770 93339
4th Prize Rs.200/-
0937 3433 5870 5992 7438
8124 8276 8339 8491 9165
5th Prize Rs.100/-
0789 1271 2896 4180 4492
5734 5806 7141 8955 9817
6th Prize Rs.50/-
0054 1280 2981 4986 7051 8714
0102 1297 3078 5175 7158 8885
0393 1380 3096 5205 7232 9028
0437 1408 3148 5249 7281 9115
0463 1616 3255 5299 7348 9272
0482 1630 3296 5375 7369 9408
0633 1766 3346 5417 7388 9500
0644 1843 3402 5710 7479 9512
0746 1871 3867 5794 7535 9574
0768 1896 3907 5881 7658 9636
0786 2094 4216 6026 7783 9656
0953 2204 4395 6124 7896 9688
1088 2241 4641 6418 8018 9881
1104 2313 4688 6484 8074 9897
1145 2526 4810 6519 8165 9922
1174 2661 4911 6682 8319
1177 2913 4921 6831 8578

21-11Pg3exHMNWJQEB.qxd:21-11Pg3exHMNWJQEB.qxd 1/1/02 6:42 AM Page 1



# తొట్టంబేడు మండలంలో ఆగని ఇసుక దందా

## - విరూపాక్షపురం నదిలో వరుస ట్రాక్టర్లు - అడ్డుకున్న మహిళలు

**తొట్టంబేడు, నవంబర్ 20 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని చంద్రగిరి కొండల్లో పుట్టి సుమారు 150 కిలో మీటర్లు పయనించి బంగాళాఖాతంలో కలుస్తుంది స్వర్ణముఖి నది. ఈ నదిలో ఇసుక బంగారు చాయ కల్గి ఉంటుంది. ఈ ఇసుకకు తమిళనాడులో మంచి డిమాండ్ ఉంది. ఈ నది పరివాహక ప్రాంతంలో తిరుపతి, శ్రీకాళహస్తి,సూళూరుపేట నియోజకవర్గాలు వస్తాయి.ఈ పది 'ఇసుకాసురులకు వరంగా' సిరులు కురిపించే కామధేనువుగా మారింది.గత ఆరేళ్ళ నుంచి ఈ నదిని కొందరు అక్రమార్కులు దోచేస్తున్నారు. పగలు రేయి తేడా లేకుండా దోచేస్తున్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా ఇసుకాసురులు కొందరు అధికారుల మద్దతుతో విచ్చల విడిగా తమ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వం కట్టడి చేసినా నిబంధనలు విధించినా వారికి చట్టాలు చుట్టాలుగా మారాయి.గతంలో అక్రమార్కులు ట్రాక్టర్ ఇసుకను రూ.నాలుగు నుంచి ఐదువేలకు అమ్ముకోగా నేడు ప్రభుత్వం ఇసుకను ఉచితం చేసినప్పటికి పేదల నుంచి వ్యాపారులు దోచుకుంటున్నారు. ప్రభుత్వాధికారులకు ఏమో చట్టం చూపి నది నుంచి ఇసుకను సేకరించుకుంటూ పేదలకు అమ్ముకుంటున్నారు. అయితే ఈ ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా,అనుభవం లేని డ్రైవర్లతో మనుషుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ఇందుకు ఉదాహరణ తొట్టంబేడు మండలంలో రాత్రి వేళ ఇసుక అక్రమ రవాణాతో ఒతండ్రి కొడుకుల ప్రాణాలు గాలిలో కలిసాయి.మండలంలోని స్వర్ణముఖి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల నుంచి ఇసుకను తరలించుటను మహిళలు అడ్డుకుంటున్నారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది.

పరిశీలనలు,అదుపులున్నా సాగుతున్న స్మగ్లింగ్: మండలంలో ఇసుక మాఫియా విచ్చల విడిగా తమ అక్రమ వ్యాపారాలను యథేచ్ఛగా సాగించుకుంటున్నారు. ఇసుకాసురులకు అండగా



ఇసుక ట్రాక్టర్లను అడ్డుకునేందుకు వచ్చిన మహిళలు

విరూపాక్షపురం గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను తరలించేందుకు పదులసంఖ్యలో ట్రాక్టర్లుతో నిండిపోయాయి. ఇటీవల పెన్నలపాడు గ్రామం నుంచి ఇసుకను తరలించే ప్రయత్నంలో ఓవ్యక్తి పంటపొలాల్లో పడి తీవ్రగాయాలకు గురైన విషయం విదితమే. ఈనేపథ్యంలో డిఎస్పి కూడా మండలంలోని పెన్నలపాడు ఇసుక రీచ్‌ను సంబందిత పోలీసులతో కలసి పరిశీలించారు. ఇసుకాసురులు అక్రమంగా ఇసుకను తరలించే పలు మార్గాలను పోలీసులు కనిపెట్టారు కూడా. అయినా పట్టపగలు ఇసుకను తరలించేస్తున్నారు.పదుల సంఖ్యలో విరూపాక్షపురంలో ఇసుకరీచ్ లేకున్నా ట్రాక్టర్ల యజమానులే దర్జాగా రోడ్డును ఏర్పాటు చేసుకుని ఇసుక మాఫియాను దోచేస్తున్నారు. పగలు ఇసుక, రాత్రి మట్టిమాఫియాను దోచుకుంటూ జేబులు దర్జాగా నింపుకుంటున్నారు. వీరికి అండగా పోలీసులు కూడా ఉన్నారన్న విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ఇసుకాసురులు ఆ గ్రామస్తులను కొంతమంది దగ్గర చేర్చుకుని వారిలో వారికే గొడవలు, సృష్టించి యదేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక పోస్తే తమ బండ్లకే పోయాలని వివాదాలు సృష్టించుకుంటూ ఎవరు రౌడీయుజం చేస్తే వారికి ఇక్కడ ఇసుక దొరుకుతుంది. ఇసుకాసురులకు అండగా విరూపాక్షపురం ఆ గ్రామంలో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. స్మశానంలో కూడా ఇసుకను ఎంచక్కా తరలించేస్తున్నారు.తమ గ్రామంలో ఎవరైనా మృతిచెందితే మృతదేహాన్ని పూడ్చడానికి కూడా లేకుండా చేస్తున్నారు. దింపుడు కల్లాం నుంచి కూడా ఇసుకను తరలించేస్తున్నారని గొంతు చించుకుని అరుస్తున్నా గ్రామస్తుల గోడు ఎవ్వరు పట్టించుకోవడం లేదు.

ఇసుక తరలింపు కొత్తేంకాదు కానీ... సహజవనరులను దోచు కుంటున్నారు. రానున్న కాలంలో సహజ వనరులను దోచుకుంటే విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇకనైనా ఇసుక మాఫియాకు పోలీసులు, మైనింగ్ అధికారులు అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసుపై ఏసిబి దాడి

## - 50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్

**ఒంగోలు, ప్రభాతవార్త** ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎస్ శ్రీనివాస ప్రసాద్ లక్ష 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఒంగోలు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎసన శ్రీనివాస ప్రసాద్ పని చేస్తున్నారు. ఫిర్యాది సీహెచ్ శ్రీధర్ ట్రేడ్ కంపెనీకి నోటీసు ఇచ్చి దానిపై పిర్యాదికి పెనాల్టీ వేసినందున ఆ పెనాల్టీ లేకుండా చేయుటకు డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ లక్షా యాభై వేలు రూపాయలు లంచం డిమాండ్ చేసి సదరు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబీ డీఎస్పీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అతని వద్ద నుంచి రూ.1.50లక్షలు లంచం డబ్బులు రికవరి చేశారు. ఏసీబీ డీఎస్పీ పి.రామచంద్రరావు, ఇన్‌స్పెక్టర్ శేషు, ఎస్సైలు జేబీఎన్ ప్రసాద్, షేక్ మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 370రైళ్లకు 1000జనరల్ బోగీలు!

## - మూడుమాసాల్లో 600జనరల్ బోగీలను జతచేసిన రైల్వే..
## - రాబోయే రెండేళ్లలో మరో 10వేల జనరల్ బోగీలు..

**గుంతకల్లు రైల్వే,నవంబరు 20,ప్రభాతవార్త** సామాన్యులకు రైలు ప్రయాణం పట్ల పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ అందుకనుగుణంగా సౌకర్యాలను కూడా విస్తరిస్తోంది. గత మూడు నెలల్లో రైల్వే శాఖ పలు రైళ్లకు అదనంగా మరో 600కొత్త బోగీలను సాధారణ రైలు సర్వీసులకు జత చేయనుంది. ఈ నెలాఖరు నాటికి దాదాపు వేయి జనరల్ బోగీలను 370సాధారణ రైళ్లకు జనరల్ బోగీలను జతపరచనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ అధునాతన జనరల్ కేటగిరీ బోగీలను అమర్చడం ద్వారా రోజుకు సుమారు లక్ష మంది ప్రయాణికులు ప్రయోజనం పొందుతున్నట్లు రైల్వే బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. రైల్వేలు అత్యంత ప్రాధాన్యాంశాల్లో సాదారణ తరగతి ప్రయాణికుల అంశం ఒకటని ఈ వర్గానికి చెందిన ప్రయాణికులకు ఉన్నత సౌకర్యాలు కల్పించేందుకు రైల్వేలు వివిధ మార్గాల్లో పనిచేస్తున్నాయన్నారు. ఈ దిశగా ఇప్పటికే 370సాధారణ రైళ్లను మొత్తం 1000కొత్త జనరల్ బోగీలు జత చేసామని దీంతో ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణికులు లబ్ది పొందనున్నారు. ఈ బోగీలను జతచేయడం ద్వారా ప్రతిరోజు సుమారు లక్ష మంది అదనపు ప్రయాణికులు రైలు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన చెప్పారు. సాధారణ తరగతి ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త జనరల్ సర్వీసు బోగీల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో ఈ తరహా జనరల్ బోగీలు మరో 10వేలకు పైగా రైల్వేలో అందుబాటులో రానున్నాయన్నారు. వీటిలో ఆరువేలకు పైగా జీ.ఎస్.బోగీలు కాగా,మిగిలినవి స్లీపర్ బోగీలు,ఇంత భారీ సంఖ్యలో నాన్ ఏసి బోగీలను జతచేయడం ద్వారా ప్రతిరోజు దాదాపు 8లక్షల మంది సామాన్యులు జనరల్ క్లాస్ ప్రయాణిస్తారు. కొత్తగా నిర్మితమౌతున్న జిఎస్ క్లాస్ బోగీలన్నీ అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్.ఎచ్.బి సాంకేతిక కలిగి ఉంటాయి. ప్రయాణాన్ని సౌకర్యవంతంగా,సురక్షితంగా ఉండటమే కాకుండ వేగవంతంగా చేయడంలో కూడా ఇది సహాయ పడుతాయి. సాంప్రదాయ ఐ.సిఎఫ్,రైలు బోగీలతో పోలిస్తే ఈ ఎల్.ఎచ్.బి బోగీలు తేలికగా ధృడంగా ఉంటాయి.



అత్యాదునిక యాంత్రిక పరిజ్ఞానంతో రూపొందించిన రైల్వే జనరల్ బోగీ దృశ్యాలు

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## - రూ.2.5 లక్షల విలువైన 53 గ్రాముల బంగారు నగలు, రూ.5 లక్షల విలువైన కారు, 2 స్కూటర్లు స్వాధీనం
## - నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు - ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:** ఐరాల, పూతలపట్టు మండలాల్లో ఈ ఏడాది అక్టోబర్ 26న జరిగిన వరుస చైన్ స్నాచింగ్ దొంగతనాలతో పోలీసులు తీగ లాగితే డొంక కదలినట్లు వీటి వెనుక అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టయ్యింది. చిత్తూరు క్రైమ్ పోలీసులు, పూతలపట్టు పోలీసులు బుధవారం నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి నుండి 2.5 లక్షల విలువైన 53 గ్రాముల బంగారు అభరణాలు, 5 లక్షల రూపాయల విలువైన ఒక కారు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఎస్పీ మణికంఠ చందోలు ఈ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా పాల్పడిన దొంగతనాలు, దోపిడిల వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఈ కేసులో కర్నాటక రాష్ట్రం రామనగర్ జిల్లా, కనకపుర తాలుకా, ముల్లహళ్ళికి చెందిన ముల్లహళ్ళి శివకుమార్(35), అబ్బు అలియాస్ వరశురావ్‌(16), బెంగళూరు కనకపుర మొయిన్‌రోడ్డు, బన శంకరికి చెందిన బి.కుమార్(19)లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ వెల్లడించారు. బెంగళూరు జెపి నగర్‌కు చెందిన సయ్యద్ రెహాన్(19), పూతలపట్టు, ఐరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్ స్నాచింగ్‌లు జరుగుడంతో ఈ కేసులను చేధించడానికి చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ ఆరు ప్రత్యేక బృందాలు కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు పోలీస్ స్టేషన్లకు వెళ్ళి పాత నేరస్తుల సమాచారం సేకరించి అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు మంగళవారం బెంగళూరు-తిరుపతి రహదారిలో జగమర్ల క్రాస్ వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి ఒక షిఫ్ట్ మారుతి కారు, ఒక పల్సర్ మోటర్ సైకిల్, ఒక కెటిఎం డ్యుక్ మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పూతలపట్టు మండలంలోని కిచ్చన్నగారిపల్లి గ్రామం వద్ద అక్టోబర్ 26వ తేదీ సాయంత్రం 3 గంటలకు బెంగళూరు-తిరుపతి హైవే సర్వీసురోడ్డులోని ఆనందభవన్ హోటల్ సమీపంలో నిందితులు మారుతి కారు, కెటిఎం డ్యుక్ మోటర్ సైకిల్‌పై వచ్చి పొలాలపై వెళ్తున్న ఓ మహిళ మెడలోని 64 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని తిరుపతి వైపు వాహనాల్లో పారిపోయారన్నారు. అదే రోజు పూతలపట్టు మండలం చిత్తూరు-కడప హైవే రోడ్డులో తేనేపల్లి ట్యాంక్ సమీపంలో ఓ తల్లి కుమారుడు స్కూటర్‌లో వెళ్తుండగా నిందితులు మారుతి కారు, కెటిఎం డ్యూక్ మోటర్ సైకిల్‌పై వచ్చి మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొని వెళ్ళడానికి ప్రతయ్నించారు. ఈ ఘటనలో మహిళ ద్విచక్రవాహనం నుండి కిందపడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు.

అలాగే అదే రోజు ఐరాల మండలం గుండ్లపల్లి గ్రామంలో జి.గొల్లపల్లి బస్టాప్ వద్ద బస్సు కోసం వేచి చూస్తున్న ఒక మహిళ మెడలో 33 గ్రాముల బంగారు గొలుసును నిందితులు లాక్కొని పారిపోయా రన్నారు. ఈ మూడు ఘటనల్లోను నిందితులు మారుతి కారు, కెటిఎం బైక్‌ను ఉపయోగించడం, జాతీయ రహదారుల్లోనే మహిళలపై ఘటనలు జరుగడంతో పోలీసులు ఈ కేసులను సీరియస్‌గా తీసుకుని విచారణ చేయడం ప్రారంభించారన్నారు.



విలేకరుల సమావేశంలో శాసనమండలి విషయాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ కళ్యాణి

# శాసనమండలిలో వలంటీర్ల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించా

## - ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** సభ సాక్షిగా మంత్రి మాట్లాడుతూ 2023లో జీవో ఎందుకు పాస్‌చేయలేదని అన్నారు.అసలు వాలంటీర్ల వ్యవస్థ ఉందా అన్నట్లు మాట్లాడారు.అలాంటప్పుడు ఎన్నికల హామీల్లో భాగంగా వాలంటీర్లకు జీతం రూ.10వేలు పెంచుతామని ఎందుకు చంద్రబాబు చెప్పారు.జూన్1 వరకు వాలంటీర్లకు వేతనాలు చెల్లించడం జరిగింది.ఎలక్షన్ కమిషన్ కూడా వాలంటీర్లకు జీతం ఇచ్చింది.ప్రభుత్వ నిర్ణయంతో 2060లక్షల మంది వాలంటీర్ల జీవితాలు రోడ్డున పడ్డాయి.విజయవాడ వరదల సమయంలో వాలంటీర్ల సేవలను ప్రభుత్వం ఏవిధంగా ఉపయోగించుకుందో తెలియదా? వరద నష్టం అంచనా విధుల్లో వార్డు వాలంటీర్లను ఉపయోగించుకోలేదా? మద్యం షాపుల్లోకూడా 15వేల మందిని ఈ ప్రభుత్వం తీసేసింది.గత ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలను ఈ ప్రభుత్వం నిలిపివేసింది. డిఎస్సీకి ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.ఆడబిడ్డ నిధికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

# డిఎస్సీ 2024కి సంబంధించి నోట్ మ్యాప్,సిలబస్ ప్రకటించాలి

## - పిడిఎఫ్ ఎమ్మెల్సీ వేంకటేశ్వరరావు

**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** డిఎస్సీ 2024కి సంబంధించి నోట్ మాప్ ప్రకటించి,సిలబస్ ప్రకటించాలని వయోపరిమితిని పెంచాలని,ఎస్‌జిటి పోస్టుల సంఖ్యను పెంచాలని వాయిదా తీర్మానం ఇచ్చి చదవడం జరిగింది.నాడు నేడు రెండో దశ పనులకు సంబంధించి నిధులు వెంటనే కేటాయించి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.2018డిఎస్సీకి సంబంధించి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆప్కోస్ ద్వారా భర్తీ అయిన వైద్య సిబ్బందికి 15నెలలుగా బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం.గౌరవ మంత్రుల దృష్టికి ఈ విషయాలను తీస్కెళ్ళగా త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు.ఎంతమంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీకి అర్హులేనని ఒక బిల్లు తెచ్చారు.ఆ బిల్లుకు,అభ్యర్థుల వయోపరిమితి పెంచడానికి గల సంబంధం ఏంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

# కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి దురాగతాలపై చర్యలు

## - శాసనమండలిలో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 20,ప్రభాతవార్త :** కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి దురాగతాలపై 45రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తగిన చర్యలు తీసుకుంటామని విద్య,ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాఘవరెడ్డిపై వచ్చిన ఆరోపణలపై మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,దువ్వారపు రామారావు,బి.తిరుమల నాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి అక్రమాలపై ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందాయి. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తిచేయడం జరిగింది.పలు అక్రమాలు నిర్ధారణ అయ్యాయి. 45రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తప్పని సరిగా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ...కడప ప్రాంతీయ విద్యాశాఖ డైరెక్టర్ గా అనేక సంవత్సరాలు రాఘవరెడ్డి పనిచేశారు.విద్యాశాఖలో పనిచేసే వారు సమాజానికి మంచి విద్యా బుద్ధులు, సంస్కారం నేర్పించాల్సిందిపోయి రాఘవరెడ్డి సంస్కారహీనంగా వ్యవహరించారన్నారు. ఉపాధ్యాయులను ఇష్టానుసారంగా దూషించే వారు, విద్యార్థుల ముందే టీచర్లను అవమానకరంగా మాట్లాడేవారన్నారు.వైసీపీ హయాంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే పనులు చేయడం,ఇష్టానుసారంగా ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు పాల్పడ్డారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణ అధికారిగా ప్రసన్నకుమార్‌ను నియమించగా...రాఘవరెడ్డి చేసిన నేరాలు-ఘోరాలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్ళినవారిపై గూండాలతో దాడి చేయించారు. కడప చిన్న చౌక్ పోలీస్టేషన్ లో కేసు కూడా నమోదు చేయడం జరిగింది.

# తిరుమల సమాచారం

## రాజకీయ ప్రసంగాలు నిషేధించడం శుభపరిణామం

### - దేవాలయాలలో అన్యమతస్తులు ఉండటం మంచిది కాదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి మంచి నిర్ణయాలు తీసుకుందని, తిరుమలలో రాజకీయాల ప్రసంగంచేయడం నిషేధించడం శుభ పరిణామమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అన్యమతస్తులు హిందూ ఆలయాలలో పనిచేయడం, ఉద్యోగులుగా ఉండటం మంచిది కాదన్నారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రమని, పర్యాటక కేంద్రం కాదని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, సేవలందించేందుకు టిటిడి నూతన బోర్డు మంచి నిర్ణయాలు తీసుకునే దిశగా ఆలోచన చేయడం మంచిదన్నారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కేంద్రమంత్రి వెంట టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



## శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తికి అంగుళీ సంధాన సంప్రోక్షణం

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల పేరుచెబితేనే ఏడు కొండల వేంకటేశ్వర స్వామి మూల విరాట్టుతో బాటు ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత మల యప్ప స్వామి భక్తులకు గుర్తుకు వస్తారు. తిరుమల ఆలయంలో ఉత్సవ మూర్తులుగా పంచ బేరాలు విగ్రహాలు ఉన్నాయి. ఇందులో శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తి విగ్రహం ఒకటి. ఈ శ్రీరామచంద్రమూర్తి ఉత్సవ విగ్రహానికి సంబంధించి ఎడమచేయి మధ్యవేలిభాగంలో చిన్నపాటి భిన్నం 2021వ సంవత్సరంలోఏర్పడినట్లు అర్చకులు గుర్తించారు. అప్పట్లోనే ఈ వ్రేలుకు బంగారు కవచాన్ని తొడిగి సవరించారు. ఇప్పుడు ఆగమసలహాదారులు, అర్చకులతో కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవాల సమయంలో ప్రస్తుత అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. విగ్రహానికి సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అదికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు శ్రీరామచంద్రమూర్తి ఉత్సవవిగ్రహానికి చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళవారం, బుధవారం రెండురోజులు స్వామివారి ఎడమచేయి అంగుళీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంపంగిప్రాకారంలో జరిగిన క్రతువుల్లో వైఖానస ఆగమోక్తంగా శాస్త్ర ప్రకారం కళాపకర్షణ, బింబవాస్తు, మహాశాంతి తిరుమంజనం, శయనాదివాసం పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి, కళావాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ మూర్తిలో ఉన్న చిన్నపాటి భిన్నాన్ని శాస్త్రోక్తంగా సవరించారు. తిరుమల జీయర్ స్వాముల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, గోవిందరాజదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని సహస్రదీపాలంకార సేవలో సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి ఊరేగి భక్తులను కటాక్షించారు. సాదారణంగా మహాసంప్రోక్షణ కార్యక్రమం సమయంలో ఇలాంటి చిన్నచిన్న లోపాలు సరిదిద్దుతారు. 2018లో ఆలయంలో మహాసంప్రోక్షణ జరిగింది. మళ్ళీ 203వ సంవత్సరంలో జరగనుంది. ఈ కారణంగా ఐదు సంవత్సరాలకుపైగా సమయం ఉన్న కారణంగా అధికారులు, జీయర్ స్వాములు, ఆగమసలహాదారులు కమిటీ ఈ నిర్ణయంతో కార్యక్రమం చేపట్టారు.



## పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్

### - అన్నప్రసాద విరాళాలకు 'కియోస్క్'

**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యకలాపాల్లో భక్తులకు సౌలభ్యంగా నగదు లావాదేవీలకు బదులు డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా అన్నప్రసాద విరాళాలకు "కియోస్క్"యంత్రం అందుబాటులో తెచ్చారు. ఈ యంత్రం ద్వారా కూడా దాతలైన భక్తులు తమ విరాళాలను ఒకరూపాయి నుండి 99,999 రూపాయల వరకు తమకు తోచిన మొత్తాన్ని కియోస్క్‌మిషన్‌లోని "క్యూఆర్ కోడ్‌ను "స్కాన్ చేసి యూపిఐ ద్వారా విరాళం ఇచ్చే అవకాశం కలిగింది. ఈ కియోస్క్ యంత్రాన్ని బుధవారం మధ్యాహ్నం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. ఈ మిషన్ కెనరాబ్యాంకు టిటిడికి విరాళంగా అందించింది. టిటిడిని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అదనపు ఇఒ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ యంత్రాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. ఎస్వీఆన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరివిగా విరాళాలిస్తున్న విషయం తెలిసిందే. కాగా సామాన్యభక్తులకు సౌలభ్యంగా తమకు వీలైనంత నగదు డిజిటలైజేషన్ ద్వారా విరాళం ఇచ్చే సదుపాయం కల్పించామని అదనపు ఇఒ చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, కెనరా బ్యాంకు డిజిఎం రవీంద్ర అగర్వాల్, ఏజిఎం నాగరాజు, తిరుమల శాఖ మేనేజర్ రాఘవన్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# లోకాయుక్త, వక్ఫ్‌బోర్డు, హెచ్ఆర్సీ కార్యాలయాలను కర్నూలు నుంచి తరలించడం సరికాదు

## - ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి



**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** శాసన మండలి సభ్యులు ఎం.వి.రామచంద్రారెడ్డి, టి.కల్పలతా రెడ్డి లు మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో కొత్త సంస్థలను తీసుకురావాలని గానీ ఉన్న సంస్థలు తీసుకుపోవడం కరెక్టు కాదన్నారు.హెల్త్ పై వాయిదా తీర్మానం ఇస్తే తర్వాత చర్చిస్తామని చెప్పారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచిది,17మెడికల్ కళాశాల నిర్మాణంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి.కరోనా టైమ్‌లో వాలంటీర్లు అద్భుతంగా పని చేశారు. మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం

21-11pg6exHMNWJQEP.qxd:21-11pg6exHMNWJQEP.qxd 1/1/02 7:19 AM Page 1



# ముఖ్యమంత్రితో బత్తుల భేటీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 20, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో పలు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కలిశారు. సీఎంతో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో త్రాగునీరు, సాగునీరు, పురుషోత్తపట్నం భూముల నష్ట పరిహారం, కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ సమస్యలు, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కాలేజీ ఆవశ్యకత, హాస్పిటళ్ల అభివృద్ధి, కొత్త హాస్పిటల్ నిర్మాణాలు, రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం, ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టుతో కూడిన వినతి పత్రాన్ని అందించానన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేద్దామని హామీ ఇచ్చారని వివరించారు. అలాగే రాజానగరంలో ఉన్న సమస్యలపై సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేస్తున్న పనితీరుపై సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

నియోజకవర్గంలో ఇసుక అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయని



ఇసుకలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరైనా ఏ పార్టీ వారైనా ఉపేక్షించేంది లేదని తెలిపినట్లు తెలిపారు.

# మాల యువతకు వివిధ పథకాలతో ప్రోత్సాహం : డా. పెదపూడి విజయ్ కుమార్

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్‌గా డా. పెదపూడి విజయ్ కుమార్, నియమితులయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ చైర్మన్ గా డా. పెదపూడి విజయ్ కుమార్ బుధవారం తాడేపల్లి లోని షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఆఫీసు లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ..గతం ప్రభుత్వం మాలల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మాల కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర పెద్దలకు నా నమస్కారాలు తెలియజేస్తున్నానన్నారు. గత ఐదు సంవత్సరాలు పాటు సంక్షేమ రంగాన్ని తుంగలో తొక్కడంతో పాటు ఎంతో నిర్లక్ష్యానికి గత ప్రభుత్వం గురిచేసిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాల యువత అభివృద్ధికి అందించాల్సిన పథకాలను కూడా ఇవ్వకుండా మళ్లింపు చేశారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి ఎంతో నిబద్ధతతో కార్పొరేషన్ ద్వారా అందించాల్సిన పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. అందువల్లే ప్రతి కార్పొరేషన్ కు కూడా పాలక మండళ్ల నియామకాలు చేస్తున్నారన్నారు. మాల యువతను సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో భాగస్వాములను చేసేందుకు చైర్మన్ గా తన వంతు సహకారం అందిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం రూ. 18,000 కోట్లకు పైగా సంక్షేమ రంగానికి బడ్జెట్ లో కేటాయింపులు చేశారని, రూ. 340 కోట్లు రాయితీలకు కేటాయింపు చేశారన్నారు.. మాలల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో అనుకూలంగా ఉందని మాల యువతకు కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్, గిడ్డి సత్యనారాయణ, ఉగ్ర నరసింహా రెడ్డి, ఏపీ మారిటోరియం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్తు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ వీసీ మరియు జనరల్ మేనేజర్ కే. కృష్ణ వేణి, గుంటూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమ కుమారి, ఈవో ఎన్. మంగారావు, నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే బిసిల అభ్యున్నతి: మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబుతోనే వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను బుధవారం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ తో పాటు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లతానని తెలిపారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన రుద్రకోటి సదాశివం ను మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత అయిదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో, బీసీలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు...నా బీసీలు...అంటూ జగన్ అన్ని వర్గాల వారిని పట్టించుకోవడం మానేశారన్నారు. బీసీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కార్పొరేషన్ నిధులను దారిపట్టించి, బీసీలకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు అందించలేదన్నారు. కుల వృత్తుల వారికి పనిముట్లు అందజేసే ఆదరణ వంటి పథకాన్ని నిలిపేశారన్నారు. వాటితో పాటు 201419లో నాటి చంద్రబాబు ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలన్నింటినీ జగన్ రద్దు చేశారన్నారు. మరోసారి చంద్రబాబు అధికారంలోకి రావడంతో, బీసీలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు రూ.39 వేల కోట్లు కేటాయించారన్నారు. కార్పొరేషన్ ద్వారా నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందజేసే పథకాలను అర్హులకు అందేలా కృషిచేయాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్



చైర్మన్ రుద్రకోట సదాశింకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

అనంతరం మంత్రి సవితను నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో బిల్వార్చన, కుంకుమార్చన

**శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగాప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ఇష్టమైన బిల్వ పత్రాలతో బిల్వార్చన, అమ్మవారికి ప్రీతిపాత్రమైన కుంకుమతో కుంకుమార్చన కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. బుధవారం ఆలయంలోని అలంకార మండపంలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాలను ఆలయ పౌరోహితులు, అధికారులు,అర్చకులు శ్రీకారం చుట్టారు. ఉదయం అలంకార మండపం వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పూజారి డాక్టర్ స్వామి నాథన్ గురుకుల్ అచ్చితా గురుకుల్ వారి సహాచరులు పూజలు నిర్వహించారు.1వ కాలాభిషేకం అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు చక్కగా ఆలంకరించారు. వేద మంత్రాలతో కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబ సభ్యులు హాజరు కాగా పూజలు నిర్వహించారు.ప్రతి ఏడాది కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించటం ఆనవాయితీ.ఈ నెల 20 నుంచి 30 వరకు ఈ కార్యక్రమాల్ని నిర్వహించ నున్నట్లు ఆలయాధికారులు వివరించారు. కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌ల పర్య వేక్షణలో కార్య క్రమాలు నిర్వహించారు. కొందరు భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరుపుకొని తీర్థ



ప్రసాదాలు తీసుకునే అవకాశం కల్పించినట్లు ఆలయాధికారులు తెలిపారు.కాగా ఆలయంలో నిర్వహించే పూజల్లో పాల్గొనే వారు రూ.200ల టిక్కెట్లు చెల్లించి పూజలు చేసుకోవచ్చునని వివరించారు.

# చంద్రబాబు అరెస్ట్‌పై మహాకుట్ర.. హోంమంత్రికి కోటంరెడ్డి లేఖ..

**విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకుజరిగిన మహాకుట్రపై సమగ్ర విచారణ జరిపించాలంటూ హోంమంత్రి వంగలపూడి అనితకు తెదేపా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లేఖ రాశారు. చంద్రబాబుపై గత ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి దుర్మార్గంగా 53 రోజులు జైలులో పెట్టిందని ఆ లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు లాంటి హై ప్రొఫైల్ వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టడం ఒక వ్యక్తి మీద జరిగిన దాడి కాదని వ్యవస్థ మీద జరిగినట్లుగా భావిస్తున్నట్లు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ తెలిపిన విషయాన్ని కోటంరెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. తన వాంగ్మూలాన్ని ఫ్యాబ్రికేట్ చేశారని ఏకకాంలో ప్రభుత్వ విభాగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఫైళ్లు మాయమయ్యాయని ఆయన చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దీనివెనక అప్పటి సీఎంవో పెద్దల మద్దతు ఉంటేనే అది సాధ్యమవుతుందని పీవీ రమేశ్ పేర్కొనడం, ఆ అంశంపై విచారణ జరిపించాలన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 20,ప్రభాతవార్త** శబరిమల వెళ్ళే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మౌలాలి నుంచి కొల్లాం ప్రత్యేక రైళ్లు : మౌలాలి నుంచి కొల్లాం వెళ్లే నంబరు 07143 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 22,29వ తేదీల్లో శుక్రవారం ఉదయం 11.30గంటలకు మౌలాలి నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 7.00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి మౌలాలి వెళ్లే నంబరు 07144 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న ఆదివారం తెల్లవారుజామున 2.30 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.00గంటలకు మౌలాలి చేరుకుంటుంది. మార్గమధ్యలో చర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరం గల్లు, మహబూబాబాద్, డోర్నకల్,ఖమ్మం, విజయవాడ, తెనాలి,బాపట్ల, చీరాల,ఒంగోలు, నెల్లూరు, గూడూరు,రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల,చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. మౌలాలి నుంచి కొల్లం వెళ్లే నంబరు 07141 ప్రత్యేక రైలు ఈ నెల 23,30వ తేదీ ల్లో ప్రతి శనివారం మధ్యాహ్నం 2.45గంటలకు మౌలాలి నుంచి బయలుదేరే మరో సర్వీసు ఆదివారం రాత్రి 10.30గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి మౌలాలి వెళ్లే నంబరు 07142 ప్రత్యేక రైలు ఈ నెల 25న సోమవారం తెల్లవారు జామున 2.30 గంటలకు కొల్లం నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 1గంటకు మౌలాలి చేరుకుంటుంది. మార్గమధ్యలో సికింద్రాబాద్, బేగంపేట, లింగం పల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, యాద్గిర్, క్రిష్ణా, రాయచూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, ఎర్రగుంట్ల ,కడప,రాజంపేట, రేణిగుంట,కాట్పాడి, జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్,కోయంబత్తూరు,పోదనూరు,పాలాట్,త్రిశూర్,అలువ,ఎరాన్కులం,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల, చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మసేవలో శ్రీశైల దేవస్థానం స్వామీజి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారిని బుధవారం శ్రీశైల దేవస్థానం శ్రీమత్ శ్రీశైల జగద్గురు శ్రీ 1008 డా చెన్న సిద్దారాం పండితారాధ్య శివాచార్య మహాస్వామీజీ దర్శించుకున్నారు. ముందుగా ఆయన దుర్గమ్మ ఆలయానికి వచ్చినపుడు ఇఓ కెఎస్ రామారావు నేతృత్వంలో పండితులు వేదమంత్ర పఠనాలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆయన కళావేదికపై నుండి భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. స్వామీజికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి శేషవస్త్రం అందించారు. ఆలయ పండితులు స్వామీజికి వేదస్వస్తి పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా బుధవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్ర లింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు. 2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- ఈనెల 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వ హిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి కూచిపూడి నృత్యనీరాజనం:** దుర్గమ్మ వారికి బుధవారం హైదరాబాద్‌కు



మంత్రి గుమ్మడి సంధ్యారాణికి దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

చెందిన శ్రీ సాయి సన్నిధి కూచిపూడి డాన్స్ అకాడమి నాట్యాచార్యులు రాధిక శ్రీనివాస్ నేతృత్వంలో శిష్యబృందం తనమయిశ్రీ, కృతి, తన్వి, ఉష, అవంతిక, వేదమహి, యశశ్రీ, కనిష్క, ప్రజ్వల,

దీక్షిత, వాత్సల్య, హర్షిణి, చైత్ర, వర్ధన రితు శ్రిగ్ద, అధితి, మౌతిక, దీక్ష లు వినాయకకవుతం, కామాక్షి స్తుతి, ఆనంద నర్తన, లింగాష్టకం, అంబా శాంభవి, శివాష్టకం, నటేశా కవుతం, పూజానృత్యం, అయిగిరి నందిని, కవుత్వం, భజమానస, సరస్వతి స్తుతి లకు కూచిపూడి నృత్య నీరజనమర్పించి భక్తుల మన్ననలందుకున్నారు.

# ఉద్దేశ పూర్వకంగానే ఎంఎన్‌సి మద్యం కంపెనీలను తరిమేశారు: మంత్రి కొల్లు రవీంద్ర..



విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి : స్వార్థ ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం మద్యం విధానాన్ని మార్చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ఎంఎన్‌సీ మద్యం కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేసిందన్నారు. అసెంబ్లీలో నూతన మద్యం విధానంపై చర్చలో భాగంగా మంత్రి మాట్లాడుతూ వైకాపా విధానాలపై విమర్శలు గుప్పించారు.నాసిరకం మద్యం తాగి అనేకమంది అనారోగ్యంపాలయ్యారు. నాసిరకం మద్యంతో కిడ్నీ కాలేయం సంబంధిత జబ్బులు పెరిగాయి. మద్యం తయారు చేసే 26 కొత్త కంపెనీలు తీసుకొచ్చారు. మద్యం విషయంలో వైకాపా పాలకులు వ్యవస్థీకృత దోపిడీ చేశారు. ఆన్‌లైన్ పేమెంట్స్ లేకుండా వ్యవస్థను నాశనం చేశారు. పరిపాలన చేతకాక ఆఖరికి బాండ్లు కూడా తాకట్టు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం విధానాన్ని తీసుకొచ్చాం. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి మద్యం పాలసీ తెచ్చాం.

మేం వచ్చాక మద్యం విషయంలో పారదర్శకంగా పని చేశాం. దుకాణాల దరఖాస్తు ఫీజు కిందే రూ.1800 కోట్లు వచ్చింది. 12 ప్రీమియం మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని సబ్‌కమిటీ సిఫార్సు చేసింది. రూ.99కే నాణ్యమైన మద్యం ఇస్తున్నాం. పలు చోట్ల డీఅడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అని కొల్లు రవీంద్ర తెలిపారు.

# 25 యేళ్ల ఆదాయాన్ని ఒకేసారి వైఎస్సార్సీ ప్రభుత్వం కాజేసింది : మంత్రి పయ్యావుల..

**విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడ్కోలో గత ప్రభుత్వం లబ్దిదారులకు రూ.25 వేలు తిరిగి ఇస్తామని గొప్పలు చెప్పిందని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల లబ్దిదారులకు గత ప్రభుత్వం బకాయిల జాబితా పెరుగుతూనే పోయిందని చెప్పారు. లెక్కా పక్కా లేకుండా తమకు అనువైన బిల్లులే పేర్కొంటూ వచ్చారన్నారు. ఆర్థిక మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత బకాయిలు రూ.7 వేల కోట్లు మాత్రమే అని అధికారులు చెప్పారు. మేం లెక్కలు చూస్తే రూ.114000 కోట్లుగా తేలింది. సీఏజీకి ఇచ్చిన లెక్కల ప్రకారం ప్రభుత్వ అప్పులు రూ.438278 కోట్లు, పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ రూ.80914 కోట్లు కార్పొరేషన్ అప్పులు రూ.248677 కోట్లు పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ బకాయిలు రూ.36 వేల కోట్లు రెండు కార్పొరేషన్లు ఏర్పాటే చేసి శాసనసభ పర్యవేక్షణ లేకుండా డబ్బు ఖర్చు పెట్టారు. తర్వాత మూడోదిగా ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ సీర్వసెస్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. దీని పనేంటంటే రాష్ట్రంలో డబ్బులు ఎక్కడ ఉన్నాయో చూడటం. దీని ద్వారా రాష్ట్రంలోని డబ్బును మళ్లించారు. రాబోయే 25 ఏళ్ల ఆదాయాన్ని ఒకేసారి వైకాపా ప్రభుత్వం కాజేసింది అని పయ్యావుల కేశవ్ మండిపడ్డారు.

# లంచం తీసుకున్నాడన్న ఆరోపణతో రాజమహేంద్రవరం టూటౌన్ సిఐ దుర్గారావు సస్పెన్షన్

**రాజమహేంద్రవరం, నవంబర్ 20, ప్రభాతవార్త:** ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు ఉన్నతాధికారి భూవివాదంలో లంచావతారం మెత్తి లక్షల రూపాయలు కాజేయడంతో తనకు అన్యాయం జరిగిందని ఏసిబి అధికారులను ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చి ఆ పోలీసు ఉన్నతాధికారిపై వేటు పడింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. గుడివాడ రెండో పట్టణ సిఐగా దుర్గారావు 2022లో విధులు నిర్వర్తిస్తున్నప్పుడు భూవివాదంపై ఫిర్యాదు అందగా రెండు వర్గాలకు సంబంధించి రూ.30 లక్షలకు వివాదాన్ని పరిష్కరించడంలో తీసుకున్నారని, ఆ సమయంలో సొమ్ము ఇచ్చిన వారికి అనుకూలంగా ఉండి ఫిర్యాదుదారు నుంచి కొన్ని డాక్యుమెంట్లను బలవంతంగా తీసుకుని వ్యతిరేక వర్గానికి ఇచ్చారని ఆరోపణ.ఆ డాక్యుమెంట్లు వెనక్కి ఇప్పించాలని ఫిర్యాదుదారు సిఐని కోరగా డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో ఆ బాధితుడు ఏసిబిని ఆశ్రయించడం, దర్యాప్తులో నేరం తేలడంతో సిఐపై క్రిమినల్ కేసు పెట్టి సస్పెండ్‌కు సిఫార్స్ చేశారని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ తెలిపారు.

# కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం ప్రక్రియ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా గళంలో ఇచ్చిన హామీ మేరకు హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సర్కార్ (తిశి బ్నిశ్ర) పేర్కొంది. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి న్యాయశాఖకు వచ్చిన లేఖతో ప్రక్రియను న్యాయశాఖ మొదలుపెట్టింది. బెంచ్ ఏర్పాటుకు సంబంధించి హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయశాఖ కార్యదర్శి సునీత లేఖ రాశారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలు కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్ట్‌లో దాఖలైన కేసులు వివరాలు ఇవ్వాలని న్యాయశాఖ కార్యదర్శి కోరారు. బెంచ్ ఏర్పాటు చేయాలంటే ఈ నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో 4.95 కోట్లు ఉండగా అందులో రాయలసీమలో రీజియన్‌లో 1.59 కోట్ల మంది ఉన్నారని అధికారులు పేర్కొన్నారు.

# వైఎస్సార్సీ చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త మాత్రం తీయించలేదు: ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,.నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు.

అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను తయారుచేస్తామని చెప్పారు.

రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు. ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచర్ తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని చంద్రబాబు చెప్పారు. రూ. 65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందని తెలిపారు. ఈ బయోగ్యాస్ తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో దారుణాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నేరాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని... దోషులకు శిక్ష విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 101 అన్న క్యాంటీన్లు ఉన్నాయని...

భవిష్యత్తులో మరిన్ని క్యాంటీన్లను ప్రారంభిస్తామని చంద్రబాబు చెప్పారు. బుక్ చేసుకున్న వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు.

విజయవాడ వరదల సమయంలో రూ. 500 కోట్ల విరాళాలు వచ్చాయని... తమ ప్రభుత్వంపై నమ్మకంతో దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని చెప్పారు.

# ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సేకరిస్తున్నాం: ఆర్థిక మంత్రి పయ్యావులకేశవ్

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సేకరిస్తున్నామని శాసనమండలిలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు తూమాటి మాధవరావు, రమేష్ యాదవ్, పి వరాహ వెంకటసూర్య నారాయణరాజు క్వశ్చన్ అవర్‌లో భాగంగా అడిగిన ప్రశ్నకు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం చెప్పారు. 2014 నుంచి 2024 వరకు 1,81,208 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. వీటిల్లో గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శుల పోస్టులు 1,18,359 ఉన్నాయని చెప్పారు. సాధారణ పోస్టులను గత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఎక్కువగా భర్తీ చేయలేదన్నారు. అన్ని శాఖల్లో 50 శాతం వరకు ఖాళీలున్న విషయం వాస్తవమేనని మాధవరావు అడిగిన అనుబంధ ప్రశ్నకు చెప్పారు. టిడ్కో గృహాల కోసం 201924 మధ్య రాష్ట్ర ప్రభుత్వం రూ.3,175.61 కోట్లు రుణంగా తీసుకుందని టిడిపి సభ్యులు తిరుమల నాయుడు, దువ్వారపు రామారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ సమాధానం చెప్పారు. గత ప్రభుత్వం టిడ్కో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసిందని చెప్పారు. లబ్ధిదారుల సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. కడప మాజీ



ఆర్‌జెడి రాఘవరెడ్డిపై అవినీతి, ఆరోపణలొచ్చిన విషయం వాస్తవమేనని భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి, దువ్వారపు రామారావు, తిరుమల నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి నారా లోకేష్ చెప్పారు. 45 రోజులుగా విచారణ పూర్తిచేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# అక్రమ వలసదారులు వెనక్కి..




## కేంద్రాల ఏర్పాటుకు సాగుతున్న భూసేకరణ

**వాషింగ్టన్, నవంబర్ 20:** డొనాల్డ్ ట్రంప్ విజయంతో అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు అమెరికాలో ఏర్పాటు మొదలయ్యాయి. ఇప్పటికే టెక్సాస్‌లో ఇందుకోసం భారీగా భూసేకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్‌కు ఆ రాష్ట్ర జనరల్ ల్యాండ్ కమిషనర్ డాన్ బకింగ్ హామ్ ఓ లేఖ రాశాడు. టెక్సాస్‌లో 1,402 ఎకరాల భూమిని అక్రమ వలసదారుల బహిష్కరణ కేంద్రాల ఏర్పాటుకు వాడుకోవచ్చని పేర్కొన్నారు. స్టార్ కౌంటీకి 35 మైళ్ల దూరంలో ఈ భూమి ఉందని వెల్లడించారు. దీని చుట్టూ 7,781 అడుగుల దుర్భేద్యమైన కంచెను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీంతోపాటు టెక్సాస్‌లో ఆపరేషన్ ఫ్లాట్ ల్యాండ్ పేరిట రియోగ్రాండ్ అనే ద్వీపంలో 170 ఎకరాలను సిద్ధం చేశామని కరుడుగట్టిన నేరగాళ్లను దేశ బహిష్కరణ చేసేందుకు ఈ భూమిని వాడుకోవచ్చని వెల్లడించారు. దీని సమీపంలో అంతర్జాతీయ విమానాశ్రయం, నది ఉన్నాయని తెలిపారు. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సహా ఇతర విభాగాలతో ఒప్పందం చేసుకొనేందుకు తమ కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపారు. సరిహద్దులు దాటి వచ్చిన నేరగాళ్ల కారణంగా ఎంతో మంది పిల్లలను కోల్పోయారన్నారు. టెక్సాస్ ల్యాండ్ కమిషనర్ అధీనంలో 1.30 కోట్ల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్రమ వలసలను అడ్డుకొనేలా ఇప్పటికే రియో గ్రాండ్ ద్వీపం సమీపంలోని సముద్రంలో బోయూలతో అడ్డుకట్ట వేయాలని టెక్సాస్ గవర్నర్ జార్జ్ అబాట్ ప్రతిపాదించారు.

అక్రమ వలసదారుల దేశ బహిష్కరణ అంశం ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వాడుకొన్నారు. విజయం తర్వాత కూడా తాను ఇచ్చిన హామీని అమలుచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో సుమారు 1.1 కోట్లమంది అక్రమ వలసదారులు నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వీరిలో వేల మంది భారతీయులున్నారు. వీరిలో చాలా మందిని బైడెన్ ప్రభుత్వం ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి చేర్చినా, ట్రంప్ మాత్రం తన వైఖరిని వెల్లడించలేదు.



# ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్

## వాయుకాలుష్యంతో ఢిల్లీ సర్కారు తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశరాజధాని నగరం ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యతా సూచీ 400కిపైగా నమోదు కొనసాగుతోంది. ఈ క్రమంలోప్రభుత్వం 50శాతం ఉద్యోగులు ఇంటినుంచే పనిచేయాలని ఆదేశించింది. కాలుష్య తీవ్రత పెరుగుతున్న క్రమంలో ఈనిర్ణయం అనివార్యం అయిందని పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్‌ప్రకటించారు. దేశ రాజధానిలో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి ఢిల్లీప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులోభాగంగా 50శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఇంటినుంచేపనిచేయాలని ఆదేశించింది. బుధవారం సచివాలయం అధికారులతో సమావేశం నిర్వహించిన తర్వాత మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఢిల్లీలోని మున్సిపల్ కార్యాలయాలు ఉదయం 8.30 నుంచి సాయంత్రం ఐదు గంటలవరకూ, మిగిలిన ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం పదినుంచి సాయంత్రం 6.30 గంటలవరకూ పనిచేస్తాయని అన్నారు. ఇప్పటికే తొమ్మిదో తరగతివరకూ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. వాయుకాలుష్యం పెరుగుతున్న క్రమంలో అక్కడిప్రజలు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. ఈ ఉదయం గాలినాణ్యత సూచీ 422గా నమోదయింది.

చాలాప్రాంతాల్లో 500 మార్కుకూడా దాటింది. ఇప్పటికే పలు విమానాలు, రైళ్లరాక పోకలకు అంతరాయం ఏర్పడింది. దట్టమైన మంచు ప్రభావంతో ఉదయం పూట ఉత్తరాది రాష్ట్రాల్లో రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నాయి. కాలుష్యం నేపథ్యంలోనే సుప్రీంకోర్టులోని ఏకేసులైనాసరే లాయర్లు వర్చువల్‌మోడ్‌లో పాల్గొని తమ వాదనలు వినిపించవచ్చని సిజెఐ జస్టిస్ సంజీవ ఖన్నా అన్నారు. వాయుకాలుష్యం అధిగమించేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గోపాల్‌రాయ్ కేంద్రాన్ని కోరిన సంగతి తెలిసిందే.

# ఉక్రెయిన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మూసివేత

**వాషింగ్టన్, నవంబర్ 20:** ఉక్రెయిన్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అమెరికా పేర్కొంది. కీవ్‌లోని తమ దౌత్య కార్యాలయంపై రష్యా బుధవారం భారీ వైమానిక దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమకు సమాచారం వచ్చిందని అమెరికా వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఎంబసీని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. నవంబరు 20న దాడి జరగబోతోందని తమకు కచ్చితమైన సమాచారం అందిందని వెల్లడించింది. రాయబార కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఎయిర్ అలర్ట్‌లు ప్రకటించగానే కీవ్‌లోని అమెరికా పౌరులు షెల్టర్లలోకి వెళ్లిపోవాలని కోరింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముదురుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యాపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. దీంతో ఆగ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరంచేసే కీలక దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు.

# భారత్‌నుంచే హాసీనా రాజకీయాలు



## ఎన్నికల్లో పోటీచేస్తే మాకేంటి అభ్యంతరం?

## బంగ్లా తాత్కాలిక చీఫ్ మహ్మద్ యూనస్

**ఢాకా, నవంబరు 20:** దేశం వీడివెళ్లిన మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతూ అక్కడినుంచే రాజకీయాలు చేస్తున్నారని బంగ్లా ప్రభుత్వ తాత్కాలిక ముఖ్యసలహాదారు ముహ్మద్ యూనస్ ఆరోపించారు. ఎన్నికల్లో ఆమెపార్టీ అవామీ లీగ్ పోటీచేయాలనుకుంటే తమకు అభ్యంతరం లేదని అన్నారు. ఢాకాలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ హసీనా మాత్రం ఆమెపై నమోదయిన కేసుల్లో విచారణకు హాజరుకావాల్సిందేనని అన్నారు. ప్రభుత్వం పాలన చేపట్టి 100 రోజులు పూర్తి అయిందని, హిందువులకు దేశంలో భద్రత, రక్షణ లేదన్న వాదన కేవలం ప్రచారం మాత్రమేనని ఆయన అన్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విమర్శలను కూడా ప్రస్తావించిన మీడియాకు ఆయన సమాధానం దాటవేసారు. భారత్‌తో సంబంధాలు, దేశంలోసంస్కరణలు తీసుకురావడంపై ఆయన సమగ్రంగా మాట్లాడారు. అవామిలీగ్ ఎన్నికల్లో పోటీపై ఆయన వ్యాఖ్యానిస్తూ తాను రాజకీయ నాయకుడినికాదని, ఏదో ఒక పార్టీని ఎంపిక చేసుకోడానికి రాజకీయ వేత్తలకే ఉంటుందని అన్నారు.

హిందూమైనార్టీలపై జరుగుతున్న దాడులు కేవలం ప్రచారం మాత్రమేనని భారత్‌తో ద్వైపాక్షికసంబంధాలు మరింత పటిష్టం చేసుకుంటామన్నారు. హసీనా భారత్‌లో ఉంటే తమకేమి నష్టం లేదని బంగ్లాదేశ్‌తో మాట్లాడటమే సమస్యలు వస్తాయని అన్నారు. ఆమె నిరంతరం బంగ్లాదేశీ ప్రజలతో మాట్లాడుతున్నారని, రాజకీయాలు అక్కడినుంచే చేస్తున్నారని అదే సమస్య అని అన్నారు. బంగ్లాదేశ్ వీధుల్లో నిరసనలుచేపట్టాలని, అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ ఫోటోలున్న బ్యానర్లు ప్రదర్శించాలని చెపుతున్నారని పోలీసులు అడ్డగిస్తే బంగ్లాదేశ్ అమెరికాకు, ట్రంప్‌కు వ్యతిరేకం అన్న నినాదం ప్రచారంచేయాలని ఆమె కుట్రలో భాగమని యూనస్ అన్నారు. ఈ ధోరణులు దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమేనన్నారు. ఇపుడు హసీనాను తక్షణమే అప్పగించాలని తాము డిమాండ్ చేయడంలేదని, రెండుదేశాల మధ్యఉన్న ఒప్పందాలకు అనుగుణంగానే వెళతామన్నారు. న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అయితే ఒప్పందాలను భారత్ ఉల్లంఘిస్తుందని తానుభావించడంలేదన్నారు. హసీనాను తమదేశంలోనే కొనసాగించాలని భారత్ భావిస్తే రెండుదేశాల సంబంధాలపై ప్రభావం పడుతుందన్నారు. తాము తాత్కాలిక ప్రభుత్వమే అయినప్పటికీ వచ్చేప్రభుత్వం కూడా భారత్ వైఖరి ఇలాగేఉంటే సమర్థించబోదని అన్నారు. భారత్‌తో మాసంబంధాలు యూరోపియన్ యూనియన్ తరహాలో ఉండాలని కోరుకుంటున్నామని స్వేఛ్ఛావాణిజ్యం, రాకపోకలుండాలనే తమ అభిలాష అని అన్నారు.

# ఆధార్ ధ్రువీకరణ, వెరిఫికేషన్‌ల ద్వారా తొలగిపోయిన 5.8 కోట్ల నకిలీ రేషన్‌కార్డులు : వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ, నవంబరు 20:** డిజిటలైజేషన్‌వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే బెంచ్ మార్కును నెలకొల్పి నట్లయిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా ఆధార్ దృవీకరణ, ఈకెవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులు తొలగిపోయాయని పేర్కొంది. కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం ఇప్పటివరకు 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తయింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌకధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయింది. మరోవైపు ఈ కెవైసీ ప్రక్రియతో ఇప్పటివరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయింది. ఆహార పదార్థాల సరఫరా విషంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహారిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను రైల్వేలతో అనుసంధానించామని తెలిపింది. ఇక వన్ నేషన్ వన్ రేషన్ కార్డు పథకంలో లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరుకులు తీసుకునే అవకాశం కలిగిందని తెలిపింది.





# కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు

## నిందితుడి లొంగుబాటు

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులోని హోసూరు ఉమ్మడి న్యాయస్థానాల ఆవరణల్లో 39 ఏళ్ల వ్యక్తి ఒక జూనియర్ న్యాయవాదిపై కత్తితో దాడిచేసాడు. హోసూర్‌కు చెందిన లాయర్ కన్నన్ జూనియర్ న్యాయవాదిగా సీనియర్ సత్యనారాయణన్ వద్ద పనిచేస్తు న్నాడు. 39 ఏళ్ల ఆనంద్‌కుమార్‌తో హోసూర్‌లో ఆతనికి వివాదాలున్నాయి. ఈకేసులోనే బుధవారం మధ్యాహ్నం ఆనంద్‌కుమార్ కన్నన్‌ను కోర్టు ఆవరణలోనే కత్తితో పొడిచాడు. హోసూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికితరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. హోసూరు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఆనంద్‌కుమార్ లొంగిపోయాడని పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. నిందితుడితో న్యాయవాదికి పాత వివాదాలున్నాయని, అందువల్లనే నిందితుడు ఈఘాతుకానికి పాల్పడినట్లు హోసూరు పోలీసులు తెలిపారు.

# కోడ్ ఉల్లంఘనలపై ఇసి వేటు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ఉత్తరప్రదేశ్ పోలీసులపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని వారిపై క్రమశిక్షణ వేటువేసింది. ఎక్కువమంది అధికారులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. కాన్పూర్ పరిధిలోని సిసాము అసెంబ్లీ నియోజకవర్గంలో పోలీస్ అధికారులు నిబంధనలు అతిక్రమించడంపై ఎన్నికల అధికారుల నివేదిక మేరకు సిఇసి రాజీవ్‌కుమార్ జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలకు ఆదేశాలిచ్చారు. పోలింగ్ సజావుగా కొనసాగించడంలో వీరు విఫలం అయినట్లు సిఇసికి ఫిర్యాదులు అందాయి. అన్నిరకాల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సోషల్‌మీడియాలో వచ్చిన ఫిర్యాదులను కూడా పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ ఓటర్లను పోలీసులు వేధిస్తున్న దృశ్యాలున్న విడియోలను పోస్టు చేయడంతో సిఇసి స్పందించారు.

చట్టవ్యతిరేకంగా పోలీసులు ఆధార్ ఐడిలు, వోటర్ కార్డులను తనిఖీచేయడంపై ఆయన ఫిర్యాదులుచేసారు. కాన్పూర్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లు మొత్తంగా ఈ చర్యల్లో ఉన్నందున వారిని సస్పెండ్‌చేసినట్లు తెలిపారు. బుర్ఖాలు ధరించిన పురుషులు కొందరు ఓట్లకు వస్తే వారిని అడ్డగించారని బుర్ఖాలో వచ్చినవారిని తనిఖీచేయకపోతే బోగస్ ఓట్లు ఎక్కువ పడతాయని, అందువల్లనే నిష్పాక్షిక ఎన్నికకోసం తనిఖీలు చేసినట్లు బిజెపికి చెందిన అఖిలేష్‌కుమార్ అవస్థి సిఇసికు లేఖరాసారు. మొత్తం తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం ఏడు గంటలకే పోలింగ్‌ప్రారంభం అయింది.

కతేహారి, కర్హాల్, మీరాపూర్, ఫుజియాబాద్‌లలో కూడా సజావుగానే ఓటింగ్ జరుగుతోంది. కుందర్కిలో కూడా ఎలాంటి ఘర్షణలు లేవని అధికారులు ప్రకటించారు.

# జాయింట్ చెక్‌పోస్టుపై ఆత్మాహుతి దాడి

## 12 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఆరుగురు ఉగ్రవాదులు మృతి

**పెషావర్, నవంబరు 20:** పాకిస్థాన్‌లోని పెషావర్‌లో ఆత్మాహుతి బాంబు దాడుల్లో ఆరుగురు ఉగ్రవాదులు 12 మంది భద్రతా సిబ్బంది చనిపోయారు. పేలుడు సామగ్రి అమర్చిన వాహనాన్ని ఆత్మాహుతి బాంబర్ ఒకజాయింట్ చెక్‌పోస్టులోనికి దూసుకు పోనీయడంతో ఈ ఘోరం జరిగింది. ఖైబర్ ఫఖ్తూన్‌క్వా ప్రావిన్స్‌లో ఈ ఘాతుకానికి ఉగ్రవాదులు పాల్పడినట్లుఆర్మీ ప్రకటించింది. బన్ను జిల్లాలోని మలిఖేల్ ప్రాంతంలోని జాయింట్ చెక్‌పోస్టుపై దాడికి ఉగ్రవాదులు కుట్రలుపన్నారని, అనుకున్నట్లుగానే మందుపాతరలున్న వాహనాన్ని నడుపుతూ ఆర్మీ చెక్‌పోస్టులోకి దూసుకువచ్చారని ఈభారీ పేలుడులో అక్కడ ఉన్న 12 మంది సెక్యూరిటీ సిబ్బంది చనిపోయారన్నారు. ఈ పేలుడుధాటికి అక్కడే ఉన్న ఒక గోడ కూలిపోవడంతోపాటు పరిసరాల్లో ఉన్న మౌలికవసతులను కూడా దెబ్బతీసింది. ఇద్దరు సైనికులు అక్కడే చనిపోగా మరో పది మంది చికిత్సకు తరలిస్తుండగా చనిపోయారు. వెనువెంటనే ప్రతిఘటి స్తూజరిపిన కాల్పుల్లో ఆరుగురు చనిపోయారు. బెలూచిస్తాన్, ఖూబర్ ఫక్తూన్‌క్వా ప్రాదేశికాల్లో ఇటీవలికాలంలో ఉగ్రవాదం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే ఉగ్రవాదం 90శాతం పెరిగిందని మేధావుల సంస్థ ఒకటి ప్రకటించింది.

బెలూచిస్తాన్‌లో మొదలయిన జాయింట్ ఆపరేషన్లే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ప్రధాని షెహబాజ్ షరీఫ్‌మాట్లాడుతూ ఉన్నతస్థాయి కమిటీలో ఈనిర్ణయం తీసుకున్నామని, అనేక మంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ఆర్మీ చీఫ్‌జనరల్ సయ్యద్‌ఆసిమ్‌మునీర్, సీనియర్ అధికారులు సమక్షంలో ఈ నిర్ణయం జరిగిందని, జాయింట్ ఆపరేషన్‌ను నిర్వీర్యంచేయాలనే ఉగ్రమూకలు ఈ దాడిచేసారన్నారు.

# ఏడుజిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

**ఇంఫాల్, నవంబరు 20:** రాష్ట్రంలో నెలకొన్న హింసాత్మక వాతావరణం దృష్ట్యా మొత్తం ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రోజురోజుకూ హింస పెరుగుతున్నందున కఠిన చర్యలు తప్పవని 16నుంచి బంద్ అయిన ఇంటర్నెట్‌సేవలను మరో మూడురోజులపాటు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సంఘవ్యతిరేక శక్తులు ఇంటర్నెట్ సాయంతో విద్వేషాలు ప్రచారంచేసి శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, కాక్చింగ్, బిష్ణుపూర్, తౌబమాల్, చురచాంద్‌పూర్, కాంగ్‌పోక్పి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతాయని వెల్లడించారు. బ్రాడ్‌బాండ్‌తోపాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలనుకూడా రాష్ట్ర యంత్రాంగం సస్పెండ్ చేసింది. అయితే హెల్త్‌కేర్‌సేవలు, విద్యాసంస్థలు ఇతర కార్యాలయాల్లో నెట్‌సేవలు స్తంభించడంతో వీటికి బ్రాడ్‌బాండ్ సేవలను పునరుద్ధరించింది. తాత్కాలిక ఉపశమనం కింద ఉదయం ఐదునుంచి పదిగంటలవరకూ కర్ఫ్యూను సడలించింది.

మణిపూర్‌లో ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లు దగ్ధంచేసి ధ్వంసంచేయడం, లూటీలకు పాల్పడటంతో ప్రభుత్వం అనివార్యమైన చర్యలు చేపట్టింది. కర్ఫ్యూ సడలింపుల వేళల్లో బారులు తీరిన క్యూలు పెట్రోలు పంపులవద్ద కనిపించాయి. నిత్యావసర వస్తువుల కొనుగోలు కేంద్రాలవద్ద కూడా క్యూలలో నిలుచుని ఉన్న ప్రజలు కనిపించారు. విద్యాసంస్థలు మూసివేసారు. ఆర్మీ, పారామిలిటరీ, పోలీసులు కీలకప్రాంతాల్లో మొహరించారు.

# పెళ్లికి నిరాకరించిందని టీచర్ హత్య

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులో ఘోరం జరిగింది. తంజావూర్‌జిల్లాలో 26 ఏళ్ల స్కూల్ టీచర్ రమణి హత్యకు గురయింది. 30 ఏళ్ల మదన్ అనేవ్యక్తి ఆమెను హతమార్చాడు. వివరాల్లోకివెళితే మల్లీపట్టణం ప్రభుత్వ స్కూలులో రమణి టీచర్‌గాపనిచేస్తోంది. ఇటీవలే రమణి మదన్ కుటుంబసభ్యులు పెళ్లికోసం చర్చలు జరిపారు. కానీ పెళ్లిప్రతిపాదనలను రమణి నిరాకరించింది. దీనితో ఆవేశానికి గురయిన మదన్ ఆమెపై అటాక్‌చేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యక్తిగత కక్షతోనే మదన్ దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్టుచేసిన పోలీసులు ఆతడిని ప్రశ్నిస్తున్నారు. మెడపై తీవ్ర గాయాలయిన రమణిని ఆసుపత్రికి తరలించారు. కానీ ఆమెమార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. పెళ్లికి రమణి నిరాకరించడంతో ఆమె స్కూలుకు వెళ్లిన మదన్‌తన చేతుల్లో ఉన్న పదునైన ఆయుధంతో మెడపై దాడిచేసాడు.

# సంచిలో చుట్టిపడేసిన దళితయువతి మృతదేహం



## బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్య చిచ్చు

**లక్నో, నవంబరు 20:** రాష్ట్రంలోని కర్హాల్ నియోజకవర్గంలో సంచిలో చుట్టిపడేసిన ఒకదళిత యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఉప ఎన్నిక సమయంలో ఈయువతి మృతి ఇపుడు బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యచిచ్చు రేపింది. యువతి తండ్రి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేసి ప్రశాంత్‌యాదవ్, మోహన్ కథేరియా అనే ఇద్దరునాయకులను అరెస్టుచేసారు. వీరిద్దరే తన కుమార్తెను హత్యచేసారని ఆమె బిజెపికి ఓటు వేయాలనుకుంటే వీరంతా వచ్చి సైకిల్‌కు వేయాలని ఒత్తిడిచేసారని, ఆమె వేయనని చెప్పిందని బిజెపి వల్లనే తనకు పిఎం ఆవాస్‌యోజనలో ఇల్లు వచ్చిందని అందుకు తాను బిజెపికే ఓటువేస్తానని చెప్పడం ఈ నేతలకు నచ్చలేదని అందుకే తన కుమార్తెను హత్యచేసారన్నారు. ఈ యువతి మృతి ఉప ఎన్నికల పుణ్యమా అని బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యఅగ్గిరాజుకుంది. సమాజ్‌వాది పార్టీ నాయకుడు ప్రశాంత్‌యాదవ్ ఆతడి అనుయాయులు దారుణంగా ఒక దళిత బిడ్డను హత్యచేసారని, సైకిల్‌కు ఓటువేయలేదనే హత్యయు పాల్పడినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి వెల్లడించారు.

సీనియర్ సమాజ్‌వాది పార్టీ నాయకులు,పార్టీ కర్హాల్ అభ్యర్థి తేజ్‌ప్రతాప్ యాదవ్‌లు మాట్లాడుతూ ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరగాలని ఎక్స్‌లో పోస్టుపెట్టారు. నిందితులు ఎవరైనా సరే కఠిన శిక్ష పడాల్సిందేనని అన్నారు. యుపిలో తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలకు నేడు ఉప ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఈ హత్య వివాదం రెండుపార్టీల్లో తీవ్రస్థాయి విమర్శలకు తావిచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నిక కావడం,మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ కర్హాల్ నియోజకవర్గంనుంచి గతంలో ఎన్నికయి తర్వాత లోక్‌సభకు కన్నౌజ్‌నుంచి ఎన్నికవడం జరిగింది. తాజాగా జరిగిన ఈ హత్యోదంతం ఇపుడు కర్హాలోనేకావడంతో బిజెపికి అస్త్రం లభించినట్లయింది. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రాకుండా ఓటర్లు అడ్డుకుంటున్నారని సమాజ్‌వాదినేత అఖిలేష్ యాదవ్ విమర్శిస్తూవచ్చారు. అయితే బిజెపి కూడా ఇందుకుప్రతిగా నియోజకవర్గంలో ఓటమి భయంతోనే ఈవిమర్శలుచేస్తోందని ఆరోపించింది.

# ఎగ్జిట్‌పోల్స్ చర్చల్లో పాల్గొనని కాంగ్రెస్



**ముంబయి, నవంబరు 20:** మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే మహారాష్ట్రలో 45 శాతానికి పైగా ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. నేటి సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో తాము పాల్గొడంలేదంటూ పార్టీ సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 288 నియోజకవర్గాలున్న మహారాష్ట్రలో ఒకే విడతలో నేడు పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 45.53 శాతం పోలింగ్ నమోదైంది.

మరోవైపు, జార్ఖండ్‌లో 61.47 శాతం ఓటింగ్ జరిగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకుసినీ, క్రీడా సెలబ్రిటీలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ ప్రముఖులు అక్షయ్‌కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా, సైఫ్‌అలీఖాన్, కరీనా కపూర్, రకుల్‌ప్రీత్‌సింగ్ దంపతులు, సంగీత దర్శకుడు శంకర్ మహ దేవన్, నటి ట్వింకిల్ ఖన్నా, శ్రద్ధాకపూర్ సహా పలువురు ప్రముఖులు ఓటు వేశారు. ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవడం అందరి బాధ్యత అంటూ స్ఫూర్తి నింపారు. కాగా కాసేపట్లో పోలింగ్ పూర్తయి ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ చర్చల్లో పాల్గొనడం లేదని తెలుస్తోంది.

## ట్రాఫిక్ నియంత్రించడంలో
# పోలీసులు వైఫల్యం
### ఇబ్బందులు పడుతున్న రోగులు

అగనంపూడి, నవంబర్, 20, ప్రభాతవార్త



అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా తోపుడు బళ్ళు ద్విచక్రవాహనాలు అడ్డంగా పార్క్ చయడం వల్ల రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ నియంత్రించవలసిన అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. నిత్యం ఆంజనేయస్వామి సిగ్నల్ వద్ద వాహనదారులపై కేసులు పెట్టే శ్రద్ధ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలుపుదల చేస్తున్న బుధవారం సంతపుడు రొడ్డుపై తోపుడు బండ్లు వ్యాపారాల వల్ల అగనంపూడి ఆసుపత్రికి వచ్చే రోగులకు అనేక ఇబ్బందులు గురవుతున్నారు.అగనంపూడి ట్రాఫిక్ సమస్యకు మూల కారణంగా తయారువుతున్నాయి. కౌన్సిలింగ్ ఇవ్వడంలో అధికారులు విఫలమయ్యారు సాయంత్రం వేళలో అగనంపూడి మెయిన్ రహదారులు లో ట్రాఫిక్ అధికారుల చొరవ చూపి అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి ముందున ట్రాఫిక్ సమస్య, అగనంపూడి మెయిన్‌రోడ్డు సాయంత్రం వేళలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

## వాంబే కాలనీలో టీడీపీ సభ్యత్వం నమోదు

మధురవాడ, నవంబర్, 20, ప్రభాతవార్త



వాంబే కాలనీలో తెలుగుదశంపార్టీ సభ్యత్వం మెఉదలుపెట్టి సరిగ్గా నేటికీ 20సంవత్సరాలు వసంతోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం వాంబే కాలనీలో 12345 బ్లాక్ ల దగ్గర పార్టీ సభ్యత్వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెవెంత్ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ వెంకట్రావు వార్డు ప్రధాన కార్యదర్శి కానూరు అచ్చుతరావు రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి జేపీ రాజు వాంబే కాలనీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శంకర్ కొమర కోటేశ్వరరావు సత్యవతి పిన్నింటిమురళి కొమర రామారావు, గుడివాడ విజయ్ ఎన్ వెంకటరమణ బమ్మిడి బుచ్చయ్య వై రాము తదితరులు పాల్గొన్నారు.

## హెర్ఫ్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ప్రొఫెసర్ డా.విష్ణుచైతన్యకు అభినందనలు

మధురవాడ, నవంబర్, 20, ప్రభాతవార్త



గాయిత్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ టెక్నాలజీ రెస్పిరేటరీ మెద్యూసిన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణు చైతన్య ప్రతిష్టాత్మకమైన యూరోపియన్ రెస్పిరేటరీ సొసైటీ నిర్వహించిన హెర్ఫ్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. విజయం సాధించిన డాక్టర్ విష్ణు చైతన్యను మేనేజ్‌మెంట్, డీన్ ఎన్ సుబ్బారావు , సిబ్బంది ఆయన ను అభినందించారు.

## అణుశక్తిపై అవగాహన కోసం ఆటమ్ ఆన్ వీల్స్ ప్రారంభం

విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ అటామిక్‌ఎనర్జీ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అణుశక్తి ప్రయెఆజనాలు సామాజిక ఉపయెఆగాల గురించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు భారతదేశంలో అణువిద్యుత్ కర్మాగారాలను సురక్షితంగా నిర్వహించడం గురించి ప్రజలకు తెలియజేసేందుకు భారతదేశంలో అణువిద్యుత్ కర్మాగారాలును సురక్షితంగా నిర్వహించడం గురించి ప్రజలకు తెలియజేసేందుకు భారతదేశ వ్యాప్తంగా వరుసగా అనేక ప్రచారాలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆటమ్ ఆన్ వీల్స్ అనే ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రచారాలను ప్రారంభించారు. శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎన్పీసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అమితేష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ విద్యార్థులకు రేడియేషన్ అణువ్యర్థాల నిర్వహణ రక్షణ గురించి లోతుగా తదితర వాటితో సహా అణువిద్యుత్ వివిధ అంశాల గురించి వివరించారు. అన్ని సోర్సులు విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ గురించి అణువిద్యుత్తును క్లీన్ గ్రీన్ సురక్షితమైన సుస్థిరమైన విధానంలో ఉత్పత్తి చేసే ప్రక్రియ గురించి తెలిపారు. ప్రజల్లో అణుశక్తి గురించి చైతన్యాన్ని పెంచేందుకు ఎన్‌పిసిఐఎల్ చేసిన కృషిని ఆ సంస్థ కోవాడ ప్రాజెక్టు హెడ్ రవికుమార్ బళ్ళ వివరించారు. రానున్న 3నెలల్లో శ్రీకాకుళం జిల్లాలోని కోవాడలో నెలకొల్పబోతున్న ఆటామిక్ పవర్ ప్రాజెక్ట్&పరిసర గ్రామాల్లోని పంచాయితీ భవన్, స్కూళ్ళు ఆసుపత్రులు కమ్యూనిటీ సెంటర్ తాలుకా భవన్‌లాంటి ముఖ్యమైన ప్రదేశాలను ఈ మెఉబైల్ ఎగ్జిబిషన్ బస్సు కవర్ చేస్తుందని అణుశక్తి వివిధ అంశాలను ప్రజలకు వివరిస్తుందని కళాశాల ప్రిన్సిపల్‌ఎన్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన ఏజిస్ వోపాక్

విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త

ఏజిస్ లాజిస్టిక్స్ లిమిటెడ్ కంపెనీ మెటీరియల్ అనుబంధ సంస్థ అయిన ఏజిస్ వోపాక్ టెర్మినల్స్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ కోసం సెబి వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) ని దాఖలు చేసింది. ఏజిస్ వోపాక్‌టెర్మినల్స్ లిమిటెడ్ జూన్ 30 2024 నాటిఇ లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ , లిక్విడ్ ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం పరంగా అతిపెద్ద భారతీయ మూడవ పక్ష యాజమాని ట్యాంక్ స్టోరేజ్ టెర్మినల్స్ ఆపరేటర్ గా వుంది ముఖ విలువ రూ.10 యెఆక్క తాజా ఇష్యుని కలిగి ఉంటుంది. దీని మెఉత్తం 3,500 కోట్లు ఇష్యు , అవసరమైన ఆమెఆదాలు మార్కెట్ పరిస్థితులకు లోబడి చేపట్టబడుతుంది.

## విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి అంతా కృషి చేయాలి



గాజువాక, నవంబర్, 20, ప్రభాతవార్త

విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ,పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, రాజకీయవేత్తలు అంతా కలిసికట్టుగా పనిచేయాలని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రజా సంబంధాల అధికారి కె వి ఎల్ నరసింహం (కాళీ)అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- విద్య అనేది భవిష్యత్తుకు మనం పెట్టే పెట్టుబడి అని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న హెచ్.పి. సి.ఎల్. సీనియర్ అధికారి సుమన్ కుమార్ మాట్లాడుతూ- విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. సమావేశంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ- విద్య జీవితానికి, సమాజానికి వెలుగునిస్తుందని అన్నారు. సమావేశానికి గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ అధ్యక్షత వహించి, గత వారం రోజులుగా చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి. ఎస్. భాగ్యలక్ష్మి , సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి, మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రముఖ కవి కె.సత్తిరాజు, అధ్యాపకులు, విద్యార్థులు హెచ్.పి. సి.ఎల్. అధికారులను నిర్వాహకులను ఘనంగా సన్మానించారు.

## మంచి పుస్తకం పది మంది మిత్రులతో సమానం

ఆనందపురం, నవంబర్, 20, ప్రభాతవార్త



ఒక మంచి పుస్తకం పది మిత్రులతో సమానమని ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి చెప్పారు. ఆనందపురం శాఖ గ్రంథాలయంలో బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ చందక లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రజలు గ్రంథాలయసేవలను వినయోగించు కోవాలని ఈ సందర్భంగా కోరారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కే.ఎర్రమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కొట్యాడ రమా రెడ్డిబాబు, చందక సూరిబాబు, కొట్యాడ సత్యమూర్తి, శ్రీనాధు నారాయణ రావు, కొట్యాడ రెడ్డిబాబు గారు, కర్రోతు సత్యనారాయణ, బి. ముత్యాల నాయుడు, గ్రంథాలయాధికారి బీవీఎస్ అప్పారావు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ కార్మికులకు తక్షణం వేతనాలను చెల్లించాలి

గాజువాక, నవంబర్, 20, ప్రభాతవార్త




జీతాలు రాక గత రెండు నెలల నుంచి ఇబ్బంది పడుతున్న విశాఖ ఉక్కు ఉద్యోగుల కుటుంబ సభ్యులు పిల్లలతో సహా రోడ్డెక్కారు. ఉద్యోగులకు జీతాలు క్రమం తప్పకుండా చెల్లించాలని కోరుతూ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో బుధవారం అమరవీరుల క్యాండిల్ పార్క్ జంక్షన్ నుంచి వెంకటేశ్వర టెంపుల్ వరకు క్యోత్తులతో ర్యాలీ నిర్వహించారు. తిరిగి హిల్ టాప్ గస్ట్ హౌస్ వద్ద సమావేశం జరిగింది. స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వలన అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,బ్యాంకు ఇఎంఐలు కట్టడం కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మంచి భవిష్యత్తు ఉంటుందని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగంలో చేరిన యువకులు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను వదిలి వెళ్ళిపోవాలని చూస్తున్నారని వాపోయారు. ఉద్యోగులకు తక్షణమే జీతాలు చెల్లించాలి లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తాం అని హెచ్చ రించారు. స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో నడిపితే తప్పకుండా లాభాలు వస్తాయని స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి లేదా సెయిల్ లో కలపాలని డిమాండ్ చేసారు. తక్షణమే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి స్టీల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యం తో నడిపించాల, స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో కలిపే విధంగా మోడీ ని ఒప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల కుటుంబ సభ్యులు పీ శిరీష ఎన్ భారతి ,ఎం నవ్య ,సుజాత, వరలక్ష్మి, లక్ష్మి, సుభాషిణి, వేణు తదితరులు మాట్లాడారు. వీరికి మద్దతుగా ఉక్కు నగరం వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జె అయోధ్య రామ్,యు రామస్వామి, వైటి దాస్ తోపాటు అనేకమంది కార్మికులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయిలకు జీవిత ఖైదు, జరిమానా విధింపు
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంచలన తీర్పు

ఆనందపురం, నవంబర్, 20, ప్రభాతవార్త

వివాహేతర సంబంధం నేపథ్యంలో ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో ముద్దాయిలకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ విశాఖపట్నం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సంచలన తీర్పునిచ్చారు. జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా మోదవలస గ్రామానికి చెందిన బాడితబోయిన రాములప్పడకు, విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కురపల్లి గ్రామానికి చెందిన నరసయ్యమ్మతో 2008లో వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. ఇదిలా ఉండగా ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామంలో ఉంటున్న తన అక్క కొడుకు అయిన గండిబోయిన అప్పలరాజుతో నరసయ్యమ్మ వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. దీంతో రాములప్పుడు నరసయ్యమ్మ దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇదిలా ఉండగా 2018 ఫిబ్రవరి 13న శివరాత్రి పండుగను పురస్కరించుకొని నరసయ్యమ్మ తన పిల్లలతో గొట్టిపల్లి వెళ్ళింది. నరసయ్య భర్త రాములప్పుడు కూడా తన పని ముగించుకొని అదే రోజు రాత్రి గొట్టిపల్లి వెళ్ళాడు. రాములప్పుడు తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని తలచిన నరసయ్యమ్మ, అప్పలరాజులు రాములప్పడను చంపడానికి పథక రచన చేశారు. ఈ నేపథ్యంలో అప్పలరాజు తన తమ్ముడు ఎల్లారావుతో కలిసి కుట్ర పన్నాడు. వారిద్దరూ కలిసి మందు తాగుదామని రాములప్పడను నమ్మించి ఊరి చివర గల మామిడి తోటలోకి తీసుకుని వెళ్లారు. అక్కడ అందరూ మద్యం సేవించిన అనంతరం రాములప్పుడుతో అప్పలరాజు, ఎల్లారావు గొడవపడి కర్రలు, చేతులతో కొట్టి అతనని చంపేశారు. అనంతరం ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని నరసయ్యమ్మకు తెలియజేశారు. దీంతో ఆ ముగ్గురు ఒక ఆటోలో మామిడి తోట వద్దకు వెళ్లి రాములప్పుడు శవాన్ని ఆటోలో వేసుకుని రాములప్పుడు స్వగ్రామమైన మోదవలసల గల అతను ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి శవాన్ని అక్కడ వదిలేసి ముగ్గురూ పరారయ్యారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న రాములప్పుడు తమ్ముడు బాడితబోయిన గౌరి ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు విచారణ జరిపిన ఆనందపురం పోలీసులు చార్జిషీట్ ఫైల్ చేసి సాక్షాధారాలతో కేసును కోర్టుకు సమర్పించారు. ఈ మేరకు పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాండ్రేగుల జగదీశ్వరరావు వాదనలు వినిపించగా నిందితులపై పెట్టిన కేసు రుజువైంది. ఈ మేరకు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ గండిబోయిన అప్పలరాజు కు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.1,20,000 వేల జరిమానా, బాడితబోయిన నరసయ్యమ్మకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష రూ.60,000 జరిమానా విధించారు. జరిమానాలో రూ.1,50,000 మృతుడు పిల్లలకు నష్టపరిహారం కింద అందజేయాలని, మృతుని పిల్లల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ముగ్గురు నిందితులలో గండిబోయిన ఎల్లారావు సంఘటన జరిగిన నాటికి మైనర్ కావడంతో మూడు సవత్సరాల శిక్ష విధిస్తూ 2022లోనే అతనిని జువైనల్ కోర్టుకు తరలించారు.

## ఈథనాల్, హైడ్రోజన్ బయోఫ్యూయల్స్ పురోగతే లక్ష్యం

జగదాంబ, నవంబర్, 20, ప్రభాతవార్త

జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త : ఈథనాల్, హైడ్రోజన్, బయోఫ్యూయల్స్ పురోగతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. బెంగుళూరులో సెంటర్ ఫర్ హై టెక్నాలజీ (సీహెచ్టీ) ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇండియన్ ఆయిల్) సహకారంతో నిర్వహిస్తున్న 'ఎనర్జీ టెక్నాలజీ మీట్ (ఈటీఎం) 2024' ను మంత్రి ప్రారంభించారు. ఈ ఈవెంట్ 12వ తేదీన ప్రారంభమైంది. 14వ తేదీన ముగియనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పురోగతి ద్వారా 'వికసిత భారత్'కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మన దేశ ఎనర్జీ డిమాండ్ 2047 నాటికి రెట్టింపు అవుతుందన్నారు. రాబోయే రెండు దశాబ్దాల్లో భారతదేశం నుంచి మాత్రమే 25 శాతం వృద్ధి డిమాండ్ ఉంటుందన్నారు. నికర జీరో లక్ష్యాలను సాధించడంలో చురుకుగా ఉన్న చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు), ప్రైవేట్ ఇంధన కంపెనీలను ప్రశంసించారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త



పెందుర్తి గ్రంథాలయంలో వారం రోజులు పాటు జరుగుతున్న వారోత్సవాలు ముగిసాయి వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ముగింపు వేడుకలలో బహుమతులు అందజేశారని స్థానిక గ్రంథాలయ అధికారిని సూర్యకళ తెలియజేశారు విద్యార్థులతో పాటు నిరుద్యోగులకు గ్రంథాలయ ఉపయోగాలు పై అవగాహన కల్పించామని చెప్పారు నిరుద్యోగులకు విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంటాయని వివరించారు

## తుంగ్లం నుంచి భద్రాచలం వరకు పాదయాత్ర
### చంద్రబాబుకోసం మొక్కు తీర్చుకున్న కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి

గాజువాక, నవంబర్, 20, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్ 9వ తేదీన అక్రమంగా అరెస్ట్ చేసిన ప్రతిపక్ష నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారం చేబడితే భద్రాచలం వరకు పాదయాత్ర చేసి తన మొక్కు తీర్చుకుంటానని ఆ భద్రాచల రాముడికి మొక్కుకున్నానని జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి అన్నారు. రాముని కోరుకున్న విధంగానే స్వామివారి కరుణించి తమ అధినేత నారా చంద్రబాబునాయుడు ను జైలు నుండి విడుదల చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ని చేశారని అందుకే స్వామి వారి జన్మ నక్షత్రం పునర్వసు బుధవారం తమ స్వగ్రామం తుంగ్లం గ్రామం నుండి భద్రాచలం వరకు పాదయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. తలపెట్టిన ఈ పాదయాత్ర ఎటువంటి ఇబ్బంది కలకుండా సంపూర్ణం కావాలని ఆ శ్రీరామచంద్ర ప్రభుని ఆంజనేయస్వామిని వేడుకున్నాను అన్నారు. వైసిపి ప్రభుత్వం అరెస్టు చేసిన చంద్రబాబు నాయుడు అరెస్టును అక్రమ అరెస్టుగా ఖండిస్తూ వారం రోజులు పాటు నల్ల వస్త్రాలు ధరించి నిరసన తెలిపామని అలాగే ఉపవాసాలు కూడా చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో యువతతో పాటు అయ్యప్ప స్వామి భక్తులు భవానీ భక్తులు శివ భక్తులు పాల్గొని కాకి గోవింద్ రెడ్డి తలపెట్టిన ఈ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు.

## ఐఐఎం సిబ్బంది ఆనందపురం గ్రంథాలయం సందర్శన



ఆనందపురం, నవంబర్, 20, ప్రభాతవార్త

ఆనందపురం శాఖా గ్రంధాల యాన్ని విశాఖ ఐ ఐ ఎం (ఇండియన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్, విశాఖపట్నం) గ్రంధాలయ సిబ్బంది బుధవారం సందర్శించారు. గ్రంధాలయం లో పుస్తకాల అమరిక, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు ఈ సందర్భంగా ఆనందపురం శాఖా గ్రంధాలయం అధికారి బి వి ఎస్ అప్పారావు కు 11 ఇంగ్లీష్ పుస్తకాలను బహుకరించారు. గ్రంధాలయాన్ని సందర్శించిన వారిలో సీనియర్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ విఘ్నేష్, జూనియర్ సూపరింటెండెంట్ పి.ఇందు, లైబ్రరీ అసిస్టెంట్ లు ఎస్.స్వాతి, వి. శ్రీను,బి కనక మహేశ్వరి పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆహార పొట్లాలు పంపండి



ఆరిలోవ, నవంబర్, 20, ప్రభాతవార్త

స్థానిక పదో వార్డ్ పరిధిలో గల శాంతినగర్ లో ఉన్న శ్రీ శక్తి గణేష్ ఆలయంలో శ్రీ సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. వారంలో ప్రతి బుధవారం వృద్ధులు ఆకలి తీర్చేందుకు ఆహార పొట్లాలు అందజేస్తున్నామని, ఈ యొక్క సేవా కార్యక్రమానికి శివ సాయి ఫర్నిచర్స్ మురళి, దుర్గ అయ్యప్ప సహాయ సహకారాలతో దిగ్విజయంగా వృద్ధులకు సాయం చేస్తున్నట్లు సిద్ధార్థ యూత్ తెలిపారు.

## ప్రభుత్వ బాలుర గృహంలో ఘనంగా ముగిసిన బాలల వారోత్సవాలు
### ముఖ్య అతిధిగా నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి

ఆరిలోవ, నవంబర్, 20, ప్రభాతవార్త




బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం దీన్ దయాల్ పురం లో గల ప్రభుత్వ బాలుర గృహంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పోలీస్ కమిషనర్ బాగ్చి పాల్గొని బాలుర యోగక్షేమలపై ఆరా తీసి, వారికి నచ్చిన విద్యలో రాణించేలా ప్రోత్సహించాలని, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూపరిండెంట్ రమణకు సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అవలంబించడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోగలమని విద్యార్థిలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రజహిత రామేశ్వరి, చైల్డ్ రైట్స్ మెంబెర్ గొండు సీతారాం తదితరులు పాల్గున్నారు.అక్కడే ఉన్న మరో బాలుర పరిశీలన గృహంలో జరిగిన బాలల వారోత్సవ ముగింపు కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషమ్మ, ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మెంబర్ గొండు సీతారాం,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వినయ్ గాంధీ,రోటరీ క్లబ్ డైరెక్టర్ సుమన, ఐసిఐసిఐ మాజీ చీఫ్ మేనేజర్ మణిమాల పాల్గొని బాలల హక్కుల గురించి, వాటి సంరక్షణపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారు.బాలల ఆరోగ్యంపై పూర్తిస్థాయి దృష్టి పెట్టి వారిని సంరక్షించాలని సూచించారు.న్యాయ సంబంధిత అవగాహనకు సంబంధించిన అంశాలను బాలురకు వివరించారు. ఈ కార్యక్రమం పరిశీలనా గృహ సూపరిండెంటెంట్ వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడింది. అనంతరం హెూమ్ లోని పిల్లలకు మిఠాయి పంపిణీ చేశారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



మాధవదార, నవంబర్, 20, ప్రభాతవార్త

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జీవీఎంసీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వసంత కుమారి అన్నారు. మురళి నగర్ గ్రంథాలయంలో వారం రోజులు పాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు ముగిసాయి. స్థానిక లైబ్రేరియన్ పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో వసంత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయాల్లో గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు చదవాలన్నారు.అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## విశాఖపట్నంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు పటిష్ట చర్యలు

విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త



విశాఖపట్నంలో ట్రాఫిక్ రద్దీ పెరిగిందని మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. నగరంలో 11 జంక్షన్ల వద్ద పాదచారుల క్రాసింగ్ అవసరాన్ని గుర్తించామన్నారు. మరో 11 జంక్షన్లలో కొత్త ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటును ప్రతిపాదించినట్లు ఆమె స్పష్టం చేశారు. జీవీఎంసీ, ఎన్ హెచ్ ఏ అధికారుల ద్వారా విశాఖపట్నంలోని గుంతల రోడ్లను పూడ్చేందుకు, మరమ్మతుల దిశగా కసరత్తు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కప్పరాడ, మురళీనగర్ , రామాపురం, కొమ్మాది, చంద్రంపాళెం, పాతగాజువాక, సింహాచలం, ఆర్టీసీ బస్టాండ్ ల దగ్గర ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్లైఓవర్ ల ఏర్పాటు సహా సిగ్నల్ పాటించని వారిని గుర్తించేందుకు 74 సీసీ కెమెరాలను సైతం ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. భారీ వాహనాలు రాత్రివేళ మాత్రమే అనుమతించే చర్యలు కూడా చేపడుతున్నామన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం



ఆనందపురం, నవంబర్, 20, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని ముచర్ల పంచాయితి గొంపవానిపాలెంలో ఓ వ్యక్తి మృతి చెందగా దాత ఆర్థిక సాయం చేశారు. టీడీపీ కార్యకర్త గొంప రమణ ఇటీవల గుండె పోటుతో మరణించాడు. వారిది పేద కుటుంభం కావడంతో మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోసు (బోసుబాబు) రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లెంక అప్పలనారాయణ, శివ, అప్పల రమణ పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో భారీ వృక్షం
### రాకపోకలకు అంతరాయం

ఆనందపురం, నవంబర్, 20, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని వెల్లంకి పంచాయితి గారి పేట వద్ద రోడ్డు మధ్యలో ఉన్న భారీ వృక్షం ప్రమాదకరంగా మారింది. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భీమిలి – నర్సీపట్నం రోడ్డు నుంచి గారిపేట వెళ్ళడానికి సిమ్మెంట్ రోడ్డు నిర్మించారు. కాగా తారు రోడ్డు ని ఆనుకొని సిమెంట్ రోడ్డుకు మధ్యలో భారీ వృక్షం ఉంది. దాన్ని తొలగించి కుండానే రోడ్డుని నిర్మించేసారు. దాని వలన గ్రామంలోకి వాహనాలు వెళ్ళ లేని పరిస్థితి నెలకొంది. రాత్రి వేళ వాహనాలు చెట్టుని ఢీకొని పలు ప్రమాదాలు జరిగాయి. అలాగే వృక్షం కూడా ఎండి పోతోంది . దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకు వస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గారిపేట వాసులు కోరుతున్నారు.

## మాధవదారలో ఇసుకనిల్వలు..



మాధవదార, నవంబర్, 20, ప్రభాతవార్త

స్థానిక 49 50, 51 వార్డుల్లో పలు ప్రాంతాల్లో పుష్కలంగా ఇసుక అక్రమ నిల్వలు దర్శనమిస్తున్నాయి. వాస్తవానికి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం పక్కదారి పడుతుందని ఇదో పెద్ద ఉదాహరణ. నిజమైన నిర్మాణదారులకు ఇసుక లభ్యం కావడం గగనం అయిపోతుంది. మాధవధార, మురళి నగర్, మాధవదారుడా కాలనీ, కళింగ నగర్, ఎన్ జి ఓ ఎస్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇసుక నిల్వలు ప్రైవేట్ వ్యక్తులు చేతుల్లో ఉండడం గమనార్హం. ఇసుక పొందాలంటే ఆన్లైన్లో అప్లై చేసి పొందడం ఒక మార్గము, అందుకు విరుద్ధంగా ఇక్కడ నిల్వలో ఉండడం గమనార్హం. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలన నిర్మాణదారులు అధిక ధరలు చెల్లించి ఇసుక కొనుగోలు చేస్తున్నట్లు పలువురు ప్రభాతవార్త ముందు వాపోయారు. గత వైసీపీ ప్రభుత్వం ఇసుక విధానంలో లభ్యమయ్యే డబ్బులకే ప్రస్తుతం ఇసుక లభిస్తుందని పలువురు బిల్డర్ పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం యంత్రాంగం జోక్యం చేసుకొని నిజమైన నిర్మాణదారులకు ఇసుక అంది విధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

## నవంబర్ 25లోగా బూత్ కమిటీల ప్రక్రియ పూర్తి చేయాలి

గాజువాక, నవంబర్, 20, ప్రభాతవార్త :



గాజువాక కుంచమాంబ కోలనీలో బిజెపి కార్యాలయంలో బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం బుధవారం జరిగింది. పాతగాజువాక మండల బిజెపి సంస్థాగత ఎన్నికల అధికారిగా సీనియర్ నాయకులు నాతయ్యపాలెం మండల అధ్యక్షులు కానూరు అప్పలరాజు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. గౌరవ అతిదులుగా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఉత్తరాంధ్రా ఇంచార్జ్ కట్టా పద్మ పాల్గొన్నారు. నవంబరు 25లోగా బూత్ కమిటీలు 32 మందితో పూర్తి చేయాలని అన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. ప్రతి బూత్ లో ముగ్గురు మహిళలు ఒక ఎస్ సి ఒక ఎస్ టి బిసి లకు అవకాశం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పావని ,సుబ్బరాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుసేవా కేంద్రాలలో విత్తనాలు సిద్ధం

ఆనందపురం, నవంబర్, 20, ప్రభాతవార్త

మండలంలోని వివిధ రైతు సేవా కేంద్రాలలో రాగులు(చోడి ), మినప విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ తెలిపారు. మినప విత్తనాలు 4 కిలోలు ప్యాకెట్ రూ.400, రాగి విత్తనాలు (చోడి) 4 కిలోలు ప్యాకెట్ రూ.150 చొప్పున లభ్య మవుతాయని కావలిసిన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్ర దించాలి వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ కోరారు.

## రేపు విద్యుత్ సరఫరాలో ఏర్పడనున్న అంతరాయం

మాధవదార, నవంబర్, 20, ప్రభాతవార్త

నవంబర్ 22వతేది నాడు శుక్రవారం ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కేవి ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో నిర్వహణ పనుల నిమిత్తం,చెట్లు కొట్టడం పనుల వలన శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ – 2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార ఉడా కాలనీ,ఈస్ట్ పార్క్ ఏరియా, మాధవస్వామి గుడి రోడ్డు, గడ్డప ఎంక్లేవ్, కళింగ నగర్,అంబేద్కర్ నగర్, సాయి నగర్,జాకీర్ హుస్సేన్ నగర్, పార్వతి నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

vsp vaarttha edition 22.11.2024_vsp vaarttha edition 22.11.2024.qxd 11/20/2024 10:55 PM Page 2




## అమెరికన్ వీసా కోసం దళారులను నమ్మకండి


గీతంలో యు.ఎస్ కాన్సులేట్ అధికారులు

వివరాలు 8లో..



## షరీఫ్‌కు అభినందనలు

వివరాలు 8లో..

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

గురువారం 21 నవంబర్ 2024

7




## ఆయుష్ హాస్పటల్ వద్ద నీటి బోరు పనులు ప్రారంభం

వివరాలు 8లో..



## ఫార్మా కంపెనీలకు

# నీటి గండం..

- ఐదు రోజులుగా నీటి సరఫరా బంద్
- ఏపీఐఐసీ నిర్వాకంపై ఫార్మా కంపెనీల ఆగ్రహం
- ఇన్చార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ హామీలు ఏవీ?

**అనకాపల్లి, నవంబర్, 20, ప్రభాతవార్త**

పాపం జిల్లాలో ఉన్న ఫార్మా కంపెనీలకు ఇప్పటివరకూ వరకూహో అగ్ని గండం వెంటాడేది. తాజాగా ఏపీఐఐసీ పుణ్యమా అని నీటి గండం తోడైంది. ఒక కంపెనీకి ఒకరోజు నీటి సరఫరా నిలిచిపోతే ఆ ప్రభావం ప్రొడక్షన్ పై పడుతుంది. ఉత్పత్తి పడిపోతుంది. అటువంటిది ఐదురోజులు నీటి సరఫరా లేకపోవడం ఏపీఐఐసీ పని తీరుకు అద్దం పడుతుంది. నీటి సరఫరా బంద్ అవడంతో పరవాడ, అచ్యుతాపురం ఫార్మా కంపెనీలు ప్రైవేటు వాటర్ ట్యాంకుల ద్వారా పది శాతం నష్టాన్ని నివారించుకోగలిగారు. మిగిలిన నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారు? నీటి సరఫరా లేకపోవడంతో అన్ని ఫార్మా కంపెనీలలో ఉత్పత్తి నిలిచిపోయింది. ఇటీవల

- వార్త 8లో..






# విశాఖ విమానాశ్రయం.. గాలికి...

- అంతర్జాతీయ స్థాయి అయినా పట్టించుకునే దిక్కు లేదు
- కార్గో కస్టోడియన్ మూతపడి మూడేళ్లు
- హైదరాబాద్, చెన్నైలకు తరలిపోతున్న ఆదాయం
- కేంద్ర విమానయాన మంత్రి కింజరాపుపై ఆశలు

మిగిలింది 8లో..



## అల్లూరి జిల్లా మన్యంలో.. గజగజ

పంజా విసురుతున్న చలి పులి
మన్యంలో తగ్గుతున్న ఉష్ణోగ్రత:

వివరాలు 8లో..

## తారుమారైన డాక్యుమెంట్లు.. కేసు నమోదు...



ఇరువురు అరెస్ట్..
అక్రమ రిజిస్ట్రేషన్లపై పోలీసు ఆరా..!

8 లో



## సాగర్ తీరంలో నేవీ హెలికాప్టర్

8 లో

## విశాఖ సెంట్రల్ జైల్లో ..

# గంజాయి కలకలం

కాసుల కోసం కక్కుర్తి పడి
ఖైదీలకు గంజాయి అందజేత
మెయిన్ గేటు వద్ద తనిఖీలతో
బయటపడిన వైనం





8 లో

## ఇళ్ల నిర్మాణాల పనుల్లో అలసత్వం వహిస్తే..

# కఠిన చర్యలు

అధికారులను ఆదేశించిన
జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనుల్లో మరింత పురోగతి సాధించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

- మిగతా 8 లో..



## ఫే అండ్ ప్లే కాన్సెప్ట్‌ను పూర్తిగా రద్దు చేయాలి

క్రీడలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే సుందరపు గళం

8 లో..

# మరో మైలురాయిని సాధించిన విశాఖ పోర్టు..



**విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త**

2024-25 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ ప్రత్యేక నౌకలను సమర్థవంతంగా నిర్వహించి ప్రత్యేక మైలురాళ్లను సాధించింది. విమానవాహక నౌక ఐఎంఎస్ విక్రాంత్ తోపాటు ప్రపంచంలో అత్యుత్తమ క్రూజ్ షిప్ "ది వరల్డ్" వంటి ప్రత్యేక నౌకల నిర్వహణ వీపీఏ సామర్థ్యాన్ని మరింతగా



## రోడ్డు ప్రమాదంలో 17 మందికి గాయాలు

**విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త**

రోడ్డుకి అడ్డంగా మేకలు రావడం వల్ల బస్సు సడన్ బ్రేక్ వేయటంతో 17 మంది గాయాల పాలయ్యారు. బుధవారం భీమిలి మండలం దాకమర్రి మోదవలస రహదారిలో విజయనగరం నుండి సంఘీభావం ఎన్నారై కళాశాల సిబ్బంది ఓ బస్సులో ప్రయాణిస్తున్నారు. అయితే ఒక్కసారిగా రోడ్డుపైకి మేకలు రావడంతో బస్సు డ్రైవర్ తక్షణమే బ్రేక్ వేశారు. దీంతో అదే రోడ్డు లో వెనుక నుండి ఆర్టీసీ బస్సు వస్తుంది. ఆ బస్సులో ప్రయాణిస్తున్న 22 మంది ప్రయాణికులు గాయాల పాలయ్యాయి. అక్కడ వారు వీరిని తక్షణమే దగ్గర్లో ఉన్న ఆస్పత్రిలకు తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. అందులో ఐదుగురు సురక్షితంగా డిస్చార్జ్ కాగా 17 మంది చికిత్స పొందుతున్నారు. భీమిలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

vsp vaarttha edition 22.11.2024_vsp vaarttha edition 22.11.2024.qxd 11/20/2024 11:43 PM Page 3



# అమెరికన్ వీసా కోసం దళారులను నమ్మకండి

## గీతంలో యు.ఎస్ కాన్సులేట్ అధికారులు

**విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త**

ఆమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి వచ్చే యువతలో భారతీయ విద్యార్థులే అధికంగా ఉన్నారని అయితే వీసా కోసం దళారుల మాటలు నమ్మి మెఆసపోవద్దు అని హైదరాబాద్‌లోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం కాన్సులర్ ఇన్ఫర్మెషన్ యూనిట్ విభాగం అధిపతి ఎస్ జెన్నె సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లో అమెరికాలో ఉన్నత చదువులకు వీసా పొందే విధానంపై బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. అమెరికాలోని 4500 గుర్తింపు పొందిన విద్యాసంస్థలు ఉన్నాయని వీటిలో ప్రవేశానికి ఆసక్తిగల వారు హైదరాబాద్ లోని కాన్సులేట్ కార్యాలయంలో ఎఫ్%×%1 వీసా కోసం దరఖస్తు చేసుకోవాలన్నారు. నకిలీ సర్టిఫికేట్‌లతో వీసా పొందాలనుకునే వారికి భవిష్యత్తులో అమెరికాలో ప్రవేశానికి శాశ్వతంగా మార్గాలు మూసుకోపాతాయన్నారు. వీసా కోసం జరిగే ఇంటర్యూలో విద్యార్థులు సుదీర్ఘ ప్రసంగాలు చేయకుండా వీసా అధికారితో ముఖ్ఆబముఖి సమాధానాలను ఇవ్వడానికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. విద్యార్థుల ఆంగ్లభాషా పరిజ్ఞానం గ్రామర్ పొరపాట్ల వంటివి తాము పెద్దగా పరిగణలోకి తీసుకోమని ముఖ్యమైన ప్రశ్నలకు ఏ విధంగా సమాధానం ఇచ్చారు అనేది ప్రధానమైనదన్నారు. విద్యార్థులకు వచ్చిన మార్కులు ఆర్థిక పరిస్థితి అమెరికాలో ప్రవేశానికి సంబందించిన విశ్వవిద్యాలయాలు పత్రాలు ముఖ్యంగా పరిశీలిస్తామన్నారు. వీసా ఇంటర్యులో విద్యార్థుల ఆందోళన వత్తిడి అర్థం చేసుకుని స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తామని తెలిపారు వీసా ఇంటర్యూకు కావలసిన కీలక పత్రాలను ఆమె విద్యార్థులకు వివరించారు. ఇంటర్యూలో వ్యవహరించాల్సిన పద్దతులను తెలియజేశారు. దేశంలోని 33కేంద్రాల ద్వారా వీసాను మంజూరు చేస్తామన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో అమెరికన్ కాన్సులేట్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్ర ప్రసాద్ తదితరులతో సమావేశమయ్యారు.

# షరీఫ్‌కు అభినందనలు

**విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త**

మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారునిగా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ అహ్మద్ షరీఫ్ (ఎంఎ షరీఫ్)ను వైజాగ్ ఫుడ్స్ డైరెక్టర్ మహమ్మద్ నజిరుద్దిన్ కలిసి అభినందనలు తెలిపారు. క్యాబినెట్ హోదాతో నియమితులైన శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్‌ను నజిరుద్దిన్ శాలువకప్పి సత్కరించారు.

# ఇళ్ల నిర్మాణాల పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ నుంచి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాల మేరకు ఇండ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. ఇండ్ల నిర్మాణాల పనుల్లో వెనుకబడిన మండల అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందిస్తూ అప్రమత్తం చేస్తూ పనుల్లో జోరు పెంచాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో డిస్టిక్ హౌసింగ్ హెడ్ ఏ శ్రీనివాసరావు.,డి.ఈ కే సూర్యరావు, పిడి యు సి డి సత్యవేణి, జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ బివి రమణమూర్తి, మండల్ ప్రత్యేక అధికారులు, ఏఈ లు ఇతర జిల్లా అధికారులుపాల్గొన్నారు.

# ఫే అండ్ ప్లే కాన్సెప్ట్‌ను పూర్తిగా రద్దు చేయాలి

## క్రీడలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే సుందరపు గళం

**ఎలమంచిలి, నవంబర్, 20, ప్రభాతవార్త**

వైసీపీ హాయాంలో క్రీడలకు గ్రహణం పట్టిందని, వారు తీసుకువచ్చిన ఫే అండ్ ప్లే కాన్సెప్ట్ ను పూర్తిగా రద్దు చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం క్రీడలపై సరైన దృష్టి సారించలేదని, క్రీడలను కూడా ఒక వ్యాపారంలా తయారు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం 2019 -2024 మధ్య పే అండ్ ప్లే అనేది తీసుకువచ్చి పిల్లలు ఆడుకోవాలంటే డబ్బులు కట్టి ఆడుకోవలసిన పరిస్థితి నెలకొందని, రాష్ట్రంలో అన్ని మైదానాలు, ఇండోర్ స్టేడియంలో ఇదే పరిస్థితి నెలకొందని వాపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పే అండ్ ప్లే రద్దు చేశామని తెలిపారని, కానీ అది క్రింది స్థాయి అధికారుల వరకు వెళ్లిందో లేదో క్రీడల మంత్రి ఒకసారి ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో గ్రౌండ్స్ లో ఇండోర్ స్టేడియంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. మన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు గోపాలపట్నం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఇండోర్ స్టేడియం నిర్మించారని, భారతదేశంలోనే ఎక్కడ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి ఇండోర్ స్టేడియం లేదని అన్నారు. గణబాబు ఒక క్రీడాకారుడు కావడం వలన ఆయన కృషితో ఏర్పాటు చేశారని, దీనిని వుడా నిధులతో నిర్మించారని అన్నారు. దీనిని స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఇచ్చారు కానీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లీజు కు ఇచ్చేందుకు ఎటువంటి అర్హత లేదని కానీ వారు లీజుకి ఇచ్చారని దీనివలన అక్కడ ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకునే పిల్లలు కూడా ఇక్కడ ఆడుకోవాలంటే డబ్బులు చెల్లించుకుని ఆడుకోవాల్సిన పరిస్థితి నెలకొందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా మన ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని వసతులు ఏర్పాటు చేసి పే అండ్ ప్లే కాన్సెప్ట్ ను పూర్తిగా రద్దు చేయాలని కోరారు.

# తారుమారైన డాక్యుమెంట్లు.. కేసు నమోదు...

## ఇరువురు అరెస్ట్.. అక్రమ రిజిస్ట్రేషన్‌లపై పోలీసు ఆరా..!

**నక్కపల్లి, నవంబర్, 20, ప్రభాతవార్త**

తన భూమికి సంబంధించి ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్లను మార్పు చేసి వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసిన సంఘటనపై నక్కపల్లి పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు సంబంధిత వ్యక్తులపై నక్కపల్లి సిఐ కె. కుమార్ స్వామి కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి సీఐ కే కుమార్ స్వామి స్థానిక విలేకరులకు అందించిన సమాచారం మేరకు పాయకరావుపేట మండలం కుమార్ పురం చెందిన మద్ది నాగ రవికుమార్ తనకు సంబంధించిన ఎనిమిది ఎకరాల 13 సెంట్లు భూమి కి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ తుని ప్రాంతానికి చెందిన దేవవరపు ఎంకు బాబు దగ్గర ఐదు లక్షల రూపాయలకు 2022 సంవత్సరంలో అప్పు తీసుకొని తనకు ఆ డాక్యుమెంట్స్ ఇచ్చారని, ఇచ్చిన డాక్యుమెంట్స్ తీసుకునేందుకు కొంత డబ్బు చెల్లించి ఇవ్వమని, అడగ ఎప్పటికీ ఇవ్వకపోవడంతో అనుమానం వచ్చిన మద్ది నాగ రవికుమార్ నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈసీ పరిశీలించగా తన భూమి వేరే పేరు మీద కనిపించడంతో ఒక్కసారిగా కంగుతున్నాడు..! ఈ విషయాన్ని ఈ నెల 13వ తేదీన నక్కపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారని ,ఆ ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించగా నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎంకు బాబు కాకినాడ జిల్లా తుని ప్రాంతానికి చెందిన మహంతి రావు వెంకటకృష్ణ మద్ది నాగ రవి కుమారు వలె చూపించి కందికొండ శ్రీనివాసరావు తో పాటు మరో పదిమంది వ్యక్తులు కలసి తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి ఈ భూమిని కొంతమందికి విక్రయించినట్లు ఆ ఫిర్యాదుల పేర్కొన్నారని సీఐ తెలిపారు. ఆ మేరకు దర్యాప్తు ప్రారంభించగా ఈ డాక్యుమెంట్స్ ను మార్పు చేసి రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బందితోపాటు డాక్యుమెంట్ రైటర్ ప్రమేయం ఉందేమోననే ఆలోచనతోపాటు కార్యాలయ సిబ్బంది సహకారంతో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిందేమోనని భావనతో కూడా పూర్తిస్థాయిలో వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని సీఐ తెలిపారు. దర్యాప్తు ప్రారంభించిన సీఐ కే. కుమార్ స్వామి తప్పు డాక్యుమెంట్లను గుర్తించి దానికి పాల్పడి ఈ తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి వేరే వ్యక్తులకు విక్రయించిన నిందితులైన మహంతి రావు వెంకటకృష్ణ ,కందికొండ శ్రీనివాసరావులను అరెస్ట్ చేయడం జరిగిందని మిగతా వారిని కూడా కొద్ది రోజుల్లో అరెస్ట్ చేయడం జరుగుతుందని సీఐ స్థానిక విలేకరులకు తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రధానంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించిన వ్యక్తులపైన ,కార్యాలయ సిబ్బంది పైన అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది . ఇందుకు పాల్పడిన సంఘటనపై పూర్తిస్థాయిలో ఆరా తీస్తున్నట్లు కూడా తెలిసింది..!

# సెంట్రల్ జైల్లో గంజాయి కలకలం

**విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త**

విశాఖ కేంద్రకారాగారంలో ఖైదీలకు గంజాయి సరఫరా చేసే యత్నంలో ఓ ఉద్యోగి అధికారులకు చిక్కాడు జైలు సిబ్బంది తనిఖీల్లో ఈ వ్యవ హారం బయటపడింది జైలు సూపరింటెండెంట్ ఎస్. కిషోర్ కుమార్ వివరాలు ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కడియం శ్రీనివాస్ ఫార్మసిస్టా ఏడాది నుంచి డిప్యుటేషన్పై విశాఖ కేంద్ర కారాగారం ఆస్పత్రిలో పని చేస్తున్నారు ఈ జైలుకు సంబంధించి ప్రత్యేకంగా వైద్యులు, ఫార్మసిస్టులు నియమించిన లేక పోవడంతో డిప్యూటేషన్పై వచ్చిన వారే పనిచేయాల్సి ఉంటుంది శ్రీనివాస్ మంగళవారం డ్యూటీకి వచ్చేటప్పుడు.భోజనం క్యారేజీ తీసుకొచ్చారు అందులో గంజాయి ఉన్నట్లు జైలు ప్రధాన ద్వారంవద్ద సిబ్బంది తనిఖీల్లో బయటపడింది ప్రధానద్వారం సెక్యూరిటీ సిబ్బంది జైలులో పనిచేస్తున్న ఉద్యోగుల రాకపోకల సమయంలో తనిఖీలు చేస్తుంటారు దీన్లోభాగంగా చేపట్టిన తనిఖీల్లోనే శ్రీనివాస్ క్యారేజీలో 90 గ్రాముల గంజాయి పట్టుబడింది దీంతో శ్రీనివాస్పై ఆరిలోవ పోలీసు లకు సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు గంజాయి స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆరిలోవ సీఐ మల్లేశ్వర రావు తెలిపారు రిమాండ్పై సెంట్రల్ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

# విశాఖ విమానాశ్రయం గాలికి...

**అనకాపల్లి, నవంబర్, 20, ప్రభాతవార్త**



విశాఖ విమానాశ్రయం కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చామని చెప్పే నాయకులు ప్రయాణీకులు, వ్యాపారవేత్తల కష్టాలు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కరోనా సమయంలో గుజరాత్ కు చెందిన డీఎస్ఈసీ కంపెనీలో మూతపడింది. అప్పటినుండి ప్రయాణీకులకు, ఫార్మా కంపెనీల యాజమాన్యాలకు కష్టాలు మొదలయ్యాయి. ఉత్తరాంధ్ర ప్రాంతంలో సుమారు 200 వరకూ ఫార్మా సంస్థలు ఉన్నాయి. ఆక్వా రైతులు ఎగుమతులపై ఆధారపడి ఉన్నారు. వారానికి 11 ఇంటర్నేషనల్ విమానాలు ఇక్కడి నుంచి వెడతాయి. కార్గో ద్వారా మెరైన్ ప్రొడక్ట్స్, ఆక్వా ప్రొడక్ట్స్, ఫార్మా ప్రొడక్ట్స్, ఇంజనీరింగ్ గూడ్స్, షిప్ స్పేర్ పార్ట్స్ ఎగుమతులు విశాఖ లో ఏజెంట్ల ద్వారా జరుగుతాయి. అయితే కరోనా సమయంలో నష్టాలు భరించలేక ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో పని చేస్తున్న డీఎస్ఈసీ కంపెనీ మూతపడింది. ఈ కంపెనీ ద్వారా ఎగుమతులు, దిగుమతులు జరుగుతాయి. కార్గో సౌకర్యం లేకపోవడంతో అప్పటినుండి అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎగుమతులకు సంబంధించిన ప్రొడక్ట్స్ అన్నీ ఇపుడు రోడ్ మార్గంలో హైదరాబాద్, చెన్నై వెళ్లి అక్కడి నుంచి ఎగుమతులు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. దీని వలన ట్రాన్స్ పోర్ట్ ఖర్చులు సుమారు 25 శాతం పెరిగిపోవడంతో ఉత్పత్తిదారులు, కంపెనీలు గగ్గోలు పెడుతున్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఏ ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని పట్టించుకోవడం లేదు. ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి విశాఖ లో సుమారు 15 వరకూ సంస్థలు ఉన్నాయి. వీటిని నమ్ముకుని ఉన్న సిబ్బంది మూడేళ్లుగా రోడ్డున పడ్డారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ అని పేరే కాని కీలకమైన కార్గో గురించి ఎవరూ ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. వాస్తవానికి ఎయిర్ పోర్ట్ లో కస్టోడియన్ ఏర్పాటు చేయాలంటే ఎయిర్ పోర్ట్ అథారిటీ అనుమతులు ఉండాలి. ఇపుడు విమానయాన సంస్థ కు మన ప్రాంతానికి చెందిన కింజరాపు రామ్మోహన్ కేంద్ర మంత్రి గా ఉన్నారు. విమానాశ్రయం లో కార్గో కస్టోడియన్ లేక ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైగా పెద్ద మొత్తంలో ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుంది. సుమారు పది జిల్లాలకు సంబంధించిన కీలకమైన ఈ సమస్యపై నాయకులు ఎందుకు స్పందించడం లేదు ? విమానయాన సంస్థ కేంద్ర మంత్రి మన రాష్ట్రంలో ఉండి ఎందుకు ఈ పని చేయించుకోవడం లేదు ? కీలకమైన ఈ అంశంపై కూటమి ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని పది జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

# మరో మైలురాయిని సాధించిన విశాఖ పోర్టు




(మొదటి పేజీ నుంచి)

పెంపొందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్టణం పోర్టు నిర్వహించిన మరికొన్ని ముఖ్యమైన కూడా ఉన్నాయి. 2024 ఫిబ్రవరి 21న, ఐఎన్ఎస్ విక్రాంత్ (ఎల్ ఓ ఏ 262 మీటర్లు, బీమ్ 52.5 మీటర్లు) విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక డబ్బింగ్ చేశారు. భారీ నౌకులను నిర్వహించడంలో విశాఖపట్టణం పోర్ట్ యొక్క సామర్థ్యానికి ఇది అద్దం పడుతుంది 2) 2024 ఏప్రిల్ 28న, ప్రపంచంలో అత్యుత్తమ క్రూజ్ నౌక "ది వరల్డ్" (ఎల్ ఓ ఏ) 196.35 మీటర్లు, బీమ్ 29.8 మీటర్లు) నౌకను విశాఖపట్నం ఇంటర్నేషనల్ క్రూజ్ టెర్మినల్ వద్ద ధర్తింగ్ చేశారు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులకు విశాఖపట్నం పోర్టు ఇస్తున్న ప్రాధాన్యతను ఇది తెలియజేస్తుంది. 3. 2024 ఏప్రిల్ 29న, ఎం.వి స్టార్ అనే 38 మీటర్ల బీమ్ నౌక ను మొట్టమొదటిసారిగా ఇన్నర్ హార్బర్లో రాత్రి సమయంలో బెర్తింగ్ చేశారు పోర్టు చరిత్రలో ఇది మొట్టమొదటిసారిగా రాత్రిపూట బెర్టింగ్ చేసిన నౌక కావడం విశేషం.

4. ఎం ఎస్ సి (ఎల్ ఓ ఏ 203.06 మీటర్లు, బీమ్ 25.4 మీటర్లు) నౌకను ఓబి-1 నుండి వి సి టి పి ఎల్ కు "కోల్డ్ మూవ్" ద్వారా విజయవంతంగా బెర్టింగ్ చేయడం ద్వారా సముద్రాయన రంగంలో విశాఖపట్టణం పోర్ట్ యొక్క నైపుణ్యాన్ని తెలియజేస్తోంది

5. ఎమ్మెస్సీ (ఎల్ ఓ ఏ 365.96 మీటర్లు, బీమ్ 51.01 మీటర్లు, డ్రాఫ్ట్ 12.7 మీటర్లు) ఈ ఏడాది జూన్ 22న రాత్రి 4 గంటలకు విసిటీపిఎల్ వద్ద బెర్తింగ్ చేశారు.

6) 2024 జూలై 25న, ఎం.వి (ఎల్ ఓ ఏ ( 299.92 మీటర్లు, బీమ్ 50 మీటర్లు, డ్రాఫ్ట్ 18.48 మీటర్లు) నౌకను విజి సిపి వద్ద 11:40 గంటలకు బ్రేకింగ్ చేయగా , భారతీయ పోర్టుల్లోనే అత్యంత లోతైన డ్రాఫ్ట్‌తో రికార్డు స్థాయి 1,99,900 ఎంటి మాంగనీస్ ఓవర్ ను దిగుమతి చేసుకున్నారు

7. హిందూస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ నిర్మించిన భారత నౌకాదళం కోసం అతిపెద్ద ఫ్లోటింగ్ డాక్ (ఎల్ఓఏ 179.9 మీటర్లు, బీమ్ 40.4 మీటర్లు) మొదటిసారిగా హెచ్ ఎస్ వై బిల్డింగ్ డాక్ నుండి. హెచ్ ఎస్ వై వెట్ బేసిన్‌కు విజయవంతంగా తరలించడం ద్వారా ఒక కీలక ఘట్టాన్ని సాధించింది.

8. ఈ ఏడాది జూన్ 9న, ఎం.వి తొండ (ఎల్ ఓ ఏ 185.6 మీటర్లు) ఈ క్యు-10 వద్ద విజయవంతంగా బెర్తింగ్ చేశారు. , ఇది 160 మీటర్ల నౌకల కోసం ఉద్దేశించిన బెర్త్ అయినప్పటికీ సామర్థ్యానికి మించిన నౌకను బెర్తింగ్ చేయడం సిబ్బంది యొక్క నైపుణ్యాన్ని తెలియజేస్తోంది

9. 2024 నవంబర్ 12న, వి సిటీపిఎల్ వద్ద అతిపెద్ద కంటైనర్ నౌక ఎమ్మెస్సీ టోపాజ్ (ఎల్ ఓ ఏ 366 మీటర్లు, బీమ్ 48.2 మీటర్లు) 17:05 గంటలకు బ్రేకింగ్ ద్వారా మరో కీలక ఘట్టాన్ని సాధించింది.

10. 2024లో వీపీఏలో లో ప్రత్యేకమైన ఘట్టాలు:

రాత్రి వేళలలో పూర్తిగా లోడెడ్ కేప్ నౌకలను విజిసిబి వద్ద తొలిసారిగా నిర్వహించడం.

**డ్రాఫ్ట్ పెంపు:**

ఇక్యూ 6: 11.0 మీటర్ల నుండి 11.5 మీటర్లకు.
డబ్ల్యు క్యూ4, డబ్ల్యూ క్యూ 5: 11.0 మీటర్ల నుండి 11.5 మీటర్లకు.
విసిటిపిఎల్: 15.0 మీటర్ల నుండి 16.0 మీటర్లకు.
ఓబి2: 16.5 మీటర్ల నుండి 17.0 మీటర్లకు.
డబ్ల్యు క్యూ 1,2, 3: 13.0 మీటర్ల నుండి 13.5 మీటర్లకు (14.0 మీటర్ల వరకు లోడింగ్).
డబ్ల్యు క్యూ 6: 13.5 మీటర్ల నుండి 14.5 మీటర్లకు

**నౌకా నిర్వహణ:**

ఇన్నర్ హార్బర్ వద్ద 7 బేబీ కేప్ నౌకలు
ఎస్ పి ఎం వద్ద 15 ఎల్ ఓ ఏ 300 మీటర్లకు పైబడిన నౌకలు
ఓర్ బెర్త్ వద్ద 10 కేప్ నౌకలు.
విజిసిపి వద్ద. 23 కేప్ నౌకలు
పైలట్ల కొరత ఉన్నప్పటికీ విశాఖపట్నం పోర్ట్ మెరైన్ డిపార్ట్‌మెంట్ ఇబ్బందులను అధిగమించి అనేక నౌకలను విజయవంతంగా నిర్వహించి కీలక విజయాలను సాధించింది

# ఫార్మా కంపెనీలకు నీటి గండం...

(మొదటి పేజీ నుంచి)

అనకాపల్లి జిల్లా కలెక్టర్ సెజ్ లో ఉన్న కంపెనీలకు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. కంపెనీలకు నీటి సరఫరా చేయలేకపోయిన అధికారులు ఇంకేం చేస్తారనే వ్యంగంతో కూడిన విమర్శలు ఇపుడు వినిపిస్తున్నాయి. అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రి కూడా ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం నుంచి పెద్ద సహకారం అందిస్తామని చెప్పారు. తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహించి చేతులు దులుపుకున్నారనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఐదురోజులు పాటు నీటి సరఫరా బంద్ అయిందంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫార్మా కంపెనీలకు నీటిని సరఫరా చేసే మూడు మోటార్లు మరమ్మతులకు గురి అయి చాలా కాలం అవుతుంది. ఒక్క మోటార్ తోనె ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోంది. ఈ ఒక్క మోటార్ కూడా మొరాయించి ఐదురోజులు కావస్తున్నా ఏపీఐఐసీ అధికారులలో చలనం లేకపోవడం విశేషం. మూడు మోటార్లు మరమ్మతులు ఎందుకు చేయలేదు ? ఫార్మా కంపెనీలకు నీటి సరఫరా అంత ప్రాధాన్యత లేదని అనుకున్నారా ? ఉన్న ఒక్క మోటార్ మరమ్మతులకు గురి అయితే యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఎందుకు చేపట్టలేదు ? నీటి సరఫరా నిలిచిపోయిందని ఫార్మా కంపెనీలు గగ్గోలు పెట్టి విషయం మీడియా వరకూ వెళ్లడంతో అపుడు బద్ధకంగా ఒళ్లు విరుచుకుని బుధవారం సాయంత్రం నీటి సరఫరా కు ఉపక్రమించడం ఏపీఐఐసీ అధికారుల చురుకుతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రభుత్వ వ్యవస్థ లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు ఏ విధంగా వస్తుంది. మరోవైపు జిల్లా కలెక్టర్ కంపెనీ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి చేతులు దులుపుకున్నారని, పర్యవేక్షణ బాధ్యతలు గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఆయుష్ హాస్పటల్ వద్ద నీటి బోరు పనులు ప్రారంభం

**నర్సీపట్నం నవంబర్, 20, ప్రభాతవార్త**

నర్సీపట్నం ఆయుష్ హాస్పటల్ నందు నీళ్ల బోరు పనులను బుధవారం స్పీకర్ అయ్యన్న సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ చింతకయల పద్మావతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 లక్షల రూపాయల విధులను మిగులు పనులకు మంజూరు చేసినందుకు గాను స్పీకర్ అయ్యన్నకు కృతజ్ఞతలు తెలిపారు. 2017లో అప్పటి మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఈ హాస్పటల్ నిర్మాణం కొరకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పట్లోనే పూర్తికా వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో హాస్పటల్ అభివృద్ధి పనులు ఆగిపోయాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగు నెలల కాలంలోనే నర్సీపట్నం అభివృద్ధిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా గుంతల రోడ్లతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని, కానీ కూటమి ప్రభుత్వంలో గుంతల రోడ్లన్నీ పూడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగేశ్వరరావు, ఏఇ సుధాకర్, ఏరియా అనుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ, అయుష్ వైద్యుడు గిరి, కాంట్రాక్టర్ చుత్తల సంతోష్ కుమార్, 26వ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర్ తీరంలో నేవీ హెలికాప్టర్

**విశాఖపట్నం, నవంబర్, 20, ప్రభాతవార్త**

విశాఖ నగరం బీచ్ రోడ్డులో నేవీకి చెందిన యు హెచ్ 3 హెచ్ హెలికాప్టర్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. సుమారు 17 సంవత్సరాలు సేవలందించిన ఈ హెలికాప్టర్కు భారత నౌకా దళం వీడ్కోలు పలికింది. దీనిని టి యు -142 నేవీ మ్యూజియంకు సమీపంలో ఏర్పాటు చేస్తున్నారు. ఇది విశాఖ టూరిజానికి మణిహారంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఇది పర్యాటకులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు.

# అల్లూరి జిల్లా మన్యంలో..గజగజ

## పంజా విసురుతున్న చలి పులి



**పాడేరు, నవంబర్, 20, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువై మన్యంలో ఉన్న ప్రజలను చలి పులి గజగజ లాడిస్తు ఉంది.మన్యంలో సాయంత్రం నాలుగు గంటల నుంచే చలి గాలులు వేస్తూ ప్రజలను చలి వణికిస్తోంది.దీంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు బయటకు రావడానికి ఇష్టపడటం లేదు.పనులు ఉంటే స్వెట్టర్లు,జర్కేనీలు,మంకీ టోపీలు,శాలువాలు కప్పుకొని బయటకు వచ్చి వారి పనులు ముగించుకుని వెళుతున్నారు.గత వారం రోజులుగా మన్యంలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది.ఐతే మన్యంలో పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలికి అలాగే కురుస్తున్న మంచు దృశ్యాలకు ఎంజాయ్ చేస్తున్నారు.ప్రతీ రోజూ ఉదయం మంచు ఎనిమిది గంటలు వరకూ కురుస్తూ ఉంది.దీంతో బస్సులు,లారీలు,వ్యాన్లు,ద్విచక్ర వాహనాలు,ప్రైవేటు జీపిలు నడుపుతున్న వాహన చోదకులు ఏల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు.అల్లూరి జిల్లా ఏజెన్సీలో బుధవారం నమోదు అయిన ఈ ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు మండలం మినుములూరు లో 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా,అనంతగిరి 11.0 ఉష్ణోగ్రత నమోదు కాగా,అరకు వ్యాలీ 8.8ఉష్ణోగ్రత నమోదు కాగా,చింతపల్లి 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా డు %శీ% బ్రిగూడ 9.2ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగుల 9.4 ఉష్ణోగ్రత నమోదు కాగా జి కె వీధి 10.6 ఉష్ణోగ్రత నమోదు కాగా హుకుంపేట 11.8 ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరు14.5ఉష్ణోగ్రత నమోదు కాగా ముంచంగిపుట్టు 10.8ఉష్ణోగ్రత నమోదు కాగా పాడేరు 12.8 ఉష్ణోగ్రత నమోదు కాగా పెదబయలు 11.8ఉష్ణోగ్రత నమోదు అయింది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత క్రమేపీ తగ్గుతూ జీరో డిగ్రీల కు పడిపోయే ప్రమాదం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.





## నేడే కసింకోట శ్రీ పడమటమ్మ పుట్టుక మహోత్సవం



**కసింకోట, నవంబర్ 20, ప్రభాతవార్త**

నేడు కసింకోటలో శ్రీ పడమటమ్మ పుట్టుక మహోత్సవం నిర్వహించుటకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పళ్ళు నేలవేశాలు, స్టేజ్ కార్యక్రమాలు, డాన్స్ బేబీ డాన్స్, బుర్రకథ, వెంకన్న బాబు పాట, తప్పెడు గుళ్ళు పోటీలు, కోలాటాలు, భజనలు తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో భారీ ఎత్తున విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులకు, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది.

## ఏనుగు తునిలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**కసింకోట, నవంబర్ 20, ప్రభాతవార్త:**



మండలంలోని ఏనుగుతోని గ్రామంలో అనకాపల్లి ఎమ్మెల్యే కొంతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ వేల గోవిందా సత్యనారాయణ ఆదేశాల మేరకు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్టు మండల తెలుగు రైతు అధికార ప్రతినిధి జెరిపోతుల నూక నాయుడు తెలిపారు. ఈ నిర్మాణ పనులు తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతున శ్రీనివాసరావు ప్రోత్సాహంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం మ్యాచింగ్ నిధులతో ఏనుగు తునిలో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ భీమశెట్టి రామ్ కి ప్రోత్సాహంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నిర్మాణ పనులను కసింకోట మండల అభివృద్ధి అధికారి బుధవారం పరిశీలించారని చెప్పారు

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు..




**ఎలమంచిలి నవంబర్ 20 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పోటీల్లో పాల్గొన్న పడే బయటికి వస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు స్థానిక ఎలమంచిలి గ్రంథాలయంలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం తో ముగిశాయి గ్రంథాలయ అధికారి ఆనంద్ మాట్లాడుతూ అందరి సహకారంతో వారోత్సవాలు విజయవంతంగా ముగిసాయన్నారు. ఈ సందర్భంగా ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి చంద్రశేఖర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఎం విజయ్ కుమార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఎం మాణిక్యం ఎపిడబ్ల్యూఆర్ఎస్ కొక్కిరాపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, బండారు బంగారు శెట్టి చార్టెడ్ అకౌంటెంట్ వనం నాగేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సెల్ఫోన్లకు బానిసలు కాకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని సమపాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా, అప్పారావు, కే సన్యాసి బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పి.ఎ.సి.ఎస్.ల కంప్యూటరీకరణ పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, నవంబరు 20, ప్రభాతవార్త**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ ఆదేశించారు. బుధ వారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో కోపరేటివ్, డిసిసిబి, ఆప్కాబ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి కంప్యూటరీకరణ పనులు పురోగతిని సమీక్షించారు. కంప్యూటరీకరణ పనులు పూర్తి చేయకపోవడం, రాష్ట్ర స్థాయి సూచీలలో వెనుకబడటంపై జిల్లా కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేసారు. కంప్యూటరీకరణ పనులలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సహకార సంఘాల సభ్యుల పూర్తివివరాలు సేకరించి కంప్యూటరీకరణ చేయాలని తెలిపారు. డేటా సేకరణ, అప్లోడ్ పనులను శుక్రవారం నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎ. ప్రేమ స్వరూపరాణి, జిల్లా కోపరేటవ్ అక్కౌంట్స్ అధికారి జి. గోవిందరావు, డిసిసిబి సిఇఒ వర్మ, ఆప్కాబ్ డిపిడిఎం రాజు, పాల్గొన్నారు.

## సివిల్స్‌లో ఉచిత శిక్ష

**అనకాపల్లి, నబంబరు 20, ప్రభాతవార్త**

యూపీపీఎస్సీ నిర్వహించే సివిల్స్ పరీక్షలలో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణ పొందేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగ అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ, సాధికారిత అధికారి కె. రాజేశ్వరి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ యూపీపీఎస్సీ నిర్వహించే సివిల్స్ పరీక్షలలో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. 2 ఫోటోలు, విద్యా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డు జత పరచి నవంబరు 24 తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇంటి నెంబర్ 10 0631/7, రఘురామ కాలనీ, సర్వేపల్లి రాధా కృష్ణన్ జూనియర్ కాలేజీ వీధి, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా చిరునామాలో గల కార్యాలయానికి నేరుగా దరఖాస్తు సమర్పించవలెనని తెలిపారు. మిగతా వివరములు కొరకు ఫోన్ నంబర్. 9885845743, 8247036596 సంప్రదించాలని తెలిపారు. తేది. 27.11.2024 న అభ్యర్థులు ఎంపిక పరీక్ష ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత పొందిన 100 మందికి ఏపీ స్టడీ సర్కిల్, బి.సి. భవన్, విజయవాడలో ఉచిత శిక్షణ ఇస్తారన్నారు.

## దూళి రంగనాయకులను సత్కరించిన ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి నవంబర్ 20 ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులను సత్కరించిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు. ఈ సందర్భంగా దూళి రంగనాయకులు పార్టీ జాతీయ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రగడ నాగేశ్వరరావుకు పలపతిరావుకు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు దూళి రంగనాయకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ఆర్.ఎస్ నాగేశ్వరరావు, గొర్ల బాబూరావు, ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు.

## ఇంటి పన్నులు వసూళ్లపై దృష్టి పెట్టండి : ఎండిఓ 'దేందుకూరి'

**నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



ఇంటి పన్నులు వసూలుపై ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి అన్ని గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఎండిఓ దేందుకూరు సీతారామరాజు సూచించారు. ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి మణ్ణి శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో పంచాయతీల అభివృద్ధి పైన పరిపాలన విభాగాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటింటి సర్వేకి సంబంధించి దృష్టి పెట్టాలని ఎన్పీసీఐ సర్వే కూడా నూటికి నూరు శాతం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి పంచాయతీలో పక్కా నివేదిక ఉండాలని ఎవరు నిర్లక్ష్యంగా క్రమించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నక్కపల్లి కార్యదర్శి మూర్తి తో పాటు నరసింగరావు, పివిపి రాజశేఖర్, నరసింహరాజు, కిరణ్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## కాగితలో పొలం పిలుస్తుంది..

**నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



ప్రస్తుతం ఉద్యమంగా ఉన్న రెల్లరాల్లు పురుగు నియంత్రణాలి వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ రైతులకు సూచించారు బుధవారం కాగిత గ్రామములో పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించారు. రైతులకు రెల్లు రాల్లు నియంత్రణ గురించి పూర్తిస్థాయిలో వివరించారు. ఫ్లూబెన్ డయమైడ్ ఎకరాకు పావు లీటర్ (400) వాడడం ద్వారా గింజ గట్టిపడిన దశలో కేవలం 400 రూపాయలతో పురుగును 99 నియంత్రించవచ్చు రైతులకు తెలిపారు. గింజ ఇంకా కొంచెం పచ్చిగా ఉన్నప్పుడు బైఫెంత్రిన్ పిచికారి చేయడం ద్వారా రెల్లు రాల్లు పురుగుతోపాటు కంకినల్లి ఆకుముడత పురుగు కూడా కొంతవరకు నియంత్రించవచ్చు పైరు కొంచెం పచ్చగా ఉన్నప్పుడు వాడడం ఉత్తమం అన్నారు. తరువాత రైతులకు వివిధ కారణాలు వలన అర్హత పొంది పీఎం కిసాన్ లబ్ధి పొందని రైతులకు అర్హత కల్పించడం వారి యొక్క గ్రీవెన్స్ ను తొలగించడానికి నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు వరి మాగాణులలో అపరాలు వేసుకోవాల్సినదిగా సూచించడమైనది. గ్రామ సర్పంచ్ రాజేష్, కూటమి ప్రజా ప్రతినిధులు, ఏ ఈ ఓ సాయి కుమారి, ఆర్ ఎస్ కె సిబ్బంది, నాయుడు, రాజేష్, మోహన్ రైతులు పాల్గొన్నారు.

## రైతులు అనుమతులు లేకుండా భూములు సర్వే ఎలా చేస్తారు : సిపిఎం



**నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**

రైతుల అనుమతులు లేకుండా మండలంలో ఇటీవల పెద్దతీనార్ల, చిన్న తీనార్ల, ఎస్. రాయవరం మండలం గుర్రాజుపేట గ్రామాలలో భూము లను ఏ భూములలో సర్వే ఏ విధంగా చేస్తారని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. ఎక్కడకక్కడ రైతులు భూములు ఎందుకు సర్వే చేస్తున్నారు అని అడుగగా తెలియదని అధికారులు బదులు ఇవ్వడం దారుణమని అన్నారు. వాస్తావాలు చెప్పకుండా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తెలియజేయకుండా, రైతులు ఆమోదం లేకుండా భూములలోకి జిల్లా కలెక్టర్ సైతం వెళ్ళకూడదు, ఏవిధమైన సర్వేలు చేయకూడదు, అయినా నక్కపల్లి, ఎస్.రాయవరం మండల రెవెన్యూ అధికారులు 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘించి సర్వే లు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు దీనిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది ఆ జిల్లా అధ్యక్షులు ఎం అప్పలరాజు అన్నారు. రైతులు యొక్క అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే భూములు సర్వేలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నక్కపల్లి మండలంలో 5,500 ఎకరాలు భూములు సేకరించారని, నేటికీ భూ ముందు కోల్పోయిన రైతులను, నిర్వాసితులను పూర్తి స్థాయిలో పరిహారం, ప్యాకేజీ, పునరావాసం కల్పించలేదని తెలిపారు. రైతులు దగ్గర కారు చౌకగా భూములు సేకరించి, కార్పొరేట్ కంపెనీలకు కోట్లాది రూపాయలకు వందల ఎకరాలు భూములు కట్టబెడుతున్నారని తద్వారా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు, వారి పై ఆధారపడి జీవిస్తున్న కూలీలకు ఉపాధి లేకుండా చేసి, సముద్ర తీరాన్ని దంపింగ్ యార్డు గా మార్చి, మత్స్యకారుల జీవనోపాధిని, ఆరోగ్యాలను దెబ్బ తీస్తున్నారని తెలిపారు. ఈ భూములు సర్వే వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ ఎం.రాజేష్, నాయకులు ఎం.లోవరాజు, ఎం.మధు, ఎం.కాశీసోమోరు, పి.లోవరాజు, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డిమాండ్

**ఎలమంచిలి నవంబర్ 20 ప్రభాతవార్త:**




రాష్ట్రంలో రోజురోజుకు శాంతి భద్రతలు కరువయ్యాయి అని;భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డుపై కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల మీద విద్యార్థినిలు మీద దాడులు విపరీతంగా జరుగుతున్న నిర్భయ, దిశా చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలోనూ విద్యార్థిని మహిళలకు, రక్షణ కల్పించడంలోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఆయన అన్నారు. హోం మంత్రిగా ఉన్న అనిత ఉమ్మడి జిల్లాలో ఆయన విశాఖపట్నంలో ఈ ఘటన జరగడం బాధాకరమని, ఇంతకుముందు రాంబిల్లి మండలం కొప్పుగుండు పాలెం లో ప్రేమనున్మ ది చేతిలో దక్షిత అనే అమ్మాయి చనిపోవడం జరిగింది అని, చట్టాలు పటిష్టంగా అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి ఘటనల పునరావతం అవుతున్నాయని, విద్యార్థినీలకు మహిళలు రక్షణ కల్పించడంలో హోంశాఖ ఫెయిల్ అయిందని రాష్ట్రంలో రోజురోజుకు గంజాయి మత్తుమాదకద్రవ్యాలు పెరిగిపోతూ ఉన్నాయని వీటివల్ల యువకులు విద్యార్థులు ఇటువంటి ఘటనలు కు పాల్పడుతున్నారని, మత్తుమందు మాదకద్రవ్యాలను అరికట్టకపోతే రాష్ట్రంలో మరి ఎన్నో సంగతులు జరగడానికి అవకాశాలు ఉన్నాయని ,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్యపానం నిషేధం మత్తు మాదక ద్రవ్యాలు నిషేధించడం ,ఇటువంటి విషయాలు పై ప్రజలకు విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించాలని భారత విద్యార్థి ప్రదర్శన ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఘటనకు బాధ్యులను వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ, కుటుంబానికి తగు న్యాయం చేయాలని భారతి విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కే అర్జున్, అభిషేక్, లక్ష్మణ్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిరూపించుకుంటాం

### వీసం కాలనీలో కాలువలకు శంకుస్థాపన

**నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



కాలనీవాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మా ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన రాజీవ్ నగర్ కాలనీలో లక్షలాది రూపాయలతో కాలనీవాసులు కోరిక మేరకు కాలువలు నిర్మించేందుకు ముందుకు వచ్చిన సందర్భంగా ఆ కాలువలకు బుధవారం ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరంగా రాజీవ్ నగర్ కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రామకృష్ణ చెప్పారు. కాలువలు అనంతరం సిమెంట్ రోడ్లు వేసేందుకు కూడా ప్రయత్నిస్తామని చెప్పారు. రాజీవ్ నగర్ కాలనీ ఒక అందమైన కాలనీగా తీర్చిదిద్దామని గతంలో ఈ కాలనీకి చెరువు గట్టు మీద నుండి రహదారి నిర్మాణం గానీ లైటింగ్ గాని కాలనీవాసులు కోరిక మేరకు పూర్తి చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఆ విధంగా ఈ కాలనీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఎంపిటిసి నిధుల నుంచి కాలనీకి కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు దేశెట్టి గంగా నాగేశ్వరరావు, చిన్ని, సకురు, రమణ, పోలినాటి వీరబాబు, రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ జన్మదిన వేడుకలు



**మాకవరపాలెం నవంబర్ 20 ప్రభాతవార్త**

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం పెద్ద బొడ్డేపల్లిలోని గణేష్ స్వగృహంలో వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్సీపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లి అభిమాన నేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిలో భాగంగా మాకవరపాలెం మండలానికి చెందిన వైసీపీ జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు కన్నూరు నాయుడు(బంకునాయుడు) రాచపల్లి మాజీ సర్పంచ్ పెట్ల దొరబాబు మండల వైయస్ఆర్సీపీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు మాకవరపాలెం ఎంపీటీసీ సభ్యులు రుత్తల సర్వేశ్వరరావు (సర్వం) మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గణేష్ జన్మదిన వేడుకల్లో శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**గొలుగొండ నవంబర్ 20, ప్రభాతవార్త**

గొలుగొండ శాఖా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనెల 14 నుండి 20 వరకు జరిగిన వారోత్సవాల్లో గ్రంథాలయ ప్రాముఖ్యత వివిధ సాంస్కృతిక, వకృత్వ, రంగవల్లులు, ఎస్సై రైటింగ్ పోటీలను గ్రంథాలయాధికారి రాజబాబు ఆధ్వర్యంలో జరిపించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జోగుంపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సరోజినీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతినిత్యం గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంపొదించుకోవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంతో చరిత్రను కలిగి ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయురాలు రవణమ్మ, వరలక్ష్మి, ఉపాధ్యాయులు అప్పారావు, శ్రీనివాస్, చిరంజీవి, చోద్యం హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాస్‌తో పాటు నర్సీపట్నం గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు రాఘవ, అంబేద్కర్ గురుకుల కళాశాల ఉపాధ్యాయులు రామునాయుడు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించండి దళితులు వినతి...

**నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



ఆక్రమణకు గురైన మా దళితులు స్మశానంను సర్వే చేసి అప్పగించాలని, ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు లేకుండా చేయాలని కోరుతూ నక్కపల్లి మండలం రేబాక గ్రామానికి చెందిన దళితులు స్థానిక తాసిల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. మాకు పూర్వం నుండి స్మశానం కలదు అయితే మా కులానికి సంబంధించిన వారు ఎవరైనా మరణిస్తే మా ఆచారం ప్రకారం గొయ్యి తీసి పాన్పు చేయడం జరుగుతుందని ప్రస్తుతం మాకు ఉన్న స్మశాన స్థలం చుట్టూ ఆక్రమణలకు గురైనది అంతేకాకుండా మేము ఎవరైనా మరణించినప్పుడు సమాధి చేసినప్పుడు ఫారెస్ట్ అధికారులు వచ్చి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే స్పందించి పెరుగుతున్న మా జనాభాకు తగ్గట్టుగా మాకు స్థలం కేటాయింపు చేయాలని, మా దళితులకు సంబంధించిన స్మశానం ఆక్రమణకు గురైన దానిపై సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించి మాకు అప్పగించాలని, ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. తాసిల్దార్‌ను కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు, ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్, కె.చంటి, పి. సత్యనారాయణ, కె. గంగరాజు, కె. చిన్న, పాల్గొన్నారు.




## గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రతిభ గల విద్యార్థులను గుర్తింపు

**మాకవరపాలెం నవంబర్ 20 ప్రభాతవార్త**



మండల కేంద్రం మాకవరపాలెంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు వలన విద్యార్థుల్లో ప్రతిభను వెలుకు తీసేందుకు దోహదపడినట్లు మండల విద్యాశాఖ అధికారి2 మూర్తి అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక శాఖ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి మూర్తి మాట్లాడుతూ 14 నుంచి 20వ తేదీ వరకు జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులు వివిధ రంగాలలో తమ సామర్థ్యాలను పరీక్షించుకునేందుకు అవకాశం దక్కిందన్నారు. కార్యక్రమంలో శాఖ గ్రంథాలయాధికారి చంద్రకళ మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో స్థానిక పెద్దలతో పాటు పలువురు అధికారులు అనధికారులు పూర్తి సహకారం అందించడం జరిగిందన్నారు. వారోత్సవాల్లో ప్రధానంగా సాంస్క ృతిక, వకృత్వ వ్యాసరచన పోటీలు విద్యార్థుల మధ్య నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌతమి లలిత కళా సమితి వ్యవస్థాపకులు పి, రంగరాజు కళాసమితి ప్రధాన కార్యదర్శి ఎం శేషగిరిరావు (శేషుమాస్టారు) పలువురు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు గ్రంథాలయం పాఠకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లులో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త**



మండలంలో చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. గ్రంథాలయ అధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగింపు సమావేశానికి గ్రామ సర్పంచ్ బొల్లం చంద్రరావు, బండారు ఛారిటబుల్ వ్యవస్థాపకులు బండారు గోవిందరావు, స్థానిక హైస్కూల్ హెచ్.ఎమ్. బి.కవిత హాజరయ్యారు. ఈనెల 14న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వారంరోజులు పాఠశాల విద్యార్థులకు అనేక పోటీలను నిర్వహించి ముగింపు సమావేశంలో పెద్దలు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రములను అందజేశారు. బండారు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బండారు గోవిందరావు అందించిన ప్రోత్సాహం ఎనలేనిదని పలువురు కొనియాడారు. హెచ్.ఎమ్. కవిత, మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే తప్పనిసరిగా ఉన్నత శిఖరా కు చేరుకుంటారని అన్నారు. ముఖ్యంగా పోటీపరీక్షలకు వెళ్ళేవారికి పునాదిగా పనిచేస్తాయన్నారు. గ్రామ సర్పంచ్ బొల్లం చంద్రరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య పెరగడానికి గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు నిరుద్యోగులు కూడా చదివితే విస్తృత జ్ఞానం పెంపొందుతుందన్నారు. బండారు ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బండారు గోవిందరావు మాట్లాడుతూ తాను చదువుకునే రోజులలో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం వలననే ఉన్నత స్థానాన్ని అందుకోగలిగానని, శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందిన నేటికాలంలో కూడా గ్రంథాలయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించున్నాయన్నారు. గ్రంథాలయాధికారి జనార్ధన్ మాట్లాడుతూ వారోత్సవాల కు అన్నివిధాలుగా సహకారం అందించిన బండారు ఛారిటబుల్ వ్యవస్థాపకుడు గోవిందరావు సేవలు ఎనలేనివని అన్నారు. ఇటీవల కాలంలో పాఠకుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందన్నారు. మండల ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు వెలగా సుధాకర్, గ్రామ పెద్దలు రమేష్ రాజు, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్వి.ఎస్.ఆచార్యులు, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బండారు ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బండారు గోవిందరావు, గ్రామపెద్దలు చేతులమీదుగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి.కవిత, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, గ్రంథాలయాధికారి కె.జనార్ధన్‌ను సత్కరించారు.

## ఉన్నతాధికారుల ఆదేశాలతో బడి సమయాలలో మార్పు

**మాకవరపాలెం నవంబరు 20 ప్రభాతవార్త**




ప్రభుత్వ మార్గదర్శకాలతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పని గంటలను పెంచుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మూర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకలు ప్రకారం జిల్లా పరిషత్ హైస్కూల్ ఒక గంట అదనంగా నిర్వహించవలసి ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పని గంటలు మార్పు చేయడం జరిగిందన్నారు. నూతన ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలు పనిచేయవలసి ఉంటుందన్నారు. నూతన మార్గదర్శకాలు అనుసరిస్తూ ఆయా జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేయాలని ఎంఈఓ తెలిపారు.

## తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బొద్దపు శ్రీనివాసరావు



**ఎలమంచిలి నవంబర్ 20 ప్రభాతవార్త**

పట్టణములోని పెంజెరువు శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద తూర్పు కాపు సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తూర్పు కాపు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతన కార్యవర్గ అధ్యక్షులుగా బొద్దపు శ్రీనివాసరావు, సెక్రటరీ గా నగిరెడ్డి గణేష్, ట్రెజరర్ గా ఉటా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన బొద్దపు శ్రీనివాసరావు మాట్లాడుతూ తూర్పు కాపు సంక్షేమ సంఘానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కూల్ గేమ్స్ ఉపు టోర్నమెంట్‌కు నర్సీపట్నం క్రీడాకారులు

**నర్సీపట్నం, నవంబర్ 20,ప్రభాతవార్త:**


ముత్యాల పూజిత

జమ్మూ కాశ్మీర్ ఈ నెల 22 నుండి 26వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా వారు నిర్వహిస్తున్న నేషనల్ స్కూల్ గేమ్స్ ఉపు టోర్నమెంట్కు నర్సీపట్నంకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. నర్సీపట్నం జెడ్పీహెచ్ మెయిణాలో పదో తరగతి చదువుతున్న గండి జ్యోతి 55 కేజీల విభాగంలో, డాక్టర్ బీఆర్. గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ముత్యాల పూజిత నేషనలు వెళ్లనున్నారు. వీరు గత నెల శ్రీకాకుళంలో జరిగిన స్టేట్ ఉపు పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ స్థాయికి ఎంపికైనట్లు ఎన్ఐఎస్ ఉపు కోచ్ వేపాడ ప్రియాంక, ఉషు సీనియర్ కోచ్ శేఖర్ తెలిపారు. జెడ్పీహెచ్ స్కూల్ పీడీ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల పీడీ ఎన్.సావిత్రి వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మంచి పతకాలు సాధించాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనిమిరెడ్డి రాజేశ్వరి అభినందించారు.

## 26న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**నర్సీపట్నం, నవంబర్ 20 ,ప్రభాతవార్త:**



ఈ నెల 28న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకరరావు అన్నారు. బుధవారం నర్సీపట్నం మున్సిపల్ వర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడవసారి కార్మిక రైతు వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందన్నారు. రైతాంగం మూడు నెలల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడేరని నరేంద్ర మోడీ ఈ చట్టాలను రద్దు చేస్తానని హామీ ఇచ్చి నేటికీ రద్దు చేయలేదని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని, నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్న ధరలు తగ్గించడానికి చర్యలు తీసుకోవడం లేదని. కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజలపై భారాలు వేశారని మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలు వేసిందని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్నారని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, వీటన్నిటికీ నిరసనగా జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శనలు పాల్గని జయప్రదం చేయాలని ప్రతీ కార్మికుడిని కలిసి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, శివాజీ, రమణ, తదితరుల పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



**చింతపల్లి, నవంబర్19,ప్రభాతవార్త**

చింతపల్లి ఎంపీడీవోగా శ్రీనివాసరావు బుధవారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు. చింతపల్లి ఈవోపీ ఆర్డిగా పనిచేసిన ఆయనను చింతపల్లి ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మండలంలో ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే మండల పరిధిలో పంచాయతీ పరిధిలో జరిగే ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కలుపుకొని పోవాలని ఏ ఒక్కరిపై వివక్ష చూపరాదని ప్రతి సమస్య పరిష్కారం చూపిస్తూ మండల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవోని కోరారు. ఎంపీపీ అనూష దేవి మాట్లాడుతూ నాయకులు అధికారులు అందరినీ సమన్వయంతో కలుపుకొని పోవాలని అందరము కలిసి మండల అభివృద్ధికి కృషిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆమె ఆక్రమించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన శాఖ గ్రంథాలయ వారోత్సవాలు

**దుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 20ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలను గ్రంథాలయాధికారి శెట్టి సునీత ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 14న ప్రారంభించిన గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిసింది. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, పాటలు పోటీలు, పాటల పోటీలు, వివిధ రకాల పాటలను నిర్వహించి వారి నైపుణ్యతను గుర్తించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి పోటీతత్వంలో ప్రతి విద్యార్థి పాల్గొని వారి నైపుణ్యతను చాటుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అత్యధిక పాల్గొన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 22న కోసోమ్ గుడ ప్రధానోపాధ్యాయులు విలియంకేరికి ఘన సన్మానం



**దుంబ్రిగుడ నవంబర్ 20ప్రభాతవార్త**

కించుమండ పంచాయతీ కోసోమ్ గుడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీతల విలియంకేరి ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్న కారణంగా 22 శుక్రవారం విద్యా కమిటీ సభ్యులు, మరియు మా గ్రామస్తులందరూ పాఠశాల ఆవరణలో సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. మాస్టారు మా గ్రామ పాఠశాలకు 2015 వ సంవత్సరంలో జాయిన్ అయ్యారు. 9 సంవత్సరాలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారని అదే విధంగా గ్రామస్తులతో కలిసి మెలిసి మా కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఉన్నారని అందువల్ల ఆయన సేవలను గుర్తించి ఘన సన్మానం చేస్తున్నామని విద్యా కమిటీ ఛైర్మన్ సాకేరి పరశురామ్ తెలిపారు.

## చింతలపూడిలో పూరిల్లు దగ్ధం..!



**కొయ్యూరు నవంబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని చింతలపూడిలో బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన పుట్టా సత్యనారాయ ణతాటి కమ్మల ఇల్లు పూర్తిగా దగ్ధమై, ఇంట్లో ఉన్న రూ.లక్ష యాభై వేలు నగదు, వెండి, బంగారు ఆభరణాలు, అలాగే బీరువాలు మంచాలు, వంట పాత్రలు, నిత్యవసర సరుకులు, కట్టుకునే బట్టలు, తదితర గృహోపకరణ సామాగ్రి సమస్తం కాలి బూడిదైపోయా యి. దీంతో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలి బోరున విలపిస్తు న్నారు. సుమారు రూ.నాలుగు, ఐదు లక్షలు వరకు ఆస్తి నష్టం సంభవించినట్టు అంచనా. ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు



**కొయ్యూరు నవంబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ మాట్లాడుతూ గ్రంథాలయం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని వినిగించుకోవాలని, విద్యార్థి దశ నుండి గ్రంథాలయాలు వినియోగించుకొని ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికేటి మహాలక్ష్మి మాట్లాడుతూ పుస్తకానికి రెక్కలు లేవు, కానీ అది చదివితే మనకు రెక్కలు వస్తాయని ఒక కవి చెప్పిన వాక్యాన్ని గుర్తు చేశారు. గ్రంథాలయాలు ఉపయోగించుకొని అభివృద్ధిని సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డాక్టర్ బి. కృష్ణ, డాక్టర్ పుష్ప గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. గ్రంథాలయ అధికారి సీతామహాలక్ష్మి నేటి గ్రంథాలయాలను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారు గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్,డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ మంగమ్మ, డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ రాజుబాబు, సౌమిత్రి, శేఖర్,అనిత, వసంత, విద్యార్థునులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సార్.. ప్లీజ్ హెల్ప్ చేయండి

**పాడేరు, నవంబర్19,ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సార్..నేను అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల ప్రాంతమైన ముంచంగిపుట్టు మండలం కుమడ గ్రామానికి చెందిన శెట్టి నాగరాజు ఆదివాసి గిరిజనుడిని. నా కుమారుడు శెట్టి దుర్గారాం ప్రసాద్ రంపచోడవరం ప్రభుత్వ డిప్లమా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లో డిప్లమా ఇన్ అగ్రికల్చర్ పూర్తిచేసి ఐకార్ టెస్ట్‌లో 1043 ర్యాంక్ రావడంతో బీహార్ రాష్ట్రంలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అగ్రికల్చర్ సెంట్రల్ యూనివర్సిటీ నందు సీటు అలాట్మెంట్ కేటాయించడం జరిగింది.కానీ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అగ్రికల్చర్ సెంట్రల్ యూనివర్సిటీ వాళ్ళు నా కుమారునికి బిఎస్‌సి అగ్రికల్చర్ సీటు ఇవ్వడానికి నిరాకరిస్తూ ఈ క్రింది కారణాలు చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డిప్లమా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చేసిన విద్యార్థులకు అగ్రికల్చర్ డిప్లొమాలో కెమిస్ట్రీ అండ్ ఫిజిక్స్ సబ్జెక్ట్స్ బోధించడం లేదని, బీఎస్సి అగ్రికల్చర్‌లో యూనివర్సిటీలో సీటు ఇవ్వాలంటే కచ్చితంగా ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ సబ్జెక్ట్స్ ఉండాలని, మిగతా రాష్ట్రాల్లోనీ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లో కెమిస్ట్రీ మరియు ఫిజిక్స్ బోధిస్తున్నారని కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే బోధించడం లేదని కావున అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఈ సర్టిఫికెట్ యూజి చదువులకు సరి పోదని చెప్పున్నారన్నారు.డిప్లమా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ఇంటర్మీడియట్ కోర్సుగా సమానమన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన జిఓ నంబర్ 17 ఆ రాష్ట్రానికి చెల్లుతుందని మిగతా రాష్ట్రాలకు చెల్లుబాటు కాదని, కావున డాక్టర్ రాజేంద్రప్రసాద్ అగ్రికల్చర్ సెంటర్ యూనివర్సిటీలో మీ అబ్బాయికి యుజిబిఎస్సి అగ్రికల్చర్ సీట్ ఇవ్వడానికి తిరస్కరిస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసిన జిఓ నంబర్ 17లో డిప్లమా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంటర్మీడి యట్ చదువుతో సమానమని సూచించడం జరిగింది. కానీ ఈజిఓ మిగిలిన రాష్ట్రాల్లోనీ యూనివర్సి టీస్‌లో అమలు చేయడం లేదన్నారు. కావున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి పెట్టి మన ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ డిప్లమా పోలిటెక్నిక్ కాలేజీల్లో కచ్చితంగా ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ సబ్జెక్టును బోధించేలాగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు, చదవబోయే విద్యార్థులకు మిగిలిన రాష్ట్రాల్లో ఇటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు రాకుండా, దేశంలో ఎక్కడైనా ఉన్నత చదు వులు చదువుకునేలాగా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి తండ్రి శెట్టి నాగరాజు కోరుతున్నాను. కుమారులకు ఉన్న చదువులు చదివించలేమనే వేదన కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. కావున విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దయచేసి స్పందించి మారుమూల ప్రాంతంలోని గిరిజన బిడ్డ ఐనా నా కుమారుడికి తగు న్యాయం చేసే విధంగా నా కుమారునికి ఏ ఇతరా ఐసిఏఆర్‌లో నైనా యుజి బిఎస్సీ అగ్రికల్చర్ చదువును పూర్తి చేయడానికి సీటు ఏర్పాటు చేసి న్యాయం చేయగలరని మంత్రి లోకేష్ ను శెట్టి నాగరాజు కోరారు.

## విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ సివేరి దొన్ను దొరను అభినందించిన గిరిజన ఉద్యోగుల సంఘం

**పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి సివేరి.దున్ను దొరకి విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించినందున వారికి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముఖి శేషాద్రి మరియు సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు. సిహెచ్ యువరాజు పి లింగన్న ఎం సురేష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా శాలువా కప్పి పులాబొక్ అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఆందోళనలో గురువులు.. ఆవేదనలో విద్యార్థులు..!



**కొయ్యూరు నవంబర్ 20, ప్రభాతవార్త**

గురుకుల కళాశాల, పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు సమ్మె బాట పెట్టగా, బోధనతరగతులు సాగక విద్యార్థులు ఆవేదనలో ఉన్నారు. తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ ఈనెల 15 నుండి రాష్ట్రంలోని అన్ని గురుకులాల కళాశాలలు, పాఠశాలల్లోని 1633 మంది అధ్యాపకులు, ఉపాధ్యాయులు గాంధీయుత మార్గంలో శాంతియుతంగా సమ్మెకు దిగి, ప్రభుత్వ తీరుకు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. తమకు 2022 పి.ఆర్.సి ప్రకారం జీతాలు చెలించాలని, సీఆర్టి లుగా మార్పు చేయాలని, మెగా డిఎస్సి నుండి తమ పోస్టులను మినహాయించాల ని అవుట్సోర్సింగ్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు ప్రధాన డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా గత కొన్ని రోజులుగా గురుకులాల్లో అధ్యాపకులు, ఉపాధ్యాయులు సమ్మె బాటలో ఉండడంతో, కళాశాలల్లో, పాఠశాలల్లో బోధన తరగతులు జరగక, పాఠ్యాంశాలు నిలిచిపోయి విద్యా ర్థులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. గురుకులాల్లోని అధ్యాపకులు, ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించి, తద్వారా యధాతథంగా బోధనా తరగతులు పునరుద్ధరింపబడేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గురుకుల కళాశాల, పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ఛాంపియన్ క్రీడను ప్రారంభించిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**పాడేరు,నవంబర్19, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 68 వ అంతర జిల్లాల రాష్ట్ర స్థాయి థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ అండర్ 14 17 19 బాల బాలికల క్రీడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు పాల్గొన్నారు, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడను ప్రారంభించారు, శాసన సభ్యులు విశ్వేశ్వరరాజు క్రీడను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ క్రీడా అల్లూరి సీతారామరాజు జిల్లా లో జరగడం చాలా గౌరవంగా భావిస్తున్నానని అన్నారు, క్రీడల్లో పాల్గొన్నా క్రీడాకారులకు పరిచయం చేసుకొని ఈ క్రీడను బాగా రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని మంచి పేరు తీసుకురావాలని కోరుతూ క్రీడాకారులకు ముందుగా అభినందనలు తెలియజేశారు, శాసన సభ్యులు, జిల్లా విద్యాశాఖ అధికారి చేతులు మీదుగా రాష్ట్ర థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇంటర్నేషనల్ రెఫరి సూరి బాబు, రాష్ట్ర తంగ్ టా మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ హరిబాబు, లైజింగ్ ఆఫీసర్ అర్‌కె డీప్రసాద్, స్టూడెంట్ ఇంటర్నేషనల్ కోపోకన్ కరాటే ఇన్స్ట్రక్చర్ బాకూరు పాండురాజు సుటోఖాన్ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ కోచ్ సాగేని రాజేశ్వర రావు సుమన్ సుటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఇన్ స్ట్రాక్చర్ నందాక దొర రామారావులకు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు,

## విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి: ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్

**పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త:**



ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యాలు మరింత మెరుగుపడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. మండలంలోని గెమ్మిలి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం సందర్శించారు. 9,10 తరగతుల విద్యార్థులకు గణితం, ఆంగ్లం, సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థుల ఆంగ్లం , గణితం శాస్త్రాలలో సమర్థాలు మెరుగుపడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల మెనూపై అరా తీశారు. ప్రతిరోజు నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో జరుగుతున్న ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. విద్యార్థుల బేస్ లైన్ పరీక్షలపై ఆరా తీస్తారు. విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించి ఏబిసిడి గ్రూపులుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చెప్పారు. సిడి గ్రూపులో విద్యార్థుల సమర్థాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థుల ఆధార్ జనరేషన్ పై అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గెమ్మిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రి ఓపిని అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ, ఫార్మసీ లను పరిశీలించారు. గెమ్మిలి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత కొత్తపల్లి జలపాతాన్ని సందర్శించారు.

## ఆశ్రమ పాఠశాలలో సీజనల్ వ్యాధులు రాకుండా ఫాగింగ్ చేయిస్తున్న సర్పంచ్

**రంపచోడవరం నవంబర్ 20 ప్రభాతవార్త**



రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో బుధవారం నాడు స్థానికంగా ఉన్న గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్ నందు సీజనల్ వ్యాధులు రాకుండా మరియు దోమలు పెరగకుండా ఉండేందుకు ఫాగింగ్ చేయించడం జరిగింది. అలాగే ముఠాధర్మ్ వీధి, బీఎస్ఎన్ఎల్ ఆఫీసు పక్కన రోడ్డు కి ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణరెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దు : ఇన్‌ఛార్జ్ ఏ.ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త**



దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని రాజవొమ్మంగి మండల ఇన్ ఛార్జ్ వ్యవసాయాధికారి చక్రధర్ రైతులకు సూచించారు. బుధవారం జడ్డంగి పంచాయితీ రేవటిపాలెం, రాజవొమ్మంగి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలో నవంబర్ చివరి వారంలో ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబమవుతాయని అన్నారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ ఎ రకం రూ.2,320లు, సాధారణ రకం రూ. 2,300లు అని ధరలు వివరాలను వెల్లడించారు. ధాన్యాన్ని అమ్మిన 48 గంటల లోపు డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భవానీ, సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రవీణ్, రాజేశ్వరి, రామరాజు, రైతులు పాల్గొన్నారు

## బంగారుపై తక్కువ వడ్డీకి రుణాలను పొందండి : మేనేజర్ అరుణ్ కుమార్

**రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త**



జడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో తక్కువ వడ్డీకి అందించే బంగారు రుణాలను పొందాలని బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలియజేస్తున్నారు. ఇప్పటికే 25 మందికి బంగారంపై వ్యవసాయ రుణాలను రూ.25 లక్షలు ఇచ్చామన్నారు. బంగారంపై నూటికి 0.75 పైసలు వడ్డీ అన్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం, భూమి పత్రాల జిరాక్స్ కాపీలు, బంగారం, పాస్ ఫోటోలు కూడా రుణాలను పొందటానికి ఇవ్వాలన్నారు. పంట రుణాలను సకాలంలో వడ్డీతో కలిపి 12 నెలల లోపు చెల్లించడం వల్ల వడ్డీ రాయితీని పొందవచ్చునని వెల్లడించారు. నూతన రుణాలు కూడా వెంటనే పొందవచ్చునని మేనేజర్ తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ అరుణ్ కుమార్, టి.సునీల్, కె. నూకరాజు, కె.అప్పన్నబాబు, సిబ్బంది భూషణం పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**చింతూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**



చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచినట్లు కళాశాల ప్రధాన చార్యులు డా.కె.రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కళాశాల ప్రధానచార్యులు మాట్లాడుతూ యువత గ్రంథాలయాలను ఉపయోగించుకుంటూ, విజ్ఞాన సముపార్జనతో మంచి ఉద్యోగాలు సంపాదించుకోవచ్చన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లిశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో మంచిగా స్థిరపడటానికి గ్రంథాలయాలు వారధిలాగా నిలుస్తాయన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన చింతూరు శాఖాగ్రంథాలయ అధికారి ఎమ్ గోవిందారాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు లాంటివి అన్నారు, గ్రంథాలయాలలో ఎటువంటి ఖర్చు లేకుండా విద్యార్థులకు అవసరమైన అనేక రకాల పుస్తకాలను చదువుకొని ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్,వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథి గ్రంథాలయ అధికారిని సాలువతో సన్మానించారు. గ్రంథాలయ ఇన్‌చార్జ్ బి.ఎస్.నాయుడు, కె.శ్రీదేవి, ఆర్‌సిహెచ్ నాగేశ్వరావు,డా.వై.పద్మ, జి.హారతి, కె.శకుంతల, ఎస్ అప్పనమ్మ, కె.శైలజ,కె.శ్రీలక్ష్మి, ఆర్.మోనిక, జి.సాయికుమార్, పి.అలివేలు, బి.శ్రీనివాసరావు, పి.సుభద్ర, ఎన్. మూర్తి, వి.శీనయ్య, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.




## కూటమి గెలుపుకై కృషి.. ఆయినా ఎందుకీ కసి..!

**కొయ్యూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**



పార్టీ బలోపేతానికి ఎంతో పాటుబడి,ఎన్నికల ముందు వరకు జనసేన టికెట్ ఆశించి, టికెట్ దక్కక పోయినా, కూటమి గెలుపుకు ఎనలేని కృషిచేసిన జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ వంపూరు గంగులయ్యకు తగిన నామినేటెడ్ పదవి వరించక పోవడం ఎంతో విచారకరమని మండల జనసైనికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం ఏజెన్సీ 11 మండలాలలో జనసేన పార్టీ తరపునుండి,పార్టీ ఆవిర్భావం నుండి, ప్రజలతో మమేకమై, యువ నాయకులను తయారు చేసిన ఏకైక నేత గంగులయ్య అన్నారు. ఎంతోమందిని కార్యకర్తలుగా మారుస్తూ, గ్రామ గ్రామాలనే జనసేనలోకి చేరుస్తూ, ఉత్సాహవంతమైన కార్యక్రమాలు ఎన్నో చేసి, జనసేన పార్టీని ఏజెన్సీలో బలమైన శక్తిగా మలిచినటువంటి అరకు పాడేరు ఇన్చార్జి వంపూరి గంగులయ్య నేడు గుర్తింపుకు నోచుకోలేదని జన సైనికులు ఆరోపించారు. గంగులయ్యకి ఎన్‌డిఏ కూటమి నుండి అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోయినా, కూటమి గెలుపు కొరకు కృషి చేసిన అతనికి తగిన నామినేటెడ్ పదవి కూడా ఇవ్వకపోగా, ఒక మండల స్థాయి నేతలకు ఇచ్చే ఏపీ కోఆపరేటివ్ మెంబర్ పదవిని ఇచ్చి మరింత అగౌరపరిచారని మండల జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ 11 మండలాలలోని జనసేన కార్యకర్తలుకు,క్రియాశీల సభ్యులకు, వీర మహిళలకు, అభిమానులకు తీవ్ర నిరాశపరిచినట్లు భావిస్తున్నామన్నారు. వెంటనే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ తప్పుని దిద్దుబాటు చేసి, ఈ పదవిపై మరోసారి పునరా ఆలోచన చేయాలని మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్, మండల బూత్ కన్వీనర్ సాగిన బుజ్జిబాబు, మహిళా అధ్యక్షురాలు సెగ్గే భావన జయంతి, సీనియర్ నాయకులు, గూడెపు శేషు బాబు, పీట సుధీర్, రాఘవరాజు, సిహెచ్.సిద్దు, జుర్రా సూర్యప్రకాష్, పొట్టిక రాంప్రసాద్, పూర్రా రాజేష్, నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే శిరీ

**రంపచోడవరం నవంబర్ 20 ప్రభాతవార్త.**



రంపచోడవరం నియోజకవర్గం మారేడుమిల్లి మండలం వేటుకూరు గ్రామంలో మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొక్కులూరి హేమంత్ కుమార్ ఇల్లు కాలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు ఎమ్మెల్యే శిరీష తెలుగు యువత అధ్యక్షుడు భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 20వేల ఆర్థిక సహాయం అందించారు. తాను అసెంబ్లీ సమావేశాలలో ఉన్నానని రంపచోడ వరం రాగానే పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. విషయాన్ని స్థానిక ఎమ్మార్వోకి తెలియపరచమని అన్నారు. ప్రభుత్వం తరఫున సహాయాన్ని అందిస్తామని ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి మండల అధ్యక్షులు గురుకు శేషు కుమార్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు మల్లా దుర్గాప్రసాద్, బీశెట్టి అప్పాజీ, సుభాని మండల ప్రధాన కార్యదర్శి పోడియం శ్రీను బాబు, తదితరులు పాల్గొన్నారు

## 2000 టన్నుల కాఫీ పల్పింగ్ లక్ష్యం : ఐటిడిఏ పీవో వి.అభిషేక్

**చింతపల్లి నవంబర్ 20, ప్రభాతవార్త**



2000 మెట్రిక్ టన్నుల కాఫీ పల్పింగ్ లక్షయంగా నిర్దేశించామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ పేర్కొన్నారు. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చింతపల్లి ఎకో కాఫీ పల్పింగ్ ప్రక్రియను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన రైతులు నాణ్యమైన పార్చి మెంట్ కాఫీని ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు. ఈ ఏడాది కాఫీ పళ్ళు కిలోకు రూ.44లు రైతులకు చెల్లించడానికి నిర్దేశించమని చెప్పారు. గత ఏడాది రైతులకు రూ.44లు ముందుగా చెల్లించి అనంతరం మూడు రూపాయలు బోనస్ చెల్లించమన్నారు. అదేవిధంగా ఈ ఏడాది బోనస్ చెల్లించడానికి చర్యలు చేపడతామన్నారు. పార్చ్ మెంట్ కాఫీకి రూ.285 లు చెల్లించడానికి గిరిజన సహకార సంస్థ ముందుకు వచ్చిందన్నారు.350 మెట్రిక్ టన్నుల పార్చ మెంట్ ఉత్పత్తి చేయగలిగితే అనుకున్న లక్ష్యాలను సాధిస్తామన్నారు. కాఫీ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని చెప్పారు. జి. మాడుగుల, జి. కె.వీధి కాఫీ పల్పింగ్ యూనిట్ల నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు అవసరమవుతుందని నిధులు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగాఅంగీకరించిందని అన్నారు.350 టన్నులు పార్చ్మెంట్ ఉత్పత్తి చేయగలిగితే నిధులు రాబట్టి రెండు పలిపిన యూనిట్లను నిర్మాణాలు పూర్తి చేసే బాధ్యత నాదని అన్నారు. ఏజెన్సీలో నాణ్యమైన ఆర్గానిక్ కాఫీని రైతులు సాగు చేస్తున్నారని ఆర్గానిక్ కాఫీని మార్కెటింగ్ చేయడానికి టాటా కాఫీ సంస్థ ముందుకు వచ్చిందని గతవారం టాటా అధికారులు ఏజెన్సీలో పర్యటించి గిరిజన కాఫీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తారని అన్నారు.2500 మంది గిరిజన రైతులకు జిసిసి ద్వారా ఎన్ టి ఓ పి సర్టిఫికెట్ సాధించడం జరిగిందని చెప్పారు.బీహార్ రాష్ట్రం జమూయి జిల్లాలో జరిగిన జన జాతీయ గౌరవ దివస్ లో భారత ప్రధానమంత్రికి కాఫీని బహుకరించమని చెప్పారు. అరకు కాఫీ వాసన చూసి ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాఫీ సహాయ సంచాలకులు ఎన్ .అశోక్ , మ్యాక్స్ సంస్థ ప్రెసిడెంట్, సెక్రటరీ, సభ్యులు పలువురు రైతులు పాల్గొన్నారు.

## దారేలలో సామాజిక తనిఖీ గ్రామ సభ



**ముంచంగిపుట్టు నవంబర్ 20, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సామాజిక తనిఖీ గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పొంగి పాండురంగ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కేంద్రంలో 202324 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో జరిగిన వివిధ పనులను సభలో డిఆర్పీ చదివి వినిపించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అన్ని పనులపై గ్రామ సభలో చర్చించారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు తమ పరిశీలనలో గుర్తించిన అంశాలను సభలో వివరించారు. ఉపాధి హామీ పనులకు కూలీలు హాజరైన సంతకాలు తీసుకోకపోవడం పట్ల సిబ్బందిపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ సోషల్ ఆడిటింగ్ అనేది పాలనపై ప్రభావం చూపుతుందని ఇది సామాజిక మరియు నైతిక పనితీరును కొలిచేందుకు ఒక మార్గమని స్థానిక అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవసరాలు మరియు వనరుల మధ్య భౌతిక మరియు ఆర్థిక అంతరాలను అంచనా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార సిగ్మెంట్ ఎంపీటీసీ పాంగి మల్లికార్జునరావు పంచాయతీ కార్యదర్శి అరవింద్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర గ్రామ సచివాల సిబ్బంది ఎంఆర్జిఎస్ సిబ్బంది మెట్లు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీలేరులో సీ ప్లేన్ సేవలు త్వరలో ప్రారంభిస్తాం : తహసిల్దార్ టి.రామకృష్ణ

**గూడెంకొత్తవీధి నవంబర్ 20 ప్రభాతవార్త**



సీలేరులో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని తహసిల్దార్ టి రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఇరిగేషన్ అధికారుల తో కలిసి సీలేరు డ్యామ్ పరిసరాలను పరిశీలించారు. డ్యాంలో సి ప్లాన్ ఎయిర్పోర్ట్‌కు సంబంధించిన జట్టి నిర్మాణానికి అనువైన స్థలం కోసం పరిశీలన చేస్తున్నామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా సీలేరు నుండి బలిమెల వరకు సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని అందుకోసం సీలేరు డ్యామ్ వద్ద సీ ప్లేన్ ల్యాండింగ్,టేకప్ కు అనువైన ప్రాంతాన్ని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.నీటిపై ప్రయాణించడంతో పాటు గాలిలోనూ ఎగిరే జల వాయు విహంగమే సీ ప్లేన్ అన్నారు. ఈ సర్వీసులను ఉపయోగిం చేందుకు పెద్ద రన్‌వే అవసరం లేదనీ ఎయిర్‌పోర్ట్ రన్‌వే లోనే కాకుండా నీళ్లలోనూ సులభతరంగా ల్యాండ్ చేయడానికి వీలవుతుందన్నారు.మూడు వందల మీటర్ల పొడవున రెండు మూడు అడుగుల నీళ్ల లోతు ఉంటే నీళ్లలో సురక్షితంగా ల్యాండ్ చేసే అవకాశం ఉంటుందని ఎయిర్‌పోర్ట్‌లోనే కాదు, 300 మీటర్ల మట్టి రోడ్డు రన్ వే ఉన్నా ల్యాండింగ్ సౌలభ్యం సి ప్లేన్ కు ఉందని తెలిపారు.సీ ప్లేను లో ప్రయాణిస్తూ సుందరమైన ప్రదేశాలను వీక్షించవచ్చని ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదాన్ని నింపేందుకు సీ ప్లేన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## ఘనంగా కెనరా బ్యాంకు వ్యవస్థాపకులు అమ్మీంబల్ సుబ్బారావు జన్మదిన వేడుకలు




విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

నవంబర్ 19న కెనరా బ్యాంకు వ్యవస్థాపకులు అమ్మీంబల్ సుబ్బారావు 119వ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన కార్యక్రమం జరిగింది. వేడుకలో రీజనల్ హెడ్ మధుసూధన రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, బ్యాంకు చరిత్ర, సేవలను తెలుపుతూ కస్టమర్ సేవలు మరింత మెరుగైన విధంగా అందించడంలో బ్యాంక్ ఇంకా ఎన్నో విధాలుగా ముందుకు పోతూ ఉన్నదని తెలిపారు. స్థానిక శాఖల్లో కస్టమర్స్ మీటింగ్స్‌లో పాల్గొని పలువురు ఖాతాదారులను సన్మానించారు. దీనిలో డివిజనల్ మేనేజర్స్ కూడా పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని శాఖలలో జరిగిన ఫౌండర్స్ డే వేడుకలో కస్టమర్స్ పాల్గొని బ్యాంకు సేవలను కొనియాడారు.

## వివాహాలకు భారతీయ సంప్రదాయ నేత వస్త్రాలు

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త



నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కమ్ సేల్ రాబోయే వివాహాల సీజన్ కోసం నగరంలోని హోటల్ గ్రీన్ పార్కు, వాల్తేరు మెయిన్ రోడ్డు వద్ద నవంబర్ 20 నుంచి 24వ తేదీ వరకు అయిదు రోజులు పాటు నిర్వహిస్తున్నారూ. విభిన్న రూపాల్లో, సంప్రదాయ వస్త్రధారణలు విస్తృత శ్రేణిలో దర్శించి ఒక వేడుక అనుభూతిని పొందవచ్చును. మీరు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పండుగలను, వేడుకలను సంతోషంగా ఉత్సాహంగా జరుపుకోవడానికి నగరంలో ప్రారంభమైన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కమ్ సేల్ దర్శించ వచ్చును. దేశంలోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక సంప్రదాయాల సంబంధాల సమ్మిళితమైన వివిధ రాష్ట్రాలకు చెందిన మగ్గాలపైన తయారైన వస్త్రాల ఉత్పత్తులను అన్నింటిని ఒకే వేదికపైన దర్శించవచ్చును. మహారాష్ట్ర వారి సొగసైన పైథాని సిల్క్ చీరలు., కర్ణాటక వారి బెంగుళూరు సిల్క్, సాఫ్ట్ సిల్క్ మరియు కషిదా సిల్క్ చీరలు, మధ్యప్రదేశ్ ప్రసిద్ధ చందేరి మహేశ్వరి సిల్క్ చీరలు, పశ్చిమ బెంగాల్ వారి బలూచారి, జమ్దానీ, టాంగైల్, ఢకాయ్ మాస్లిన్ సిల్క్, లినెన్ సారీ కాంతా వర్క్ స్టిచ్ చీరలు వగైరా అన్నింటిని ఒకేచోట చూడవచ్చును. దేశంలోని వివిధ ప్రాంతాల తయారీ దారులు నుండి నేరుగా సేకరించిన వస్త్ర సముదాయాలు ఈ ఎక్స్ పో నందు మీకు లభిస్తాయి.

## 4వేల లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



నర్సీపట్నం, నవంబర్ 20 ,ప్రభాతవార్త:

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ ఆధ్వర్యంలో నర్సీపట్నం రూరల్ ఎస్సై పి.రాజారావు, సిబ్బంది బుధవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి, రోలుగుంట మండలం సరిహద్దులో నాటు సారా తయారీకి సంబంధించిన స్థావరాలపై నమ్మకమైన సమాచారంతో మెరుపు దాడి చేశారు. ఈ సందర్భంగా నాటు సారా తయారీకి ఉపయోగించే పులుపు సుమారు 4000 లీటర్లను ధ్వంసం చేయడం జరిగింది. అదే విధంగా నాటు సారా తయారీకి ఉపయోగించే సామగ్రిని కూడా ధ్వంసం చేయడం జరిగింది. అనంతరం సీఐ రేవతమ్మ మాట్లాడుతూ ఎక్కడైనా నాటుసారా తయారీ గాని అమ్మకాలు గాని, అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగినట్లు అయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ జన్మదిన వేడుకలు

నర్సీపట్నం, నవంబర్ 20 ,ప్రభాతవార్త:



నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జన్మదిన వేడుకలు బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్లు చింతకాయల సన్యాసిపాత్రుడు, గొలుసు నరసింహామూర్తి, నాతవరం ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, నర్సీపట్నం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, నర్సీపట్నం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, గొలుగొండ జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అయుష్ హాస్పటల్ వద్ద నీటి బోరు పనులు ప్రారంభం



నర్సీపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:

నర్సీపట్నం ఆయుష్ హాస్పటల్ నందు నీళ్ల బోరు పనులను బుధవారం స్పీకర్ అయ్యన్న సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ చింతకయల పద్మావతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 లక్షల రూపాయల విధులను మిగులు పనులకు మంజూరు చేసినందుకు గాను స్పీకర్ అయ్యన్నకు కృతజ్ఞతలు తెలిపారు. 2017లో అప్పటి మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆధ్వర్యంలో ఈ హాస్పటల్ నిర్మాణం కొరకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పట్లోనే పూర్తికా వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో హాస్పటల్ అభివృద్ధి పనులు ఆగిపోయాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగు నెలల కాలంలోనే నర్సీపట్నం అభివృద్ధిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. గత ఐదు సంవత్సరాలుగా గుంతల రోడ్లతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని, కానీ కూటమి ప్రభుత్వంలో గుంతల రోడ్లన్నీ పూడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగేశ్వరరావు, ఏఇ సుధాకర్, ఏరియా అనుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ, అయుష్ వైద్యుడు గిరి, కాంట్రాక్టర్ చుత్తల సంతోష్ కుమార్, 26వ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎనిమిది వాహనాలకు జరిమానాలు

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యాన వాహనాలను విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎనిమిది వాహనాలపై అపరాధ రుసుంలను విధించారు. అల్లూరి జిల్లా మోటార్ వెహికిల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ రవి డ్రైవింగ్ లైసెన్సులు, రికార్డులు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులు రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు పక్కగా ఉండాలని, ప్రవేటు వాహనదారులు నిబంధనల మేరకు ప్రయాణాకులను ఎక్కించాలని, లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కొత్తూరు జంక్షన్ వద్ద 19.470 కేజీల గంజాయి పట్టివేత

ముంచంగిపుట్టు నవంబర్ 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తూరు జంక్షన్ వద్ద బుధవారం ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 19 కేజీల 470 గ్రాముల గంజాయిని ముంచంగిపుట్టు ఎస్.ఐ.జె. రామకృష్ణ సిబ్బంది పట్టుకున్నారు. అందుకు సంబంధించి స్థానిక ఎస్సై జె.రామకృష్ణ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తమకు అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి బుధవారం మధ్యాహ్నం సుమారు 12:00 గంటల సమయంలో కొత్తూరు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిస్సా వైపు నుండి కొత్తూరు జంక్షన్ వైపుగా వస్తున్న ఒక మోటార్ సైకిల్, ఒక ఆటో పోలీసులకు కొద్ది దూరంలోనే వాహనాలు తానికి చేస్తున్న పోలీసులను చూసి, వాహనాలు వదిలి నిందితులు పారిపోతుండగా సిబ్బంది సహాయంతో వారిని వెంబడించి వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా నలుగురు వ్యక్తులు పట్టుబడగా, మరో వ్యక్తి పారిపోయాడని అనంతరం ఆటోని తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించామని ఎస్సై తెలిపారు. పారిపోయిన వ్యక్తి గురించి, గంజాయి సప్లై చేయబడిన చేసిన వ్యక్తి గురించి, అదేవిధంగా ఎవరికి గంజాయి చేరుతుంది అనే విషయాలను దర్యాప్తు చేసి వారిని త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. ఆటోలో అక్రమంగా తరలిస్తున్న గంజాయితోపాటు ఆటోను మరో ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరుగుతుందని పట్టుబడిన గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు వారి తరఫున తెలియజేయునది ఏమనగా ఎవరైనా గాని గంజాయి సాగు చేయడం, గంజాయి రవాణా చేయడం, కలిగి ఉండడం, అమ్మడం చేయవద్దు, అటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## చింతూరు డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



మోతుగూడెం, నవంబరు 20, ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ విభాగం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించినట్లు డా.కె.రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తొలుత గ్రంధాలయం పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత గ్రంధాలయాలను ఉపయోగించుకుంటూ, విజ్ఞాన సమూపార్జనతో మంచి ఉద్యోగాలు సంపా దించుకోవచ్చన్నారు. అయితే నేడు విద్యార్థులలో పుస్తక పఠనం అలవాటు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లిశేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల జీవితంలో మంచిగా స్థిరపడటానికి గ్రంధాలయాలు వారధిలాగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన చింతూరు శాఖా గ్రంధాలయ అధికారి ఎమ్ గోవిందారాజు మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలు లాంటివి అన్నారు, గ్రంధాలయాలలో ఎటువంటి ఖర్చు లేకుండా విద్యార్థులకు అవసరమైన అనేక రకాల పుస్తకాలను చదువుకొని ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. ఆర్థశాస్త్ర అధ్యాపకులు జి.వెంకట్రావు మాట్లాడుతూ గ్రంధాలయం ఒక మహాసముద్రం లాంటి అలలుతో కూడిన పుస్తక బాండగారము అని, పుస్తకముల ద్వారా విశేషమైన జ్ఞానాన్ని సంపాదించవచ్చునన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్,వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథి గ్రంధాలయ అధికారిని సాలువతో సన్మానించారు. గ్రంధాలయ ఇన్‌చార్జ్ బి.ఎస్.నాయుడు, కె.శ్రీదేవి, ఆర్‌సి హెచ్ నాగేశ్వరావు,డా.వై. పద్మ, జి.హారతి, కె.శకుంతల, ఎస్ అప్పనమ్మ కె.శైలజ,కె.శ్రీలక్ష్మి ఆర్.మోనిక జి.సాయికుమార్ పి.అలివేలు బి.శ్రీనివాసరావు పి.సుభద్ర ఎన్ మూర్తి వి.శీనయ్య అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కుమ్మరి పుట్టు గ్రామంలో ఉపాధి హామీ పనులపై అవగాహన



ముంచంగి పుట్టు నవంబర్ 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం సుజన కోట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఎన్.ఆర్ఇజిఎస్ అధికారులు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏపీ ఓ కాలమాన పట్టిక చిత్రపటం గీసి ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి ఏఏ నెలలో ఎన్ని పని దినాలు తెలియజేస్తూ, పని గుర్తించుటకు సంబంధించిన సంబంధించిన విషయాలు ఉపాధి హామీ పథకం కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఉపాధిహామీ సిబ్బంది సర్పంచ్ రమేష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సర్వేయర్లతో సమీక్ష : తహసిల్దార్ రామకృష్ణ

గూడెం కొత్తవీధి, నవంబర్ 20, ప్రభాతవార్త



జనన ధ్రువకరపత్రాల జారిలో జాప్యం జరగకూడదని జీకేవీధి తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆఫార్ ఐడీల నమోదుకు జనన ధ్రువపత్రాల జారీలో జాప్యం జరగకూడదన్నారు. అలాగే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత విఆర్వోలు,సర్వేర్లదని తెలియజేశారు. ఇప్పటిదాకా గిరిజనులకు మంజూరు చేసిన అటవీ హక్కుల భూమి పత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీకోసం కార్యక్రమంలో పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి ఎండార్స్మెంట్ ద్వారా పరిష్కారం చేయాలని అలాగే భూముల మ్యూటేషన్లు వేగవంతం చేయాలని సూచించారు. మండలంలో అక్రమ మైనింగ్ చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సీతారాం,రీసర్వే డిటీ దుమ్ముతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సచివాలయం వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

వి.ఆర్.పురం, నవంబర్ 20,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం,గత వైసిపి ప్రభుత్వ హయంలో నియమించిన సచివాలయ వాలంటీర్లను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు పులి సంతోష కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రేఖపల్లిలో సిఐటియు ఆద్వర్యంలో గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు జనార్దన్ రెడ్డి అధ్యక్షతన సచివాలయం ఉద్యోగుల సదస్సు జరిగింది. సదస్సులో గిరిజన సంఘం జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం, గత వైసిపి ప్రభుత్వం నియమించిందనే అక్కసుతో, వాలంటీర్ల వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఎంతో ఉపయోగత్మకమైన గ్రామ సచివాలయ వాలంటీర్లను కూటమి ప్రభుత్వం తక్షణమే వీధుల్లోకి తీసుకొని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లలకు రూ.10. వేల వేతనం చెల్లించాలని ఆయన అన్నారు. ఎన్నికల నాటి నుండి నేటి వరకు పెండింగ్ లో ఉన్న వేతనాన్ని, ఇచ్చిన మాట ప్రకారం రూ.10.వేల చొప్పున రూ.40. వేల రూపాయలను వెంటనే చెల్లించాలన్నారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్స్ సమస్యలు పరిష్కారించే వరకు పోరాడతామని సంతోష్ కుమార్ హెచ్చరించారు. అనంతరం వాలంటీర్స్ మండల కమిటి ఎన్నిక జరిగింది. ఆ సంఘం అధ్యక్ష, కార్యాదర్శులుగా కథల జనార్దన్ రెడ్డి, కుడియం.వెంకటేష్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో 7.గురు కార్యాదర్శి వర్గ సభ్యులుగాను, 20మందితో మండల కమిటిని ఎన్నుకున్నారు.

## జర్జుల పంచాయతీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి : జర్జుల పంచాయతీ సర్పంచ్ డి.పార్తిమా

ముంచంగిపుట్టు నవంబర్ 20, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో జర్జుల పంచాయతీ అంబా పడ, జర్జుల కాలనీ, కడింబీరు బురదగుంట, గ్రామాలలో విద్యుత్ స్తంభాలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆయా గ్రామా ప్రజలు అందుబాటులో ఉండి సహకరించాలని జర్జుల సర్పంచ్ డి పొర్తిమా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు కోరారు. గతంలో సరైన విద్యుత్ సౌకర్యం లేక లో వోల్టేజ్ విద్యుత్‌తో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని సర్పంచ్ ప్రత్యేక చొరవతో గ్రామాలకు పూర్తి ఒల్టేజ్‌తో విద్యుత్ అందుబాటులో ఉంటుందని వైసిపి మండల అధ్యక్షులు పద్మారావు అన్నారు. ఆయా గ్రామాలకు సుమారుగా 42 ఫోల్స్ ఒక డిటిఆర్‌ను ఏర్పాటు చేశామన్నారు. గతంలో లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు ఆయా గ్రామాలకు డిటిఆర్ ఏర్పాటు చేయడంతో పూర్తిగా విద్యుత్ అందుబాటులో ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ మంజూరు చేసిన విద్యుత్ శాఖకు స్థానిక లైన్మెన్ కిముడు సత్తిబాబుకు స్థానిక సర్పంచ్, ఆయా గ్రామా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అవాస్ దివాస్ లబ్ధిదారులతో అవగాహన సదస్సు

పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త



పాడేరు మండలం ఐనాడా పంచాయతీ పెద్దపొలం జంగేడిపల్లి గ్రామాల్లో అవాస్ దివాస్ లబ్ధిదారులు అవగాహన వారోత్సవాలు బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హౌసింగ్ ఏ ఈ టి. ఈశ్వర్ రాజు మాట్లాడుతూ గృహనిర్మానాలపై లబ్ధిదారుల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమ్మలమ్మా, ఎంపీటీసీ తుపూరు ఎర్రయమ్మ,వార్డు మెంబర్లు గెమ్మెల్లి సుబ్బారావు, గృహ నిర్మాణ లబ్ధిదారులు గ్రాస్తులు పాల్గొన్నారు.

## జి సి సి పాలక వర్గం డైరెక్టర్లుగా 15 మంది నియామకం



పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థ(జిసిసి) రాష్ట్ర చైర్మన్‌గా కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే.దీంతో చైర్మన్‌గా శ్రావణ్ కుమార్ భాధ్యతలు స్వీకరించారు. ఐతే చైర్మన్ పాటు పూర్తి స్థాయి పాలక వర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.జిసిసి పూర్తి స్థాయి పాలక వర్గాన్ని ప్రభుత్వం 15 మంది సభ్యులతో నియమించింది.ఇందులో జన సేన,బిజెపి నాయకులతో పాటు టిడిపి నాయకులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి,సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు,(పాడేరు)జనసేన పార్టీ అరకు,పాడేరు నియోజకవర్గాల ఇంచార్జి డా.్నవపూరు గంగులయ్య,(పాడేరు)బిజెపి అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పొంగి రాజారావు,(అరకు) రంపచోడవరం టిడిపి నాయకురాలు గొర్లె దేబొర సునీత,టిడిపి చెందిన అరుణ్ కుమార్ నాయక్ సుగాలి (బనగానపల్లి),అవుల అరుణ (ఉదయగిరి),బుక్కా కృష్ణ నాయక్(ఉంగనూరు),చెవుల అంజయ్య(యర్రగొండపాలెం),దాసరి లక్ష్మిమి (ఎస్.కోట), కె.సేవ్యానాయక్(యర్రగొండపాలెం)కన్నపరాజు మ్నద్య (పోలవరం)మెదర రవి కుమార్ (పులివెందుల)ముదావత్ జీవుల నాయక్ (శ్రీశైలం),నిమ్మల నిబ్రం (పాలకొండ)రమావత్ రమేష్ నాయక్(గుంతకల్లు) నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## నారా లోకేష్‌ని కలిసిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు

ఎటపాక, నవంబరు 20, ప్రభాతవార్త




అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని భోజన విరామ సమయంలో కలిసి పోలవరం విలీన మండలాల సమస్యల గురించి చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఎటపాక మండలంలోని పోలవరం ముంపు భూములకు పరిహారం చెల్లించ వలసిందిగా మంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగింది. వెంటనే మంత్రి స్పందించి తన ఓఎస్డిని ఈ విషయంపై దృష్టి పెట్టాల్సిందిగా ఆదేశించడం జరిగింది. అలానే ఏజెన్సీలోని విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టాలని లోకేష్ ని కోరడం జరిగింది. పాడేరు జిల్లా కేంద్రం మా ప్రాంతానికి చాలా దూరంగా ఉందని ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు విలీన మండలాలు జిల్లా కేంద్రంగా గాని రంపచోడవరం జిల్లా కేంద్రంగా చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## అభివృద్ధి పేరుతో నిధులు పక్కదోరి పట్టిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు

గూడెంకొత్తవీధి నవంబర్ 20 ప్రభాతవార్త



అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను అధికారులు పక్కదోవ పట్టిస్తే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు డిమాండ్ చేశారు. మంగళవారం జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేవరపల్లి పంచాయితీ పరిధిలో గూనవాయిలంక గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించకుండానే గుత్తేదారుడు బిల్లులు ఎలా మార్చుకున్నారని అధికారులను ప్రశ్నించారు. ఎంబుకు చేయలేదని ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారని ఇష్టానుసారంగా గుత్తేదారులు వ్యవహరిస్తుంటే అధికారులు వత్తాసు పలుకుతూ బిల్లులు మంజూరు చేయటం సమంజసం కాదని మండిపడ్డారు.చిన్నచిన్న తప్పులు చేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్న అధికారులు లక్షల రూపాయలు ప్రజాధనం వృధా అవుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. మండలంలో అభివృద్ధి పనుల జాప్యంపై తక్షణమే విచారణ జరిపించాలని బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మండల కన్వీనర్ కొర్ర బలరాం, దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, రామారావు, రామకృష్ణ, సత్యనారాయణ, శాంతి బాబు, కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

చింతపల్లి నవంబర్ 20, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం బాలుర ఆశ్రమ పాఠశాలలో సిపిఎస్ రద్దుపాత పెన్షన్ సాధనకు ఏపీ సిపిఈఏ తలపెట్టిన మహాసభను మానవ హక్కుల దినం రోజున డిసెంబర్ 10వ తారీఖున విజయవాడలో జరుగుతున్నటువంటి కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని పాత పెన్షన్ సాధనకై ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయులపై ఉందని మన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందనీ, ఏపీ సిపిఈఏ జిల్లా అధ్యక్షులు మాసాడా ఈశ్వరరావు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుముల వెంకటరమణ జిల్లా ఆర్థిక కార్యదర్శి సాగేని .వెంకటరావు .ప్రసాదు అచ్యుత్ బాబు తదితరులు పాల్గొని పిలుపునివ్వడం జరిగింది.

## శ్రీ గౌరీ పరమేశ్వరులకు సారె ఊరేగింపు

పాడేరు,నవంబర్ 20,ప్రభాతవార్త



పాడేరు జూనియర్ కళాశాల మైదానం ప్రాంగణం పక్కన ఏర్పాటు చేసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మండపంలో కొలువుదీరి ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుదవారం సాయంత్రం అధిక సంఖ్యలో గౌరీసేవా సంఘం మహిళలు వివిధ రకాల పిండి వంటలు,పసుపు,కుంకుమ, గాజులు వివిధ రకాల పండ్లతో సారె ఊరేగింపు పాడేరు పట్టణంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. సారె ఊరేగింపు అనంతరం శ్రీ గౌరీ పరమేశ్వరులకు సారేను మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ ఎపి వెలుగు విఓఏ కలక్టరేట్ వద్ద ధర్నా



పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త

ఎపి.వెలుగు విఓఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆద్వర్యంలో సమస్యలు పరిష్కరించాలంటూ బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కాలపరి మితి సర్క్యులర్ రద్దు చేయాలని,హెచ్.ఆర్ పాలసి అమలు చేయాలని,10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విఓ ల మెర్జ్ ఆపాలి, కొత్త విఓల విఓఏ లతో సహా అన్ని రకాల బకాయిలు చెల్లించాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలంటూ కల్లెరెట్ ముందు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. వెలుగు విఓఎలు పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండపై పారిశుధ్యాన్ని మెరుగుపరచండి : డివిజినల్ పంచాయతీ అధికారి పీఎస్ కుమార్


పాడేరు,నవంబర్20, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక ప్రదేశం వంజంగిలో పారిశుధ్య నిర్వహణ సక్రమముగా చేపట్టి, పర్యావరణాన్ని కాపాడాలని ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి జారీ చేసిన ఆదేశాలను విధిగా పాటించాలని పాడేరు డివిజినల్ పంచాయతీ అధికారి శి.శీ. కుమార్ పంచాయతీరాజ్ ఉద్యోగులకు సూచించారు. బుధవారం సాయంత్రం ఆయన వంజంగి గ్రామాన్ని సందర్శించి, పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పాడేరు యం.పి.డి.ఓ ఈఓఆర్డీ తరచుగా వంజంగిలో పర్యటించాలని, అదనపు పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోని పాడేరు నుండి మేఘాల కొండ వరకూ రోజు వారీ పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. వంజంగిలో ప్రయివేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన రిసార్ట్‌లు, టెంట్స్ క్రమబద్ధీకరించాలని పర్యాటకుల నుండి విధిగా గుర్తింపు కార్డులు సేకరించాలని, రిజిష్టర్లు నిర్వహించాలని మరియు ప్రతీ రిసార్ట్ వద్ద సి.సి కెమెరాలు ఏర్పాటు చేయించడానికి రిసార్ట్‌లు, టెంట్స్ యజమానులకు అవగాహన కల్పించాలని పాడేరు యం.పి.డిఓ కు సూచించారు. కార్యక్రమములో ఈఓఆర్డీ రమేష్, యం.పి.డి ఓ డేవిడ్ రాజు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు జెన్ కొ సంస్థే పేమెంట్ చేయాలి

మోతుగూడెం, నవంబరు 20,ప్రభాతవార్త



ఏపీ జెన్ కో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసు దేవరావును విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు పలు సమస్యలపై బుధవారం చీఫ్ ఇంజనీర్ కార్యలయంలో కలిసారు. 20సం.లు నుండి విద్యుత్ సంస్థలో పని చేస్తున్న వారిని డైరెక్టర్ పేమెంట్ చేయాలి అర్హత బట్టి పర్మినెంట్ చేయాలి అని కోరడం జరిగింది. కాలిగా ఉన్న ఏపీ జెన్ కో ఇల్లు అద్దె ప్రాతి పదిక పే ఇప్పించాలి అని కోరడం జరిగింది. ఏపీ జెన్ కో హాస్పిటల్ నందు కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయం కలిపించాలి అని కోరడం జరిగింది సీఐటీయూ రిజనల్ సెక్రెటరీ రత్నాకర్, బివి రమణ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీల్లో బట్టబయలైన ఉపాధి హామీ నిధుల గోల్ మాల్

గూడెంకొత్తవీధి నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలో పలు ప్రాంతాలలో పనులు చేపట్ట కుండా నిధులు మంజూరు చేయడం, మరణించిన వారి పేర్ల మీద జాతీయ ఉపాధి హామీ పనులు నిర్వ హించడంపై అధికారులు సీరియస్ అయ్యారు. బుధవారం జీకేవీది కేంద్రంగా నిర్వహించిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ నిధుల గోల్ మాల్ బట్టబయలు చేశారు. అల్లూరి జిల్లా పిడి శివయ్య ఆధ్వర్యంలో తమ బృందంతో నిర్వహించిన తనిఖీలలో మండలంలో పలు అవకతవకలపై ఆరా తీశారు. పూర్తిస్థాయి నివేదిక తక్షణమే అందించి జరిగినా అవకతవకలపై క్లారిటీ ఇవ్వాలని స్థానిక మండల స్థాయి అధికారులను ఆదేశించారు.పనుల ప్రారంభించకుండా ఎటువంటి నిధులు మంజూరు చేయరాదని అలా చేసినచో తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చెల్లించిన నిధులను రికవరీ చేయాలని సూచించారు.డివిఓ నిర్మల దేవి, ఏవిఓ వెంకటేశ్వర్లు, ఏపిడి లోకేష్, ఏవో ఇమ్మానుయేల్, ఎంపీపీ కుమారి, సర్పంచులు ఎంపీటీసీలు, జాతీయ ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలి



చీపురుపల్లి, నవంబరు 20 ప్రభాతవార్త :

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని బహుజన సమాజ్‌పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఆర్.జి. శివప్రసాద్, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సబ్బి సత్యనారాయణ బుధవారం చీపురుపల్లి ప్రెస్‌క్లబ్ వద్ద విలేకర్లతో మాట్లాడారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 1966లో దళితుడైన తవణంపల్లి అమృతరావు విశాఖపట్నంలో అమరణ నిరాహారదీతో ప్రారంభించి ఉద్యమం నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంగా మారిందన్నారు. అప్పటి ఉద్యమంలో అప్పటి ప్రభుత్వ పాలనలో జరిపిన కాల్పులకు 32 మంది అమరులయ్యారన్నారు. పరిపాలనకు వచ్చిన ప్రాంతీయ పార్టీలన్నీ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మ నియమంటారు. కార్మికులకు హామీలు ఇస్తున్నారే తప్ప కేంద్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్ళడం లేదని వారు ఆరోపించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సైల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు కర్మాగారం పూర్తి సామర్థ్యంతో పని చేసే విధంగా అన్ని వనరులు సమకూర్చాలన్నారు. పదవీ విరమణ చేసిన వారి స్థానంలో కొత్త ఉద్యోగులను నియిమంచడంతో పాటు నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం యాజమాన్యం వేదింపులు కూడా ఉద్యోగులపైన నిలుపుదల చేయానారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా విశాఖ ఉక్కు కర్మాగారంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది బహుజనులు బజారున పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉక్కు ప్యాక్టరీని అమ్మాలన్న స్వార్థబుద్దిని కేంద్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణలో తెలుగు ప్రజలంతా ఐక్యమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్న పార్టీలకు తగిన సమయంలో బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సబ్బి సత్యనారాయణ, చీపురుపల్లి మండల అధ్యక్షుడు కె.గౌరీశంకర, డెంకాడ మండలాధ్యక్షుడు బి.వి నరిసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



నెల్లిమర్ల, నవంబరు 20 ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధలోని జరజాపుపేట గ్రామీణ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వరోత్సవాలు ముగింపు కార్యక్రమం గ్రంథాలయ నిర్వాహకురాలు జీనపాటి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జరజాపుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రేవల్ల ఆదినారాయణ పాల్గొన్నారు. గ్రంథాలయాలు అవశ్యకతని తెలియజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు సుంకరి వాసుదేవరావు, సత్యకాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన తెంటు



బొబ్బిలి, నవంబరు 20 ప్రభాతవార్త :

బొబ్బిలి నవంబర్ 20 బొబ్బిలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ రేష్మా శ్రీవారు ఐన యువ ఎన్ ఆర .ఐ తెంటు లక్ష్మునాయుడు తనకు ఇచ్చిన పదవికి తాను చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటి నుంచి టీడీపీలో ఉన్న తెంటుకు నియోజకవర్గంలో గట్టి పట్టు ఉందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదని చెప్పవచ్చు. ఏదిఏమైనా తెంటు అభిమానులకు ఈ పదవి ఊరట కలిగించే విషయం.

## గిరిజన కార్పొరేషన్ అభివృద్ధికి కృషి : రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్



శృంగవరపుకోట, నవంబరు 20 ప్రభాతవార్త

గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేష్‌కు సంబందించిన గిడ్డంగులను ఆయన పరిశీలించారు. అనంతరం చైర్మన్ శ్రావణ్‌కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశాలు మేరకు రాష్ట్రంలో జీసీసీ పరిధిలో ఉన్న అన్ని గిడ్డంగులను పరిశీలిస్తామని ఆయన తెలిపారు. ఉపయోగంలో ఎన్ని గిడ్డంగులు తయారు చేసే కూటమి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఇక కొండ రపాంతంలో గిరిజన ఉత్పత్తులను పెంచే దిశగా చర్యలు చేపడతామని గిరిజన రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా కోల్డ్ స్టోరేజిలు ఏర్పాటు చేయాలని చాలా డిమాండ్లు వస్తున్నాయని ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. గిరిజన ఉత్పత్తులు బాహ్య ప్రపంచానికి తెలిసేలా చర్యలు చేపడతామన్నారు. ఇక గిరిజన యువకుల ఉద్యోగ కల్పనకు ముఖ్యంగా కృషి చేస్తానని తెలిపారు. మరి కూటమి ప్రభుత్వం కొత్తగా నియమించిన 15 మంది గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్‌కు చైర్మన్ శ్రావణ్‌కుమార్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, ఈసీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి, ఎస్.కోట టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, పలువురు టీడీపీ నాయకులు, జీసీసీకి సంబంధించి అనంతగిరి బ్రాంచ్ మేనేజర్ బలరాం, పలువురు రేషన్ డిపో సేల్స్ మేన్‌లు తదితరులు పాల్గొనా న్నరు.

## వివాదస్పద భూమిని పరిశీలించిన తహశీల్దార్



మక్కువ, నవంబరు 20 ప్రభాతవార్త

మార్కొంపుట్టి పంచాయతీ పెదఘుశీల రెవెన్యూ పరిధిలోని వివాదం చోటు చేసుకున్న భూములను బుధవారం మండల తహశీల్దార్ ఇబ్రహీం తమ సిబ్బందితో వచ్చి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కొండపుట్టికి చెందిన దళితుల తరపున ఆర్ స ఎస్ జిల్లా కార్యదర్శి దంతులూరి వర్మ సమక్షంలో ఈ భూములను పరిశీలించారు. రైతు భాగవతల నరసింహులకు చెందిన సుమారు రెండు ఎకరాల భూమికి ఎప్లైన్‌కు దరఖాస్తు చేసుకోమని తహశీల్దార్ రైతుకు సూచించారు. జిరాయితీ భూములు పంటల నష్ట పరిచిన వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు తెలియజేసి స్కేచ్ రిపోర్ట్‌ను అందజేస్తామని తెలిపారు. వివాదానికి చోటు చేసుకున్న గడ్డ పోరంబోకు భూమికి 145 నోటీసులో ఉంచామని ఆయన తెలిపారు. ఆర్.సి.ఎస్ జిల్లా కార్యదర్శి వర్మ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు గతంలో సర్వే చేసి ఉంటే ఈ భూతగాదాఉల ఏర్పడేవే కాదని ఆయన అన్నారు. జిరాయితీ భూములపై ఎప్పుడు ఆర్‌పిఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా అక్రమణకు పూనుకోమని అన్నారు. జిరాయితీ భూమికి ఆనుకుని ఉన్న ఎల్సిసి భూమి నష్టంపై కూడా పోలీసులకు విచారణకు ఆదేశించామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మంల సర్వేయర్ లింగమూర్తి, స్థానిక సర్వే అసిస్టెంట్ మనీషా సురేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులతో సమావేశం




పార్వతీపురం, నవంబరు 20 ప్రభాతవార్త

పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్‌రెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు మేనేజర్లతో బ్యాంకులు వద్ద ఏటీఎంల వద్ద భద్రత ప్రమాణాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆర్థిక సైబరు నేరాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదవుతున్న సైబరు నేరాల నియంత్రణ కు బ్యాంకు అధికారులు కూడా బాద్యత వహించాలని, సైబరు కేసులను దర్యాప్తు చేసే పోలీసు అధికా రులకు తమ సహాయ, సహకారాలను అందించాని కోరారు. రానున్న రోజుల్లో చోరీలలో పొగొట్టుకున్న నగదు కన్నా సైబర మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పొగొట్టుకుంటున్నారన్నారు. ఈ నేరాలను తగ్గుముఖం పట్టేలా నగదు పొగొట్టుకున్న బాదితులకి న్యాయం చేసే దిశగా బ్యాంకు అధికారులు, పోలీసు వారు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యులు, గిరిజన ప్రాంతాలవాసులు మన పరిసర ప్రాంతంలో ఎక్కువగా ఉన్నందున వారు రోజు వారి కష్టపడి సంపాదించిన పొత్తు అవగాహన లోపం వెళ్ళ పొగొట్టుకుని బాధపడుతున్నారన్నారు. పోలీసు అధికారులు కూడా దర్యాప్తులో భాగంగానే బ్యాంకు నుంచి సమాచారాన్ని కోరడం జరుగుతుందన్న విషయానిన అధికారులు గ్రహించాలన్నారు. అదేవిధంగా కొంత్తగా బ్యాంకు అకౌంట్‌ను ప్రారంభించే సమయంలో వారి గుర్తింపు కార్డులను పూర్తిగా పరిశీలించిన తరువాతనే బ్యాంకు అకౌంట్ ప్రారంభమయ్యే విధంగా చూడాలన్నారు. నాన్‌లోకల్ వ్యాక్తులకు బ్యాంకు అకౌంట్ మంజూరు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సైబర్ మోసాలకు సంబందించిన కేసుల్లో సమయం చాలా ముఖ్యమైందన్నారు. బ్యాంకు వారు ఎంత వేగంగా సమాచారాన్ని ఇవ్వగలిగితే నిందితులు పరారీ కాకుండా దళితగతిన పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ఫేక్‌లోన్ యాప్‌ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింకులను పంపి ఇన్వెస్ట్‌మెంటు చేయాలని నమ్మించడం డిజిటల్ అరెస్టు, ఫెడెక్ స, బ్లూడాట్ కొరియర్స్ లోన్ యాప్ మోసాలు, తదితరు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో కరపత్రాలు, బ్యానర్లు వంటివి ఏర్పాటు చేస్తూ పోలీసువారితో కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఓ దిలీప్ కిరణ్, ఏఎస్పీ అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఎస్‌బి సిఐ రంగనాదం, డిసిసార్‌బి సిఐ ఎర్రంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



కురుపాం, నవంబరు 20 ప్రభాతవార్త

మండలంలోని నీలకంఠపురం పోలీస్టేషన్ పరిధిలో గంగన్నదరవలస వద్ద తయారీ చేయుటకు సిద్దంగా ఉన్న బెల్లంఊటను నీలకంఠాపురం పోలీసులు ధ్వంసం చేశారు. బుధవారం ఎస్.ఐ నీలకంఠరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సారా తయారీ స్థావరాలపై దాడి చేశారు. ఈ సందర్భంగా గంగన్నధరవలసలో సారా తయారీ స్థావరంపై దాడి నిర్వహించే వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడిలో ఎస.ఐ నీలకంఠరావు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రదానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



గుర్ల, నవంబరు 20 ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాల సబ్జెకు సముదాయ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడతూ విద్యార్థులు ప్రతిరోజూ హాజరయ్యేటట్లు చదువు పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా చేయాలని సూచించారు. నైపుణ్యాలు మెరుగుపరచి మంచి శాస్త్రవేత్తలుగా ఉన్నత విలువలు గల వ్యక్తులుగా తీర్చిదిద్దాల్సిన బాద్యత ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ సన్యాసిరాజు, ఎంఇఒ బానుప్రకాష్‌లు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో దొంగతనాలపై అవగాహన



రామభద్రపురం, నవంబరు 20 ప్రభాతవార్త

ఆర్టీసీ కాంప్లెక్స్ లో సెల్‌పోన్లు విలువైన వస్తువులు దొంగతనాలు జరగకుండా ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ వెలమల ప్రసాద్ కోరారు. సోమవారం సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రయాణీకులతో దొంగతనాలపై అవగాహన కల్పించారు. బస్సులు ఎక్కేటప్పుడు విలువైన వస్తువులను చూసుకోవాలని, ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు వెంటాడినట్లయితే సమాచారం పోలీసు వారికి తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ప్రయాణీకులతో పాటు ఇతర ప్రాపంతాల నుంచి వచ్చి రాత్రి వెళ్లల్లో కాంప్లెక్స్ లో పడుకోవడం జరుగుతున్నాయని పోలీసులు గస్తీ సమయంలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రయాణీకులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



పాచిపెంట, నవంబరు 20 ప్రభాతవార్త

పొలం పిలుస్తోంది కార యక్రమంలో భాగంగా మండలంలో పెద్ద కంచూరు శతాబి గ్రామాల్లో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. చివరి ఘట్టంగా చోడి పంట వెనెఉ్నలు సేకరించి నూర్చిన తరువాత పురుగు మందుల అవశేషాలు ఉన్నాయా లేదా అనే పరీక్ష జరుగుతుందని ఎలాంటి అవశేషాలు ఈ రైతులకు ఏపీ ఎస్‌సిఓపిసిఎ ద్వారా సర్టిఫికేషన్ చేసి ప్రకృతి ఉత్పత్తలను అందజేయడానికి వీలుటుందని వ్యవసాయ అధికారి తెలిపారు. రైతుల దగ్గర నుంచి చోడి పంట శాంపిల్స్‌ను సేకరించి పొలంబడి విధానంలో ఈ శాంపిల్స్ పరీక్షకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన పంటను పండిస్తూ పర్యావరణానికి హాని జరగకుండా నిరంతరం పంట విశ్లేషణ జరుపుతూ మిత్ర పురుగులను సంరక్షిస్తూ రైతును మేలైన వ్యవసాయ పద్దతులలో నిష్ణాతునిగా చేయడం కోసమే 14 వారాలపాటు పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి కిరణ్ ప్రకృతి సేద్య సిబ్బంది సురేష్, విజయ్‌రాజు రైతులు పాల్గొన్నారు.


## మనబడి మనతోట అమలుతీరు బేష్



గరుగుబిల్లి, నవంబరు 20 ప్రభాతవార్త

జిల్లాలో మనబడి మనతోట అమలు తీరు బాగుందని జిల్లా విద్యాశాఖాధికారి నల్ల తిరుపతినాయుడు అన్నారు. గరుగుబిల్లి మండలం తోటపల్లి జట్టు ట్రస్టు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉపాద్యక్షుడు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నల్ల తిరుపతినాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువు జీవితాల్లో వెలుగును ప్రసాదిస్తుందని, చదువుతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడం ప్రస్తుత తరుణంలో చాలా అవసరమని తెలిపారు. విద్యార్థి దశలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన అవసరమని అందువల్లనే మనబడి, మన తోట కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో బడితోటలను విస్తృతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని, ఇందుకు ఉపాధ్యాయులందరూ సహకరించాలని కోరారు. సుసంపన్నమైన సమాజం కోసం అందరం కృషి చేయాలని ప్రతి ఒక్కరూ ఎవరి పని వారు చేసుకోవడమే ఉత్తమమని పని చేయడానికి సిగ్గు పడరాదన్నారు. వీధి దీపాల వెలుగులో చదువుకుని ఎందరో మహనీయులుగా ఎదిగారని, చిన్నప్పుడు శతక పద్యాలు, నీతి పద్యాలు చదవడం ద్వారా విలువలు నేర్చుకున్నామని నేటి బాలలు కూడా ఇలాంటివి చదువుకోవాలని హితవు పలికారు. డాక్టర్ పారినాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర , విద్యాశాఖాధికారి పాఠశాలల్లో బడి తోటలు పెంపకంపై దిశా,నిర్దేశం చేయడం ఆనందించదగ్గ విషయమని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. ప్రకృతి విధానాలపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నలిచిన జి. అమృత, ఆర్.ప్రనీత, జి.లావణ్య, హెచ్చపు గీతిక, ఎల్.యశ్వంత్, తదితరులు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు విద్యాశాఖాధికారి అందజేశారు. ఈ కార్యక్రమంలో బడి నుంచి పొలంబడికి కన్సల్టెంట్ తుంబలి శివాజి, ప్రకృతి వ్యవసాయ జిల్లా అదనపు ప్రబందుకులు ప్రవీణ్‌కుమార, ఎస్.ఎఫ .ఎలు తిరుపతి, శారద, అన్నపూర్ణ, ముసలయ్య, శ్రీను, ప్రకృతి సిబ్బంది తోటపల్లి పాఠవాల విద్యార్థులు జట్టు ట్రస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తన సంస్థల ప్రతినిధులకివార్నింగ్ : రాబర్ట్‌పాల్



సాలూరు, నవంబరు 20 ప్రభాతవార్త

రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మిన అలాగే వారిపై రుబాబు చేసిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్‌పాల్ విత్తన సంస్థల ప్రతినిధులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నాసిరకం విత్తనాలతో పంట నష్టపోయిన రైతులు ప్రజావేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఈ మేరకు సాలూరు ఎ.ఎం.సి మార్కెట్‌యార్డ్‌లో ఉన్న అగ్రిల్యాబ్ కార్యాలయంలో రైతులు ఇంకా విత్తన సంస్థల ప్రతినిధులతో వ్యవసాయ అధికారి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలు ఆమ్మే ముందు ఏంఒయులు చేసే విత్తన సంస్థల ప్రతినిధులు ఇవ్వాలని అలాగే పంటకు నష్టం కలిగతే నష్ట పరిహారం తప్పనిసరిగా చెల్లించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా కొంత మంది రైతులకు నష్టపరిహారం వచ్చేటట్లు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఏడిఏ మధుసూధనరావు, ఏఓ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



గరివిడి, నవంబరు 20 ప్రభాతవార్త

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంథాలయ వారోత్స వాలు ఘనంగా జరిగాయి. వారోత్స వాల్లో భాంగం ఫాదర్ ఆఫ్ లైబ్రేరియన్ ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లైబ్రేరియన్ క్రాంతి విద్యార్థులకు గ్రంథాలయంపైఔ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన నిలయాలు గ్రంథాలయాని గ్రంథలయాలు సద్వినియోగం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థి లోకానికి ఉద్బోందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత లైబ్రరీలో పలు మ్యాగజైన్లఉ, అనేక పుస్తకాలు ప్రదర్శించి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.

## 32 పశువులు సీజ్



దత్తిరాజేరు, నవంబరు 20 ప్రభాతవార్త

ఎటువంటి అనుమతులు లేకుండా పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ రాజేష్ తెలిపారు. 32 ఎద్దులను చౌదంతివలస జంక్షన్ వద్ద మంగళవారం రాత్రి యానిమల్ క్యారియర్ ద్వారా రవాణా చేస్తున్న పశువులను పట్టుకుని సీజ చేశామన్నారు. రవాణా చేస్తున్న పశువులకు గడ్డి తగినంత నీరు లేకుండా తాళ్లతో కట్టి హింసించడం నేరమని డ్రైవర్ కాండ్రపు అపపలకొండ వాహన యజమానిపై గణేష్ కేసు నమోదు చేశామని ఎస్.ఐ తెలిపారు.



## మధుపాడలో పర్యటించిన ఆర్డీఓ కీర్తి



నెల్లిమర్ల, నవంబరు 20 ప్రభాతవార్త

విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారిణి డి.కీర్తి బుధవారం నెల్లిమర్లలో పర్యటించారు. నెల్లిమర్ల నగర పంచాయతీలో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. అలాగే మండలంలోని మధుపాడ గ్రామంలో సర్వే నెంబర్ ఒకటిలోని జిరాయితీ భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదు కావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, నల్లం శ్రీనివాసరావు ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన దరిమిలా ఆ భూమిని కూడా ఆమె బుధవారం పరిశీలించారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇందుకు సంబంధించి ప్రతిపాదన తయారు చేసి తన కార్యాలయానికి పంపించాలని తహశీల్దార్ సుదర్శనరావును ఆమె ఆదేశించారు. ఈ క్యాక్రమంలో తహశీల్దార్ సుదర్శనరావుతో పాటు మండల సర్వేయర్ టి.దివ్య, ఆనస, విఆర్ఒలు ఫిర్యాదుదారునల్లం శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమగ్ర నైపుణ్యాభివృద్ధిపై సమావేశం



బొబ్బిలి, నవంబరు 20 ప్రభాతవార్త

పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి ఆధ్వర్యంలో 16 సచివాయాలల్లో ఉన్న సెక్రటరీలందరికీ సమగ్ర నైపుణ్యాభివృద్ధిపై పట్టణంలో గల 15-59 సంవత్సరాలు వారందరికీ సర్వే చేసే నిమిత్తం నైపుణ్యం ఆఫ్ ద్వారా తమ క్లస్టర్ పరిధిలో ప్రతీ కుటుంబంలో ఉన్న అర్హులైన వారిని గుర్తించి సర్వేలో నమోదు చేయాలన్నారు. ఈ సర్వేను ప్రతష్టాత్మకంగా క్వాలిటీతో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సకాలంలో సక్రమంగా నిర్వహించాలని కమిషనర్ తెలిపారు. టౌన్ ప్రాజెక్టు అధికారి ఎం.జగన్మోహనరావు, మున్సిపల్ మేనేజర్ పి.వి.టి రాఘవాచార్యులు మండల ఇన్‌చార్జి కె.భవాని, మాస్టార్ ట్రైనర్ అశోక్, శంకరరావు, రెహింతుల్లాఖాన్ తదతరులు పాల్గొన్నారు.

## మైనర్లతో పని చేయించడం చట్ట విరుద్ధం



మక్కువ, నవంబరు 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం పలు దుకాణాల వద్ద చైల్డ్ లేబరు డ్రైవ్ నిర్వహించారు. పలు దుకాణాలు వద్ద చైల్డ్ లేబర్ డిపార్ట్‌మెంటు, చైల్డ్ లేబర్, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో డ్రైవ్ చేపట్టారు. బాలలను పెట్టొద్దని దుకాణ యజమానులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ ఎ.సుందరరావు, పార్వతీపురం మహిళా పోలీస్టేషన్ హెచ్.సి లావణ్య, సీఎస్‌డబ్ల్యు అచ్యుతరావు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ కళాశాలను సందర్శించిన ఏఎస్పీ అంకిత సురాణ



గరుగుబిల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త :

మండలంలోని ఉల్లిభద్ర గ్రామంలో హార్టికల్చర్ కళాశాలకు ఎఎస్పీ అంకిత సురాణ సందర్శించారు. కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ యాక్ట్ 1997 తెలియపరచి ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థితో ర్యాగింగ్‌ని నిర్మూలించడానికి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ రాజ్యలక్ష్మి, ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు సిబ్బంది, గరుగుబిల్లి ఎస్.ఐ పి.రమేష్‌నాయుడు దతరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో సంభాషించిన ఎమ్మెల్యే



కురుపాం, నవంబరు 20 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులైన తోటపల్లి, జంఝావతి రిజర్వాయర్లపై ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తన గళమెత్తి తన వాణిని వినిపించారు. బుధ వారం అసెంబ్లీలో మాట్లాడుతూ తోటపల్లి రిజర్వాయర్ నియోజకవర్గానికి అతి ముఖ్యమైన రిజర్వాయర్స్ దానిని ఆయకట్టు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని జీవో నెంబర్ 125 అమలు చేస్తే రైతులు ఎంతో ఉపయోగపడుతుందని కాబట్టి వెంటనే జివో మళ్ళీ అమలు చేయాలని ఆమె అన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అంతర్జాతీయ చిల్డ్రన్స్ డే




పార్వతీపురం, నవంబరు 20 ప్రభాతవార్త :

స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అంతర్జాతీయ చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని ఐఆర్‌పిడబ్ల్యుఎ సంస్థ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీసు అంకిత సురాన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్ధి దశ నుంచే నిర్ణయాలు జీవితంలో తీసుకోవాలని విద్యార్థి దశ నుంచే బాలల హక్కుల చట్టాలపై తెలుసుకోవాలని అంతేకాకుండా గోల్ నిర్ణయించుకుని ఆ విధంగా ప్లాన్‌గా జీవితంలో ముందుకు నడవాలన్నారు. తల్లిదండ్రులకు గురవులకు పేరు తీసుకొచ్చేలా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్యయ అద్యాపకులు రవికుమార్, గౌరీశంకర్, అద్యాపక సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుషిణిలో అక్రమణ స్థలాల్లో బోర్డులు పాతిన రెవెన్యూ అధికారులు



నెల్లిమర్ల, నవంబరు 20 ప్రభాతవార్త

మండలంలోని గుషిణి గ్రామ పరిధిలోని పలువురు అక్రమణ చేసే సాగు చేస్తున్న ప్రభుత్వ బంజరు పోరంబోకు భూముల్లో రెవెన్యూ అధికారులు బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన కనిగిరి శ్రీనివాసరావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు స్పందించారు. తహశీల్దార్ సుదర్శనరావు ఆదేశాలు మేరకు విఆర్ఓ గోవింద్ గ్రామానికి చేరుకుని ఆయా అక్రమణలకు గురైన భూఐముల్లో ఈ బుద్దులను పాతారు. ప్రభుత్వ భూములను అ్కమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ హెచ్చరించారు.

## తపాలాశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



శృంగవరపుకోట, నవంబరు 20 ప్రభాతవార్త

తపాలాశాఖ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్.కోట సబ్‌డివిజన్ పరిధిలో తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీసిఐ డీటీటీ మ్యాపింగ్ ప్రత్యేక క్యాంపులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం డీటీటీ మ్యాపింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టిన వినోదకుమార్, పోస్టల్ ఉద్యోగి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## కంచిలి ఎస్సైని కలిసిన వైకాపా నాయకులు

కంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త



కంచిలి పోలీస్ స్టేషన్‌కు బుధవారం నూతనంగా విచ్చేసిన ఎస్సై పారినాయుడుకు కంచిలి మండల వైఎస్సార్ సీపీ ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎఎంబి చైర్మన్ లడ్డుకేశవ పాత్రో, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాశి ధర్మారావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, పెద్దకొజ్జిరియా సర్పంచ్ పొందల ఢిల్లీరావు, చిన్న కొజ్జిరియా సర్పంచ్ గొనప సీతారాం, ఎస్‌ఆర్‌సిపురం సర్పంచ్ డొక్కర బలరాం పాల్గొన్నారు.

## గుండెపోటుతో విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకులు వీరాస్వామి మృతి

కంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త



కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన ప్రముఖ విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకులు మద్దు వీరాస్వామి (66) గత రాత్రి గుండెపోటుతో మరణించారు. జిల్లాస్థాయిలో ఇంగ్లీష్‌లో అపారమైన విషయ పరిజ్ఞానం కలిగిన వీరాస్వామి పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 5 డిగ్రీలు చేశారు. అంతేకాకుండా నిరంతరం ఇంగ్లీష్‌లో నూతన పరిశోధనలు చేస్తూ తెలుగులో ఉన్న వినాయక వ్రతకల్పం, త్రినాధ వ్రతకల్పం, కార్తీక పౌర్ణమి కథ మొదలగువాటిని ఇంగ్లీష్‌లోకి తర్జుమా చేశారు. పరిసర ప్రాంతాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు మార్గదర్శిగా ఉండేవారు. ఆయన మృతి పట్ల సోదరుడు సీనియర్ న్యాయ వాది మద్దు సర్వేశ్వరరావు, మద్దిల భీమారావు, పిల్లల లింగరాజు, గ్రామస్తులు నివాళులు అర్పించారు.



## 22న గ్రామసభలు నిర్వహించండి

వీరఘట్టం, నవంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోఇ జాబ్ కార్డ్స్ పునఃపరిశీలనపై ఈ నెల 22వ తేదీన అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే ఏడు రికార్డులను అప్‌డేట్ చేస్తూ సిద్ధంగా ఉంచాలి అన్నారు. అదేవిధంగా పల్లెపండుగ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎవరైనా ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏపీఓ జి.సత్యంనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితురాలికి రూ.10వేలు ఆర్థికసాయం

కవిటి, నవంబర్ 20 ప్రభాతవార్త



కవిటి కాలనీలో ఉన్న పొట్టి ముత్యాలు గుండె మరియు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నది. ఈమె వైద్య ఖర్చుల నిమిత్తం కవిటి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పది వేల రూపాయలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పాండవ శేఖర్, ఆరంగి మధు, పొల్లాయి లక్ష్మణమూర్తి, బావన రవి, తెప్పల మోహనరావు, జ్ఞానానంద స్వామి, పొల్లాయి సింహాచలం, గొరకల రామారావు, వజ్జ రంగారావు, గేదెల ప్రకాష్, నెయ్యిల జానకిరామ్,పిన్నింటి శేఖర్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నౌపడాకు స్వచ్ఛమైన తాగునీటిని అందించండి..!

### తెదేపా యువనాయకులు సుగ్గు

సంతబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త



నౌపడా పంచాయతీకి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఈ సలీమ్‌కు నౌపడ తెదేపా యువ నాయకులు సుగ్గు శాంతిస్వరూప్ రెడ్డి కోరారు. నౌపడా పంచాయతీలో 8వేలు జనాభా పైగా నివశిస్తున్నారని, ఇప్పటికి స్వచ్ఛమైన తాగునీరు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నౌపడ పంచాయతీలో ఎక్కడ చూసిన ఉప్పునీరే పడుతుందని దీనిని తాగునీటిగా వాడలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శాశ్వతంగా పరిష్కరించాలని ఎస్ఈని ఆయన కోరారు. నౌపడ, సీతానగరం, కుర్మనాధపురం, పాలవానిపేట, జగన్నాధపురం గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని స్వరూప్ కోరారు.

## కంపు కొడుతున్న కనకాద్రి చెరువు...

### ముక్కు మూసుకుని ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ ప్రయాణీకులు

ఆముదాలవలస, నవంబర్ 20 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో ప్రధాన రహదారికి ఆనించి ఉన్న కనకాద్రి చెరువు కంపు కొడుతుందని ఆర్టీసీ ప్రయాణీకులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. కనకాద్రి చెరువు నుంచి వస్తున్న దుర్వాసన వెదజల్లడంతో ఆర్టీసీ ప్రయాణీకులు ఎవరు కాంప్లెక్స్‌లోకి రావడం లేదని ఆర్టీసీ సిబ్బంది ఆరోపిస ఉతన్నారు. కనకాద్రి చెరువు మొత్తం ఆక్రమణలతో ఉండడంతో ఆయా పరిసర ప్రాంతాల ఇంటి నుంచి వస్తున్న కాలుష్యాలను కనకాద్రి చెరువులో కలవడంతో నీరు కలుషితమై దుర్వాసన రావడంతో ఆర్టీసీ ప్రయాణీకులతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆటో డ్రైవర్లు, పరిసర ప్రాంత ప్రజలు ముక్కున వేలేసుకుని వెళ్లవల్సి వస్తుందని ఈ దుర్వాసన తట్టుకోలేక ఆర్టీసీ ప్రయాణీకులు కాంప్లెక్స్‌లకి రాకపోవడంతో ఆర్టీసీకి రావల్సిన ఆదాయం కోల్పోవడం జరుగుతుందని సిబ్బంది ఆరోపిస్తున్నారు. కనకాద్రి చెరువులోకి పరిసర ప్రాంతాల ఇళ్ల నుంచి మురికినీరు చెరవులో విడిచిపెట్టడంతో పాటు చేపలకు సంబంధించిన కొని ్న రకాల ఎరువులను నీటిలో కలపడం వల్ల ఈ దుర్వాసన వస్తుందని కొంత మంది ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నుంచి మురికి నీరుతో పాటు అన్నా క్యాంటీన్ నుంచి వస్తున్న కలుషితమైన నీరుతో మరికొంత వరకు చెరువులో కలవడం వల్ల ఈ దుర్వాసన వస్తుందని తోటి ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కలుషితమైన నీరు నుంచి వచ్చిన దుర్వాసన నుంచి ప్రజలను కాపాడవల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ దుర్వాసన వల్ల ప్రజలు పలు వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే ఈ దుర్వాసన నుంచి ప్రజలను కాపాడవల్సిన అవసరం ప్రజాప్రతినిధులపైన, అధికారులపై ఉందని పలువురు అంటున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ సిబ్బంది బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.

## నేడు శ్రీనవదుర్గమ్మ అమ్మవారి దేవాలయ ఆధ్వర్యంలో మహా అన్నదానం

రాజాం, నవంబర్ 20 ప్రభాతవార్త



శ్రీనవదుర్గమ్మ అమ్మవారి దేవాలయ ఆధ్వర్యంలో నేడు మహా అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సూర్య దుర్గ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త వానపల్లి నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా భవాని భక్తులు ముడుపుల రూపంలో అమ్మవారికి బియ్యాన్ని సమర్పిస్తార. ఈ విధంగా సమర్పించిన వాటితో సుమారుగా 10వేల మందికి అన్నదానం చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు, ప్రజలు విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

## మార్చి 31లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి

ఆముదాలవలస, నవంబర్ 20 ప్రభాతవార్త



ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలని ఆముదాలవలస మండల హౌసింగ్ ఏఈ ధర్మేంద్ర తెలిపారు. సైలాడ హౌసింగ్ కాలనీలో బుధవారం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. వచ్చే ఏడాది 31 మార్చిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే త్వరితగతిన బిల్లులు మంజూరవుతాయని లబ్ధిదారులకు తెలియజేశారు. ఇళ్ల నిర్మాణాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. సకాలంలో ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయకుంటే ప్రభుత్వం చేపట్టే చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఇళ్ల నిర్మానాలు పూర్తి చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లును ప్రభుత్వం సకాలంలో మంజూరు చేస్తుందన్నారు. ఈ పరిశీలనలో మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్, వీఆర్వో అప్పారావు ఉన్నారు.

## బహు వార్షిక పశుగ్రాసాలకు ప్రభుత్వ ఆసరా

కోటబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త



ప్రభుత్వం కన్వర్జన్సీ పద్ధతిలో పశుసంవర్ధక శాఖ మరియు మహాత్మాగాంధీ గ్రామీణఉపాధిహామీ పథకం ద్వారా బహు వార్షిక పశుగ్రాసాల సాగుని ప్రోత్సహించడం జరుగుతుందని దీని కోసం ఒక సంవత్సరం పాటు సాగు ఖర్చులను ప్రభుత్వం అందజేస్తుందని దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. వీటిని సాగు చేయాలనుకున్నవారు బహు వార్షిక పశుగ్రాసాల సాగు కోసం విత్తనాలు గాని, పిలకలు గాని తెలిసిన పాడి రైతుల వద్ద గాని, పశువైద్యాధికారి సూచించిన అమ్మకందారు వద్దనైనా కొనవచ్చునన్నారు. ఈ సాగుకు ఒక సంవత్సరంనకు 10సెంట్ల విస్తీర్ణంకు రూ.6599లు, 20 సెంట్లుకు రూ.13,197లు, 30సెంట్లుకు రూ.19,795లు, 40సెంట్లు విస్తీర్ణంకు రూ.26,394లు, 50 సెంట్ల విస్తీర్ణంకు రూ.32,992లు ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని కావున అర్హత గల పాడి రైతులు త్వరగా స్పందించి పథకంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటాలి : ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి క్రీడల్లో సీతంపేట ఐటీడీఏకి చెందిన గిరిజన విద్యార్థులు సత్తా చాటాలని ఐటీడీఏ పిఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ఇటీవల క్లస్టర్ స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఐటీడీఏ స్థాయిలో పోటీలను నిర్వహించారు. ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు. ఐటీడీఏ ఏపీఓ జి.చిన్నబాబు, ఏఓ సునీల్, డిడి అన్నదొర, డిప్యూటీ ఈఓ నారాయుడు, ఏటిడబ్ల్యుఓ మంగవేణి, ఎఎంఓ కోటిబాబు, జిసిడిఓ రాములమ్మ, సీఎంఓ చిరంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## 108ను ప్రభుత్వమే నిర్వహించాలి.. ఈ నెల 25 నుంచి సమ్మెబాట

వీరఘట్టం, నవంబర్ 20 ప్రభాతవార్త



108 వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించరాదని అలాగే తమ డిమాండ్లును తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వీరఘట్టం 108 సిబ్బంది బుధవారం నిరసన చేపట్టారు. తామంతా గత 18 సంవత్సరాలుగా ఈ నెల 108 వ్యవస్థలో పని చేస్తున్నామని 108 నిర్వహణ బాధ్యతను కార్పొరేట్ వ్యవస్థకు కట్టబెట్టడం వలన ప్రజాధనం దుర్వినియోగం అవుతుందే తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారన్నారు. ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని అందువలన తామంతా ఈ నెల 25వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తమని వైద్య ఆరోగ్య శాఖ శాశ్వత ఉద్యోగస్తులుగా గుర్తించాలని సర్వీస్ ప్రొవైడర్లు మారినప్పుడల్లా తాము ఆర్థికంగా చిదిగిపోతున్నామని కావున ఈ సర్వీస్ పొవైడ్ నుంచి తమకు రావల్సిన జీతం, ఇంక్రిమెంట్, గ్రాట్యూటీ, లీవ్ ఎన్కాష్మెంట్ ఇప్పించే బ్యాధ్యత ప్రభుత్వం వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఉద్యోగస్తుల వలె తమకు 3 షిఫ్ట్‌లా విధానం (8 గంటలు పని) అమలు ఇదే విషయాన్ని ప్రభుత్వానికి, అరవింద మేనేజ్మెంట్‌కు తాము పలుమార్లు విన్నవించుకోవడం జరిగిందన్నారు. ఇటు ప్రభుత్వం గాని, అటు అరవింద్ యాజమాన్యం గాని తమ సమస్యలను ప్రయత్నించే దాఖలాలు కనిపించకపోవడంతో ఈ సమ్మెకు దిగవల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంటిలు ఏ.ధనుంజయ, ఏ.శ్రీనివాస్, పైలెట్లు ఎల్.చంద్రం, ఎస్.శంకరరావు ఉన్నారు.

## గుంతలు లేని రహదారులే ప్రభుత్వం లక్ష్యం

సంతబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త



గుంతలు లేని రహదారులు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశంపార్టీ యువ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్‌రెడ్డి అన్నారు. మండలంలోని నౌపడ-వెంకటాపురం రహదారి మరమ్మతు పనులకు బుధవారం ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈరహదారి మరమ్మతు పనులకు ప్రభుత్వం 5లక్షల రూపాయలు మంజూరు చేసింది. రహదారులు భవనాల శాఖ జేఈ జగదీష్, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## శ్రీపోలిపల్లి పైడితల్లమ్మ హుండీ లెక్కింపు

రాజాం, నవంబర్ 20 ప్రభాతవార్త

శ్రీపోలిపల్లి పైడి తలమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించామని ఆలయ ఈఓ బలివాడ మాధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60రోజులకు గాను సుమారు 1.23 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓతో పాటు శ్రీనవదుర్గ అమ్మవారి ఈఓ శ్యామలరావు, దుర్గారావు, మిగతా సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఉన్నతి సర్వేను వేగవంతం చేయాలి

కోటబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త

ఉన్నతి సర్వేను వేగవంతం చేయాలని స్థానిక ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మండలంలో వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబాలలో విద్యావంతులైన వారికి స్వయం ఉపాధి కల్పన కోసం సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేను వేగవంతం చేయాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో 80 నుంచి 99 రోజులు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు చేరుకునే విధంగా పనులు కల్పించాలన్నారు. అలాగే గ్రామాల్లో మొదట విడతగా రైతులకు మంజూరయ్యే గోశాల నిర్మాణాలను పూర్తయ్యే విధంగా, అలాగే గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు, సోప్ పిట్‌లు నిర్మానాలు వేగవంతం చేయాలని, వీటిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఏపీఓ జి.హరిప్రసాద్, ఈసీ టి.రాంబాబు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## ఇంటిలిజెన్స్‌కు బదిలీ అయిన ఎస్సై ఎం.ఎ.అహ్మద్

కొత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త



స్థానిక ఎస్సై ఎం.ఎ.అహ్మద్‌ను ఇంటిలిజెన్స్‌కు బదిలీ చేస్తూ బుధవారం జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ (ఎస్‌పి) కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చి ంతాడ ప్రసాదరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. గడచిన 14 నెలలుగా ఎస్సై అహ్మద్ స్టేషన్ పరిధిలో అందించిన సేవలు గురించి కొనియాడారు. ఎస్సైగా తన వృత్తిని ఎంతో బాధ్యతగా చిత్తశుద్ధితో పని చేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించారని సిఐ చింతాడ ప్రసాద్ తెలిపారు. సీఐ చింతాడ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది వీడ్కోలు పలుకుతూ ఎస్సై ఎం.ఎ.అహ్మద్‌ను ఘనంగా సన్మానం చేశారు.

## పలువురు మృతుల కుటుంబాలకు పరామర్శించిన తిలక్

కోటబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురు మృతుల కుటుంబాలను బుధవారం వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ పరామర్శించారు. మండలం చిన్నసాన గ్రామం వైకాపా సీనియర్ నాయకులు మేడిబోయిన నారాయణరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి, అలాగే అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త బలగ తులసయ్య తండ్రి బలగ అడివయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన బోనాల కూర్మారావు గత కొద్దికాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుండడంతో ఆయన పరామర్శించారు. వీరి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణ, వైకాపా సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, గంగారాం, సర్పంచ్ పేడాడ వెంకటరావు, స్థానిక సర్పంచ్ బోనెల ఎల్లయ్య, బగ్గు వేణు, సింగార నారాయణరావు, రొక్కం శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.




విజయవాడలో తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్‌ను తెలుగుదేశం పార్టీ కంచిలి మండల కన్వీనర్ మాదన రామారావు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అశోక్‌బాబుతో కలిసి కంచిలి మండలంలోని పలు సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రభాతవార్త-కంచిలి



శ్రీకాకుళం వార్త

## అణుశక్తిపై అవగాహన కోసం 'ఆటమ్ ఆన్ వీల్స్' ప్రారంభం

అరసవిల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



భారత ప్రభుత్వ అటామిక్ ఎనర్జీ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పిసిఐఎల్) అణుశక్తి యొక్క ప్రయోజనాలు మరియు సామాజిక ఉపయోగాల గురించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు భారతదేశంలో అణు విద్యుత్ కర్మాగారాలను సురక్షితంగా నిర్వహించడం గురించి ప్రజలకు తెలియజేసేందుకు భారతదేశ వ్యాప్తంగా వరుసగా అనేక ప్రచారాలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆటమ్ ఆన్ వీల్స్ అనే ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రచారాలను ప్రారంభించారు. శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్‌పిసిఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అమితేష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ విద్యార్థులకు రేడియేషన్, అణు వ్యర్థాల నిర్వహణ, రక్షణ గురించి లోతుగా తదితర వాటితో సహా అణు విద్యుత్ యొక్క వివిధ అంశాల గురించి వివరించారు. అన్ని సోర్సుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ గురించి అణువిదు యత్‌ను క్లీన్, గ్రీన్, సురక్షితమైన మరియు సుస్థిరమైన విధానంలో ఉత్పత్తి చేసే ప్రక్రియ గురించి తెలిపారు. ప్రజల్లో అణు శక్తి గురించి చైతన్యాన్ని పెంచేందుకు ఎన్‌పిసిఐఎల్ చేసిన కృషిని ఆ సంస్థ కోవాడ ప్రాజెక్ట్ హెడ్ రవికుమార్ బల్ల వివరించారు. రానున్న 3 నెలల్లో శ్రీకాకుళం జిల్లాలోని కోవాడలో నెలకొల్పబోతున్న అటామిక్ పవర్ ప్రాజెక్ట్ పరిసర గ్రామాల్లోని పంచాయతీ భవన్, స్కూళ్లు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సెంటర్లు, తాలుకా భవన్ లాంటి ముఖ్యమైన ప్రదేశాలను ఈ మొబైల్ ఎగ్జిబిషన్ బస్సు కవర్ చేస్తుందని, అణుశక్తి యొక్క వివిధ అంశాలను ప్రజలకు వివరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఎన్.విశ్వనాథ్ వీటిని అందజేశారు. ఆశి గౌరీశంకర్‌రెడ్డి, ఆశి లతారెడ్డి, పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త



రోటరీక్లబ్ న్యూ జనరేషన్ మంత్‌లో భాగంగా వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిం చారు. చిత్రలేఖనం పోటీల్లో అనూ, శ్రీజ, సౌమ్యరాణి, శైలజ, లాస్య విజేతలుగా నిలిచారు. వ్యాసరచన పోటీల్లో సమీర, ఇందు, ఝాన్సీ, సంజన విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కె.రామారావు, ఎం.నవీన్‌కుమార్, బత్తుల షన్ముఖరావు, బాక తులసీదాస్ పాల్గొన్నారు.

## రెడ్డిక సంఘం శత వసంత ఉత్సవాలకు ఏర్పాట్లు



ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త

పూరి, గంజాం, గజపతి, శ్రీకాకుళం జిల్లా రెడ్డిక మహాజన పురోభివృద్ధి సంఘం ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా శత వసంత ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే ఏడాది మేలో ఈ వేడుకలు నిర్వహించేందుకు సన్నాహక సమావేశం నిర్వహించారు. కమిటీలు ఏర్పాటు చేసి అన్ని రెడ్డిక గ్రామాలకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేసి ముందుకు వెళ్లాలని సంఘ చరిత్ర, ఐక్యత, కట్టుబాట్లు ఉట్టి పడే విధంగా స్థూపం ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు.

## సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

సీతంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త



ఐటీడీఏ పరిధిలో గిరిజన గురుకులంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉపాధ్యాయులను, అధ్యాపకులను తక్షణమే రెగ్యులర్ చేయాలని కోరతూ బుధవారం స్థానిక ఐటీడీఏ ముఖ ద్వారం వద్ద శాంతియుత నిరసన దీక్ష కార్యక్రమాని ్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు చేపట్టారు. దీనికి ఏఏ జెఏసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం 2022 పిఆర్‌సి ప్రకారం తక్షణమే జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2024 డిఎస్‌సిలో గురుకులంలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ పోస్టులను మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సవర సాయికుమార్, బిడ్డిక రామ్మోహనరావు, బిడ్డిక ఉమామహేశ్వరరావు, కొండగొర్రి భాస్కరరావు, నిమ్మక హరిప్రసాద్, తోరిక తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పిసిఐ లింక్ కోసం పోస్టాఫీసును సంప్రదించండి

వీరఘట్టం, నవంబర్ 19 ప్రభాతవార్త

ఎన్‌పిసీఐ లింక్ కోసం దగ్గరలో ఉన్న పోస్టాఫీసును సంప్రదించి తమ సేవలను వినియోగించుకోవాలని వీరఘట్టం పోస్టల్‌శాఖ మంగళవారం ఒక ప్రకటనలో కోరింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తప్పకుండా పొందాలంటే తప్పనిసరిగా ఎన్‌పీసీఐ మ్యాపర్‌లో ఆధార్‌ను బ్యాంక్ అకౌంట్‌కు లింక్ చేయకపోతే వెంటనే పోస్టాఫీసుకి వెళ్లి ఐపిపిబి అకౌంట్‌ను ఓపెన్ చేయాలని వారు కోరారు. ఈ అకౌంట్లు ఓపెన్ చేసేందుకు కేవలం ఆధార్ నెంబర్, సెల్‌ఫోన్ ఉంటే సరిపోతుందని వారు తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలను డిబిటి ద్వారా పొందాలంటే తప్పనిసరిగా ఈ అకౌంట్‌ను ఓపెన్ చేసుకోవాలని వారు తెలిపారు. దీని వలన ఉపాధిహామీ పథకం, తల్లికి వందనం తదితర పథకాలతో పాటు ఫోన్‌పే ఇతరత్రా సౌకర్యాలను పొందేందుకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## గ్రంథాలయాలు సమాజ జ్ఞాన మందిరాలు

ఆముదాలవలస, నవంబర్ 20 ప్రభాతవార్త



గ్రంథాలయాలు సమాజంలో జ్ఞాన మందిరాలుగా నిలుస్తాయని పలువురు వక్తలు అన్నారు. బుధవారం రగంథాలయ వారోత్సవాలు ముగింపు సభలో పలువురు మాట్లాడారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ముగింపు కార్యక్రమం స్థానిక శాఖ గ్రంథాలయంలో జరగ్గా సభాధ్యక్షులుగా ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం కల్లేపల్లి అప్పలరాములు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా రోటరీక్లబ్ సహాయ గవర్నర్ జలుమూరు వెంకబాబు, విశిష్ట అతిథిగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనగర్ హైస్కూల్ బొడ్డేపల్లి రామకృష్ణలు గ్రంథాలయ విశిష్టతను వివరించారు. ఆహ్వానితులుగా బొంగు సత్యనారాయణ, రిటైర్డ్ హెచ్ఎం రోటరీ క్లబ్ తరపున భగవద్గీత గ్రంథాలను విద్యార్థులకు, హాజరైన పాధ్యాయులకు వితరణ చేశారు. బహుమతి ప్రధాతగా ఆముదాలవలస టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు పల్లె తేజ లక్ష్మి చేతుల మీదుగా వివిధ అంశాలలో నిర్వహించిన పరీక్షలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. శాఖ గ్రంథాలయ అధికారి అన్నెపు కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ముగించారు.



మండలంలో గౌడ్ కులస్తులకు గాను రాజపురం గ్రామానికి చెందిన టీడీపీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్‌ను పాతపట్నం నియోజకవర్గం నుంచి రాష్ట్రష గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించబడ్డారు. ప్రభాతవార్త-మెళియాపుట్టి

## చైనా మాస్టర్స్ సూపర్ బ్యాడ్మింటన్‌లో..
# అనుపమ సంచలనం



**ఢిల్లీ:** చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీ తొలి రౌండ్‌లో భారత్ యువ షట్లర్ అనుపమ ఉపాధ్యాయ సంచలనం సృష్టించింది. ప్రపంచ 15వ ర్యాంకర్, సీనియర్‌ను మట్టి కరిపించింది. చైనాలోని షెన్‌జెన్‌లో జరిగిన మాస్టర్స్ సూపర్ టోర్నమెంట్‌లో జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో 19 ఏళ్ల అనుపమ 21-17, 8-21, 22-20తో ప్రపంచ 15వ ర్యాంకర్, అమెరికాకు చెందిన బీవెన్ జెంగ్‌ను ఓడించింది. 48 నిముషాల పాటు హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో అమె అరంభం నుండే దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో మొదటి గేమ్‌లో 11-3తో అధిక్యం సాధించింది. తర్వాత జెంగ్ కోలుకున్నా అప్పటికే అధిక్యంలో ఉన్న అనుపమ అ గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో పుంజుకుంది. నిర్ణయాత్మక మూడో గేమ్ ఒక దశలో ఇరువురు 20-20తో సమంగా నిలిచినప్పటికీ జెంగ్ చేసిన తప్పిదాలతను స్వినియోగం చేసుకున్న భారత్ షట్లర్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో భార్యాభర్తల జంట సుమిత్‌రెడ్డి-సికిరెడ్డి 23-21, 17-21, 21-17తో అమెరికాకు చెందిన ప్రెస్లీ స్మిత్, జెన్నీ ద్వయాన్ని ఓడించి ప్రిక్వార్టర్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రియన్సు రాజావత్, మహిళల సింగిల్స్‌లో అకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.

# వరల్డ్ నంబర్ 1 హార్ధిక్ పాండ్యా


**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ క్రికెటర్ హార్ధిక్ పాండ్యా సత్తా చాటాడు. టీ20 పురుషుల ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సంపాదించాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో ఆలౌ రౌండ్ ప్రతిభతో ఆకట్టు కున్న హార్ధిక్‌నప్రపంచ నెంబర్ 1గా అవతరించాడు. ఈ మేరకు ఈ ర్యాకింగ్స్‌ను బుధవారం ఐసీసీ విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకిన హార్ధిక్ అగ్ర పీఠం కైవసం చేసుకున్నాడు. ఈ క్రమంలో నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ, ఇంగ్లండ్ విధ్వంసకర వీరుడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను హార్ధిక్ అధిగమించాడు. మరోవైపు టీమిండియా యువ సంచలనం, సెంచరీల విరుడు తిలక్‌వ వర్మ ఏకంగా 69 స్థానాలు ఎగబాకి టీ20 మెన్స్ బ్యాటర్స్ ర్యాకింగ్స్‌లో 3వ ర్యాంకు సాధించడం విశేషం. అదే విధంగా మరో శతకాల ప్లేయర్ సంజు శాంసన్ కూడా 17 స్తానాలు జంప్ చేసి 22వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఐసీసీ మెన్స్ ఆల్ రౌండర్ల ర్యాంక్‌లో టాప్ 5లో 244 రేటింగ్ పాయింట్లతో హార్ధిక్ పాండ్యా (భారత్) అగ్రస్థానంలో ఉండగా, 231 పాయింట్లతో దీపేంద్ర సింగ్ ఐరీ (నేపాల్) 2వ, 230 పాయింట్లతో లియామ్ లివింగ్‌స్టన్ (ఇంగ్లండ్), 209 పాయింట్లతో మార్కస్ స్లోయినిస్ (ఆస్ట్రేలియా), 209 పాయింట్లతో వనిందు హాసరంగ (శ్రీలంక) ఉన్నారు. అలాగే బ్యాటర్ల జాబితాలో 855 పాయింట్లతో ట్రవిస్ హెడ్ (ఆస్ట్రేలియా), 828 పాయింట్లతో ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), 806 పాయింట్లతో తిలక్ వర్మ (భారత్), 788 పాయింట్లతో సూర్యకుమార్ యాదవ్ (భారత్), 742 పాయింట్లతో బాబర్ అజం (పాకిస్థాన్) వరుసగా టాప్ 5 స్థానాల్లో ఉన్నారు.





## మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో..
# స్మృతి కళ్లు చెదిరే రన్నింగ్ క్యాచ్

**ఢిల్లీ:** మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో టిమిండియా స్టార్ ప్లేయర్ స్మృతి మంధన కళ్లు చెదిరే రన్నింగ్ క్యాచ్ పట్టుకుంది. డబ్ల్యూబీబీఎల్‌లో ఆడిలైడ్ స్ట్రయికర్స్‌కు ఆడే మంధన పెర్త్ స్కార్చర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అదిరిపోయే ఫీల్డింగ్ విన్యాసాన్ని ప్రదర్శించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి అమండ జేడ్ బౌలింగ్‌లో కార్లీ లీసన్ క్యాచ్‌ను పట్టుకుంది. స్కార్చర్స్ ఇన్నింగ్స్ 15వ తొలి బంతికి లీసన్ కవర్స్ దిశగా షాట్ ఆడగా, మిడ్ ఆఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న స్మృతి వెనక్కు పరిగెడుతూ కళ్లు చెదిరే క్యాచ్ పట్టుకుంది. ఈ మ్యాచ్‌లో స్మృతి మొత్తం 3 క్యాచ్‌లు పట్టుకుంది. ఈ మూడు అద్భుతమైన క్యాచ్‌లే కావడం విశేషం. మైదానంలో పాదరసంలా కదిలిన స్మృతి బ్యాట్‌తోనూ రాణించింది. 29 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 41 పరుగులు చేసింది. స్మృతి బ్యాట్‌తో, ఫీల్డ్‌తో రాణించడంతో ఆడిలైడ్ స్ట్రయికర్స్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ జట్టులో మందన 41 పరుగులు, కేటీ మ్యాక్ 41 పరుగులు, లారా వోల్వార్ట్ 48 పరుగులతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది.. స్కార్చర్స్ బౌలర్లలో అలానా కింగ్ 3 వికెట్లు, కెప్టెన్ షోఫీ డివైన్ 2 వికెట్లు పడగొట్టగా, క్లోఇన్స్‌వర్త్ ఒక వికెట్‌ను దక్కించుకుంది. అనంతరం 170 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిఇగిన స్కార్చర్స్ టీమ్ బ్యాటర్ మెగాన్ షట్ 3/19, ముసాంగ్వే 2/35, అమండ జేడ్ వెల్లింగ్టన్ 2/26, తహిల మెక్‌గ్రాత్ 1/27 ధాటికి నిర్ణీత ఓవర్లలో 139 పరుగులు మాత్రమే చేయగలిగిందిఇ. స్కార్చర్స్ ఇన్నింగ్స్‌లో బ్రూక్ హ్యాలీడే 47 పరుగులు, సోఫీ డివైన్ 35 పరుగులు, అలానా కింగ్ 29 పరుగులతో నాటౌట్‌గా ఒక మోస్తరు స్కోర్లు చేశారు.



# గవాస్కర్ ట్రోఫీ భారత్‌కు చావో రేవో





## వరల్డ్ టెస్టు ఫైనల్‌కు చేరాలంటే ఇదే కీలకం
## విధిగా 4-0తో సిరీస్ గెలవక తప్పని పరిస్థితి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్ రేపటి నుండి ప్రారంభం కాబోతోంది. ఈ సిరీస్ టీమిండియాకు చావో రేవో లాంటిదే అని చెప్పవచ్చు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు చేరాలంటే గావస్కర్ ట్రోఫీ 4-0తో సిరీస్ గెలవాల్సిన పరిస్థితి భారత్‌కు ఏర్పడింది. ఇది జరగాలంటే భారత్ బ్యాటర్లు అసాధరణంగా ప్రదర్శన చేయాల్సిందే. ఇటీవల సొంత గడ్డ మీద న్యూజిలాండ్ చేతిలో టీమిండియా వైట్‌వాష్‌కు గురి కావడంతో ప్రస్తుతం జట్టు ప్లేయర్లంతా తీవ్ర ఒత్తిడి, విమర్శలను ఎదుర్కొంటున్నారు. దీనికి తగినట్లుగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రాహుల్ లాంటి సీనియర్లు ఫామ్‌లో లేకరపోవడంతో పాటు, షమీ కూడా అందుబాటులో లేడు మరోపక్క ప్రత్యర్థి జట్టు గత రెండు సీజన్లలో వలె అంత తేలిగ్గా లొంగేలా కనిపించడం లేదు. ఆస్ట్రేలియా జట్టులో మ్యాచ్ విన్నర్లు చాలా మంది ఉన్నారు. అందరి కన్నా స్టీవ్ స్మిత్‌తో టీమిండియాకు ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ఆ మధ్యలో బాల్ టాంపరింగ్ వివాదం వల్ల ఓ రెండేళ్లు స్మిత్ ఇబ్బంది పడ్డాడు. అయితే అంతకు ముందు స్టీవ్ స్మిత్ ఎలా పరుగుల వరద పారించాడనేది అందరికీ తెలిసిందే. పైగా భారత్ జట్టు అంటే అతడికి ప్రియమైన ప్రత్యర్థిగా భావిస్తాడు. 2014లో ఏకంగా 4 సెంచరీలతో చెలరేగి ఆడిన స్టీవ్ స్మిత్, గత రెండు సిరీస్‌ల్లో మాత్రం ఒక మోస్తరు ప్రదర్శన మాత్రమే చేశాడు. గత ఏడాది ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియాపై శతకం బాది ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక ట్రావిస హెడ్, నిరుడు డబ్ల్యూటీసీ ఫైనల్‌తో పాటు, వన్డే ప్రపంచ కప్ తుది పోరులో భారత్‌ను దెబ్బ కొట్టిన దెబ్బ ఇప్పటికీ టీమిండియాను భయపెడుతోంది. అలాగే ఓపెనింగ్‌లో ఉస్మాన్ ఖవాజా, మూడో స్థానంలో లబుషేన్ వంటి మెరుగైన బ్యాటర్లు ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో హెడ్, కేరీ కీలక పాత్ర పోసించే సత్తా ఉంది. అంతేకాకుండా బౌలింగ్‌లోనూ ఆస్ట్రేలియా బలంగా ఉంది. కెప్టెన్ కమిన్స్‌తో పాటు, స్టార్క్, హేజల్ ఉడ్‌లను ఎదుర్కోవడం అంత ఈజీ కాదు. మరో పేసర్ బోలెండ్ కూడా మంచి ఊపు మీదే కనిపిస్తున్నాడు. కాగా ఆస్ట్రేలియా తమ తుది జట్టులో ఒక స్పిన్నర్‌కు ఛాన్స్ ఇస్తుంది కానీ, ఆ ఒక్కడూ అదిరే ప్రదర్శన చేస్తాడు. లైయన్ ఎలాంటి పిచ్‌పై అయినా టర్న్ చేసి వికెట్లు పడగొట్టగలడు. ఇక లోయరార్డర్‌లో ఆడే కమన్స్, స్టార్క్ బ్యాటింగ్‌లోనూ మంచి ప్రదర్శన చేయగలిగే సత్తా ఉంది. ఇంకా చెప్పాలంటే ఆస్ట్రేలియాకు సిరీస్‌లో ఏకైక సమస్య, ఖావాజాకు సరైన ఓపెనింగ్ భాగస్వామి ఉండకపోవడమే. వార్నర్ రిటైర్ అయ్యాక స్మిత్‌ను ఆ స్థానంలో ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఇక పోతే కొత్త ప్లేయర్ మెక్స్వీనికి అవకాశమిచ్చారు. అతడు కూడా గణనీయంగా సత్తా కలిగిన ప్లేయర్‌గానే భావించి జట్టులో చోటిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా ఎంత వరకూ వ్యూహాత్మకంగా ఆడి విజయం సాధించి, తద్వారా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు వెళుతుందనేది సర్వత్రా ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు.

# శ్రీలంక, న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు

**ఢిల్లీ:** శ్రీలంక, న్యూజిలాండ్ మధ్య మూడో వన్డే మ్యాచ్ అర్ధంతరంగా రద్దయింది. పల్లెకెలె వేదికగా ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన మూడో వన్డే వర్షం కారణంగా నిలిపివేసినట్లు అంపైర్లు ప్రకటించారు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 21 ఓవర్ల పాటు సజావుగా సగింది. ఆ తర్వాత ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. మ్యాచ్ ఆగిపోయే సమయానికి న్యూజిలాండ్ వికెట్ నష్టానికి 112 పరుగులు చేసింది. టీమ్ రాబిన్సన్ 9 పరుగులు చేసి ఔట్ కాగా, విల్ యంగ్ 56 పరుగులు, హెన్రీ నికోల్స 46 పరుగులతో అజేయంగా నిలిచారు. లంక బౌలర్లలో మొహమ్మద్ షిరాజ్‌కు ఓ వికెట్ దక్కింది.. కాగా, మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో శ్రీలంక తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ఆధిక్యాన్ని సంపాదించుకుంది. తద్వారా 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.. ఈ సిరస్‌కు ముందు రిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 1-1తో డ్రా అయింది. రెండు మ్యాచ్‌ల ట20, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ల కోసం న్యూజిలాండ్ జట్టు శ్రీలంకలో పర్యటించింది..



# వాణిజ్యం


# 70.95 బిలియన్ డాలర్లకు విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ఇండస్ట్రియల్ ఛాంబర్ సీఐఐ ప్రకారం మేక్ ఇన్ఇండియా వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వివిధ రంగాలకు ఉత్పత్తి అనుబంధిత ప్రోత్సాహక పథకాలు (పీఎల్ఐ) భారతదేశంలో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడానికి విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో సహాయపడుతున్నాయని పేర్కొంది. రోడ్లు, రైల్వేలు, ఓడరేవుల వంటి మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం పెట్టుబడులు పెంచడంతో దేశీయ పరిశ్రమను మరింత పోటీగా మారుస్తున్నాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు రాసిన లేఖలో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు భారతదేశానికి అనుకూలంగా మారడంతో అదే సమయంలో భారతదేశంలో విధాన మార్పు కూడా సంభవించిందని అనేకప్రపంచ కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను విస్తరించాలని చూస్తున్నాయని నవంబర్ 5న రాసిన లేఖలో పేర్కొన్నారు. ఎఫ్‌డీఐ ఇన్‌ఫ్లోలు 2014-15లో 45.14 బిలియన్‌ల డాలర్ల నుంచి 2023-24 నాటికి 70.95 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ పెట్టుబడుల పెంపుతో భారతదేశంలో ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్ప డానికి విదేశీ పెట్టుబడి దారుల ఆసక్తిని తెలియ జేస్తున్నాయి. ముఖ్యంగా పీఎల్ఐ పథకాలు భారీ పెట్టుబడులను ఆకర్షించాయి. ఆటో, ఎలక్ట్రానిక్స్, మెషినరీ, కెమికల్స్, షిప్పింగ్, రైల్వేస్, ఇతర రంగాలలో భారతదేశానికి సంబంధించిన తయారీ సామర్థ్యాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేక్ ఇన్ ఇండియా చొరవలోని ప్రతి అంశాన్ని, వ్యాపారాన్ని సులభతరం చేయడం, లాజిస్టిక్స్, కనెక్టివిటీ, పెట్టుబడి ప్రమోషన్ విషయాల్లో వినూత్న విధానాలు పెట్టుబడి దారులను ఆకర్షిస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు.



# విశాల్ మెగా మార్ట్ ఐపిఒ!

**ముంబై, నవంబరు 20:** సూపర్ మార్కెట్ చైన్ విశాల్ మెగా మార్ట్ పబ్లిక్ ఇష్యూ బాటలో సాగుతున్నట్లు చూపిస్తుంది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం డిసెంబర్‌లో ఐపీవో చేపట్టనుంది. రూ.8,000 కోట్లు సమీకరించే ప్రణాళికలో ఉంది. పీఈ దిగ్గజం కేదారా కేపిటల్ అండ్ పార్ట్నర్స్‌కి పెట్టుబడులున్న కంపెనీ లిస్టయితే 2024 యేడాదికి అతిపెద్ద ఇష్యూగా నిలవనుంది. ఇంకా దేశీయ ప్రైమరీ మార్కెట్లో నాలుగో పెద్ద ఐపీవోగా రికార్డులకు ఎక్కనుంది. మార్చితో ముగిసిన (2023-24) రూ.8,912 కోట్ల ఆదాయం, రూ.462 కోట్ల నికర లాభం ఆర్జించింది. వాస్తవానికి దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇటీవల నమోదవుతున్న దిద్దుబాట్ల కారణంగా నవంబర్‌లో చేపట్టిన ఇష్యూని విశాల్ మెగామార్ట్ డిసెంబర్‌కు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కంపెనీ ఇప్పటికే లండన్, సింగపూర్ తదితర ప్రాంతాలలో రోడ్లపై విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లతో చర్చలు సంబంధిత వ్యక్తులకు చేరాయి. కాగా వచ్చే నెల మధ్యలో చేపటనున్న ఐపీవోలో రాజా ఈక్విటీ జారీలేనట్లు కనిపిస్తోంది.




నిధుల సమీకరణకు వీలుగా హోల్డింగ్ కంపెనీ సంయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి వాటాలు విక్రయించబడతాయి. ప్రస్తుతం విశాల్ మేగామార్ట్‌లలో సంయత్ సర్వీసెస్‌కు 96.55 శాతం వాటా ఉంది. కంపెనీ సీఈవో గుణేందర్ కపూర్ వాటా 2.45శాతంగా ఉంది. సుమారు 626 సూపర్ మార్కెట్ల ద్వారా కంపెనీ దుస్తులు, ఎఫ్ఎక్స్, సాధారణ వర్తక వస్తువులు తదితర పలు ప్రొడక్టులను విక్రయిస్తోంది.


# వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై విప్రో చైర్మన్ కొత్త పంథా

**ముంబై, నవంబరు 20:** వర్క్‌లైఫ్‌బ్యాలెన్స్ అంశంపై ఎప్పుడూ భిన్నాభిప్రాయాలు వినిపిస్తూనే ఉంటాయి. పని వ్యక్తిగత జీవితం మధ్య సమతూకం చాలా ముఖ్యమైనదని కొందరు భావిస్తుంటే, పనికే ఎక్కువ సమయం కేటాయించాలని వాదించేవారూ ఉన్నారు. తాజాగా ఈ అంశంపై విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ మాట్లాడారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చాలా ముఖ్యమైనదన్న ఆయన, విషయం ఇప్పుడు వివాదంగా మారిపోయింది.

బెంగళూరు టెక్ సమ్మిట్ 2024లో పాల్గొన్న రిషద్ ప్రేమ్ జీ వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ గురించి మాట్లాడారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యమైన అంశం. కోవిడ్ విజృంభణ కంటే ముందు ఈ విషయాన్ని తెలుసుకున్నా. ఆ తర్వాత వచ్చిన హైబ్రిడ్ వర్కింగ్ మోడల్ కూడా వర్క్ లైఫ్ బ్యాలెన్స్ సాయపడుతుందని నమ్మాలా అని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఒకప్పుడు ఆఫీసుకు వచ్చి పని ముగించుకొని ఇంటికి వెళ్లాక మిగిలిన సమయం అంతా కుటుంబంతో గడిపేవాళ్లం. కానీ ఉద్యోగుల అభిప్రాయాలు మారాయి. ఇప్పుడు విధులు నిర్వహించే సమయంలోనూ ఇన్‌స్టాగ్రామ్ స్క్రోల్ చేయడానికి టైం కావాలని కోరుకుంటున్నారు. అలా కొంత సమయం కూడా పనిచేయడం లేదు అని ప్రేమజీ అన్నారు. పని గంటల విషయంలో ఇన్ఫోసిస్ నారాయణ (నారాయణ మూర్తి) మూర్తి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రేమ్‌జి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వారానికి 70 గంటల పని చేయాలనే తన విధానానికి తుది వరకు మద్దతు ఉంటుందని నారాయణమూర్తి తాజాగా పునరుద్ఘాటించారు. అంతేకాదు తనకు లైఫ్ బ్యాలెన్స్ విధానంపై విశ్వాసం లేదని వెల్లడించిన విషయం తెలిసిందే.

# జాగ్వార్ కొత్త లోగో ఆవిష్కరణ

**ముంబై, నవంబరు 20:** టాటామోటార్స్ యాజమాన్యంలోని లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ (జాగస్) కొత్త లోగోను ఆవిష్కరించింది. త్వరలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకురానున్న తరుణంలో లోగోను సరికొత్తగా తీర్చిదిద్దింది. కాపీ నాథింగ్ క్యాప్షన్‌లో లోగోకు సంబంధించిన చిన్న క్లిక్లైనను ఎక్స్‌వేదికగా పంచుకుంది. జాగ్వార్ విద్యుత్ వాహనాన్ని రాణించాలని చూస్తోంది. 2025 నాటికి మూడు ఎలక్ట్రిక్ కార్ల మోడళ్లను తీసుకు రావాలని ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్తలోగోను లాంచ్‌చేసింది. జాగ్వల్ పాత లోగోకి కాస్త భిన్నంగా దీన్ని రూపొందించింది. కొత్త లోగోలో అప్పర్కాస్, లోయర్కస్ పదాలతో కలిపి లోగో పేరు జాగ్యూర్‌గా తీర్చిదిద్దారు.




# నిస్సాన్ మాగ్నైట్ ఎగుమతులు షురూ

**ముంబై, నవంబరు 20:** దక్షిణాఫ్రికాకు సరికొత్త ఈసీయూవీ న్యూ నిస్సాన్ మాగ్నైట్ ఎగుమతులను నిస్సాన్ మోటార్ ఇండియా ప్రారంభించింది. ఒక కారు, ఒకే ప్రపంచం విధానంతో పాటు భారత్‌ను గ్లోబల్ ఎక్స్‌పోర్ట్ హబ్గా మార్చాలన్న లక్ష్యంలో భాగంగా ఎగుమతులు చేపట్టారు. ఈ వాహనాలు చెన్నైలోని నిస్సాన్ అలయన్స్ ప్లాంట్ నుండి ఎగుమతి అవుతున్నాయి. సరికొత్త మాగ్నైట్ మోడల్స్ దిగుమతి చేసుకున్న మొదటి మార్కెట్‌గా దక్షిణాఫ్రికా అంతర్జాతీయంగా నిలిచింది. భారత్‌లో లాంచ్ అయిన ఒక నెలలోనే, చెన్నై పోర్ట్ నుండి 2,700 యూనిట్లకు పైగా న్యూ మాగ్నైట్ వాహనాలు ఎగుమతయ్యాయి. కాగా 2020 డిసెంబర్‌లో మాగ్నైట్ లాంచ్ అయినప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా 150,000 యూనిట్లకు పైగా అమ్ముడుపోయాయి. ఇది నిస్సాన్‌కు మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ చొరవ విజయాన్ని దాటుతోంది. బోల్డ్ లుక్, మెరుగైన భద్రతా పీచర్లు, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన న్యూ మాగ్నైట్ ఈ యేడాది అక్టోబర్‌లో న్యూఢిల్లీలో లాంచ్ అయింది.




# ఫైనాన్స్ డీల్స్‌లో చైనా కంటే మనమే ఎక్కువ

**ముంబై, నవంబరు 20:** జనవరి-అక్టోబర్ కాలంలో భారతదేశం డీల్ పరిమాణంలో 11.9శాతం పెరుగుదలను చూసింది. ఇది ఆసియాపసిఫిక్ ప్రాంతంలో మొత్తం ట్రెండ్‌ను బకింగ్ చేసిందని ప్రముఖ డేటా, అనలిటిక్స్ కంపెనీ గ్లోబల్‌డేటా నివేదిక తెలిపింది. మరో వైపు, ఈ కాలంలో చైనా డీల్ పరిమాణంలో 22.9 శాతం క్షీణతను చవిచూసింది. 2024 జనవరి నుంచి అక్టోబర్ వరకు ఆసియా పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో మొత్తం 11,808 ఒప్పందాలు (విలీనాలు, కొనుగోళ్లు, ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ ఫైనాన్సింగ్ ఒప్పందాలు) ప్రకటించారు. 2023లో ఇదే కాలంలో ప్రకటించిన 12,406 డీల్‌లతో పోలిస్తే ఈ ఏడాది 4.8 శాతం క్షీణతను చవిచూసింది. జనవరి-అక్టోబర్ మధ్య కాలంలో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ ఫైనాన్సింగ్ డీల్స్ వరుసగా 16.3 శాతం, 10 శాతం చొప్పున క్షీణించాయని ఒక విశ్లేషణ వెల్లడించింది. అయితే ఈ సమీక్ష వ్యవధిలో ఎం ఏ డీల్‌ల వాల్యూమ్ స్వల్పంగా మెరుగుదలను చవి చూసింది. ఏపీఏసీ డీల్ యాక్టివిటీ క్షీణించడం అనేది గ్లోబల్ ట్రెండ్‌కు అనుగుణంగా ఉంది. ఇందులో అన్ని ప్రాంతాలు డీల్ వాల్యూమ్‌లో పడిపోయాయి. ఏపీఏసీ ప్రాంతం సాపేక్షంగా మెరుగైన పనితీరును ప్రదర్శించింది. భారతదేశం వంటి కొన్ని ఏపీఏసీ దేశాల్లో అమలు చేస్తున్న ఒప్పంద కార్యకలాపాల మెరుగుదల వల్ల చైనా ఈ స్థాయి క్షీణతను చవిచూసిందని నివేదిక పేర్కొన్నారు. అలాగే సింగపూర్, మలేషియా, హాంకాంగ్, ఇండోనేషియాలు డీల్ పరిమాణంలో వరుసగా 17.6శాతం, 14.4శాతం, 13.9 శాతం, 33 శాతం క్షీణతను చవిచూశాయి. అక్టోబర్‌లో వెలువడిన మరో నివేదిక ప్రకారం ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో భారతదేశంలో విలీనాలు, కొనుగోళ్ల ఒప్పంద కార్యకలాపాల విలువ 66 శాతం పెరిగింది. అంటే దాదాపు ప్రపంచ వ్యాప్తంగా 10 శాతం వృద్ధిని అధిగమించింది. మొత్తం ఆసియా పసిఫిక్ ప్రాంతం విషయానికి వస్తే 5 శాతం తగ్గింది. భారతదేశానికి సంబంధించిన ప్రత్యేక స్థితిస్థాపకత, ఆకర్షణ వల్ల ఈస్థాయి వృద్ధి సాధ్యమైందని నివేదికలో వెల్లడైంది. ముఖ్యంగా టెక్నాలజీ, మీడియా, ఇండస్ట్రియల్స్, హెల్త్‌కేర్ వంటి రంగాలు మేక్ ఇన్ ఇండియా చొరవతో భారీ ఒప్పందాలకు కారణమయ్యాయి.



# అర్వా ఎలక్ట్రిక్‌తో ప్యూర్ 'ఇవి' డీల్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వెహికల్(ఇవి) టూ వీలర్ తయారీ సంస్థ ప్యూర్ ఇవి (ప్యూర్ ఇవి) (గ్లోబల్ మార్కెట్). 2 (మిడిల్ ఈస్ట్), ఆఫ్రికా(ఆఫ్రికా) దేశాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించడానికి క్లారియన్ ఇన్వెస్ట్‌మెంట్ (క్లారియన్ ఇన్వెస్ట్‌మెంట్) అనుబంధ సంస్థ అర్వా ఎలక్ట్రిక్ (అర్వా ఎలక్ట్రిక్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా వచ్చే రెండేండ్లలో 50 వేల యూనిట్ల ఎకోడ్రైఫ్ట్, ఈట్రిస్ట్ ఎక్స్ ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయనుంది. ఆ తర్వాత నుంచి ఏడాదికి 60,000 యూనిట్లను సరఫరా చేయాల్సిన సమాచారం. ప్యూర్వీ ఫౌండర్ అండ్ మేజర్జింగ్ డైరెక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం కేవలం విక్రయాలను మాత్రమే కాకుండా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికన్ దేశాలలో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవడానికి ఉపయోగపడుతుంది. అక్కడి మార్కెట్లలో ప్యూర్ 'ఇవి' బ్రాండ్ వాహనాలను పరిచయం చేస్తూ, గ్లోబల్ మార్కెట్లో మా ఉనికిని చాటుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. కాగా ప్యూర్ 'ఇవి' ఎగుమతి చేయనున్న ఎకోడ్రైఫ్ట్ 'ఇవి' ప్రారంభ ధర రూ. 1,19,999 (ఎక్స్‌షోరూమ్) ఉండగా, ఈట్రిస్ట్ ఎక్స్ ప్రారంభ ధర రూ.1,49,999గా ఉంది. ఎకోడ్రైఫ్ట్ బైక్ ఒక సారి ఫుల్ ఛార్జీ చేస్తే 151కిమీ రేంజ్ అందిస్తుంది. ఈట్రిస్ట్ ఎక్స్ బైక్ ఒకఫుల్ ఫుల్‌ఛార్జీతో 171కిమీ వరకు రేంజ్ అందిస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.